వనితా
గత నారంభోజులై చిలిస్తోన్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు
fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 217 పేజీలు: 10+4 వెల: 6.50

బెంగాల్‌లో హత్యాచార నిరోధక బిల్లు ఆమోదం
5లో
బ్రూనే సుల్తాన్ హెయిర్‌కట్‌కు రూ. 26లక్షలు ఖర్చు

## ఆరు బ్రిడ్జిలు విధ్వంసం

### స్తంభించిన రాకపోకలు..

### అవస్థలు పడుతున్న గ్రామీణులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఎక్కడో 150 కిమీ దూరంలోని సముద్రం వాయుగుండంతో ఉగ్రరూపం చూపిస్తుంది కాని మనకు ఏమీ కాదులే అని భావించే సామాన్య గ్రామీణ ప్రజానీకానికి, భారీ



**వరద తాకిడితో భారీ గోతులతో దర్శనమిస్తున్నత్న జగ్గయ్యపేట పాలేటి బ్రిడ్జి**

వర్షాలు విధ్వంసాన్ని సృష్టించి మృత్యు స్వరూపం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా సంభవించిన అతిభారీ, కుంభవృష్టిగా కురిసిన వానలతో ప్రజానీకం, అధికారగణం, నాయకులు, కార్యకర్తలు వణికిపోయారు. వర్షప్రభావం తగ్గినా సంభవించిన వరదలు కొత్త చరిత్రను, కొత్త రికార్డులను సృష్టిస్తూ ప్రకృతి విలయ తాండవ విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఇండ్లు, భవనాలు, పొలాలు, పంటలు, ఆహార ధాన్యాలు, గొడ్డుగోదా సర్వం వదులుకుని కట్టుబట్టలతో పిల్లాపాపలతో >>2



మంగళవారం కూడా ఇంకా వరద ముంపులోనే విజయవాడ నగరం

## 21 మంది మృతి

### మరో ముగ్గురు గల్లంతు, పాడిపశువులకు తీవ్రనష్టం

### 1800 కి.మీ దెబ్బతిన్న రోడ్లు, 1.72 లక్షల హెక్టార్లలో పంటనష్టం

**విజయవాడ సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కృష్ణానది వరద ప్రభావం తీవ్రంగా ఉంది.పలు జిల్లా తీరని ప్రాణ, పంట,ఆస్తి నష్టం జరిగింది.కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్ద కమాండ్ కంట్రోల్ రూమ్ అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో ఇంతవరకు 21 మంది , ముగ్గురు గల్లంతు అయ్యారు.142 పశువులు, 60వేల దాకా కోళ్ళు మరణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధికవర్షాల కారణంగా 1800ల కిమీటర్లు పొడవున ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నవి,1,72,542 హెకార్లులో వరి పంట,14,959 హెకార్డుల్లో ఉద్యాన వన పంటలు నీట మునిగాయి, భారీగా అరటి తోటలు దెబ్బతిన్నాయి.ఎన్టీఆర్,కృష్ణా గుంటూరు జిల్లా పలు గ్రామాల్లో ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి.బాధితుల సమాచారాన్ని అనుసరించి రూ.150కోట్లపైగా మాగాణి పంటలకు నష్టం వాటిల్లింది.చేపల చెరువులకు భారీ నష్టం వాటిల్లింది.వైరా కట్లేరు మునిటి భారీ వరద నీటికి జగ్గయ్యపేట నియోజకవర్గ పరిదిలోని దామలూరు కూడలి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమయ్యాయి. >>2

# ఇంకా జలదిగ్బంధంలోనే

- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- బుడమేరు కాల్వకు గండి
- ప్రకాశం బ్యారేజి వద్ద తగ్గుతున్న వరద ఉధృతి
- హెలికాప్టర్ ద్వారా ఆహారం, నీరు సరఫరా చేస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది
- సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి :** విజ యవాడ ఇంకా వరద ఉధృతిలో విలవిలలాడు తోంది.మూడు రోజులుగా వరద ముంపు పరిస్ది తులు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి. గోరుచుట్టపై రోకటి పోటు మాదిరిగా మంగళవారం సాయంత్రం బుడమేరుకాల్వకు గండిపడింది.దీంతో రైల్వేవంతన ప్రాంతాల నివాశితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.శారదా కాలేజీలో వారికి పునరావాసం కల్పించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షా వల్ల విజయవాడలో ముంపుకు గురైన పలు ప్రాం తాల్లోని వరద బాధితులకు హెలికాప్టర్ ద్వారా ఆహారం,త్రాగునీరు ఇతర సహాయక కార్యక్రమాలను అందచేస్తున్న ఎన్డీఆర్ బృందం,కేంద్ర బలగాలతో పాటు జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధి కారులు, సిబ్బంది విజయవాడలోని వివిధ ప్రాం తాల్లో వరద భాధితులకు క్రెడాయి విజయవాడ వారు తయారు చేయించిఆహార పొట్లాలను, మంచినీరు ఈ రోజు ఉదయం 11 గంటల నుండి అందచేశారు.విజయవాడ ముంపు భాథితుల కోసం అహర్నిశలు సేవలందిస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.వార్డుల వారీగా మంత్రులు, ఐఏఎస్. ఐపీఎస్ స్థాయి అధికారుల నిమగ్నమై సహయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. విపత్తుల సంస్థలోని కంట్రోల్ రూంనుండి 24గంటలు 8మంది అధికారులు >>2



మంగళవారం విజయవాడ వరదలో జెసిబిలో పర్యటిస్తున్న సిఎం చంద్రబాబు

## బాధితులకు పూర్తి సాయం

### ప్రాణనష్టం పెరగకుండా చర్యలు తీసుకుంటున్నాం: సిఎం చంద్రబాబు

### వరద ప్రాంతాల్లో 22కి.మీ జెసిబిపై పర్యటించిన ముఖ్యమంత్రి

**విజయవాడ.సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధి లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ నష్టం లేకుండా చూసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు >>2

## ఆదుకుంటాం



### వరద బాధితులకు హామీ ఇచ్చిన డిప్యూటీ సిఎం పవన్

### రూ.కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉపముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరద బాధితులకు రూ.కోటి భారీ విరాళం ప్రకటించారు.బుదవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ మేరకు చెక్కును అందజేస్తామని ప్రకటించారు.విపత్తు నిర్వహణా కమీషన్ కార్యాలయంలో నుంచి డి,సీఎం పవన్ కల్యాణ్ వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్దితిని పరిశీలించారు,రాష్ట్ర విపత్తుల నిర్వహణ,హోంశాఖల మంత్రి వంగలపూడి అనిత,రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా,ఇతర ఉన్నతాధికారులతో వరదల తాజా పరిస్దితిని సమీక్షించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం వరద తగ్గుతుందన్నారు.అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు.గత ప్రభుత్వ తీరు వల్లే ఈ ఇబ్బందులన్నారు.పెద్ద ప్రమాదం తప్పింది,వరద బాధితలు పహయం కోసం 112, 1070, 18004250101కి ఫోన్ చేయాలన్నారు.ప్రకృత్తి విపత్తుల సమయంలో రాజకీయాలకంటే సేవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అందరు ముందుకు రావాలని కోరారు.నేను వరద ప్రాంతాల్లో పర్యటించాలనుకున్నాను,అయితే నా వల్ల సహయక కార్యక్రమాలకు ఇబ్బంది కలుగకూడదని వెళ్ళలేదన్నారు,తమ మంత్రిత్వశాఖలు క్షేత్రస్దాయిలో పని చేస్తున్నాయన్నారు. నా వల్ల అదనపు భారం పడకూడదనే తన ఉద్దేశమన్నారు, తాను వరద ప్రాంతాలకు వెళ్ళకపోవడంపై నిందలు వేసే వారికి ఇదే తన సమాధానం అన్నారు.



### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

## ప్రాణనష్టం

### సహాయక చర్యలపై మాజీ సిఎం జగన్ ఆరోపణలు

### వరదబాధితులకు పార్టీ తరపున కోటి విరాళం

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరదలు సహయక చర్యలపై మాజీ సీఎం జగన్ సంచలన ఆరోపణలు చేసారు.సీఎం చంద్రబాబుపై నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గతంలోనూ వరదలు వచ్చాయని, ఇప్పుడు పడిన వర్షం కన్నా ఎక్కువ వర్షమే పడిందని , అయితే ఏ రోజూ కూడా మనుషులు చనిపోయే పరిస్థితి రాలేదన్నారు. ఇంతటి దారుణమైన పరిస్థితులు ఏ రోజూ లేవన్నారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా సమాచారం ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జగన్ మండిపడ్డారు. వరదలపై ప్రజలను అప్రమత్తం చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సింగ్‌నగర్‌లో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. కనీసం తినడానికి తిండి కూడా లేదు. చాలీచాలని బోట్లు ఉన్నాయి. రిలీఫ్ క్యాంప్ లు కూడా లేవు. ఒక్కరికి కూడా పైసా సాయం అందలేదు. ఇలాంటి దారుణమైన మేనేజ్ మెంట్ చరిత్రలో ఏ సీఎం చేసి ఉండదు. వరదలపై ప్రజలను అప్రమత్త చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదు. ఒక ప్రణాళికబద్ధంగా కార్యక్రమం చేయాలి. డ్యామ్‌లలో నీళ్లను తగ్గించే ప్రయత్నం ఏదీ చేయలేదు. గత నెల 30వ తేదీ నుంచి డ్యామ్ లలో నీళ్ల తగ్గించుకుంటూ వచ్చి ఉంటే పరిస్థితులు ఇంత దారుణంగా వరద ఇంత భీకరంగా ఉండేది కాదు. కానీ చంద్రబాబు సర్కార్ చాలా జాప్యం చేసింది. చంద్రబాబు ప్రజలను పట్టించుకోవడం మర్చిపోయారు. రెడ్‌బుక్‌తో పరిపాలన సాగిస్తూ కక్ష సాధింపులపై మాత్రమే ద్యాస పెడుతున్నారు. తప్ప గవర్నెన్స్ మీద, ఏంచేయాలి అన్నదానిపై దృష్టిపెట్టలేదు.రాష్ట్రప్రభుత్వం >>2



## చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ఆరుగురు మహిళలు సహా 9మంది మావోయిస్టులు మృతి

### లోహగావ్ అడవుల్లో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ బీజాపూర్ అటవీ ప్రాంతంలోని లోహగావ్ పురెంగల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో ఆ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్ళిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురు మద్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఆరుగురు మహిళా మావోయిస్టులు >>2

# మమ్మల్ని రక్షించండి..

### మంత్రులను చూడగానే కేకలు వేస్తున్న వరదబాధితులు, అండగా ఉంటామని మంత్రుల హామీ



మంగళవారం ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు3 ప్రభాతవార్త ప్రతినిధి:** పామర్రు పెనమలూరులో రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యుల ఎస్. సవితమ్మ పర్యటించారు. రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరి యు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పెనమలూరు, పామర్రు ప్రాంతాల్లోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. రామలింగేశ్వర్ నగర్,తాడిగడపలో మున్సిపాల్లీలో వడ్డేరు కాలనీ హెచ్పీ గ్యాస్ గోడౌన్ కాలనీ మాదు తిరుపతిరావునగర్ తదితర ప్రాంతాల్లో నడుం లోతుల్లో నీటిలో పర్యటించారు. వరద బాధితులకు బిస్కట్లు రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. వరద ఉధృతి పెరిగే ప్రమాదముందని తక్షణమే ఇళ్లు ఖాళీ చేయాలని కోరారు. ప్రభుత్వం పునరావాసా కేంద్రాలు ఏర్పాటు చేసింద, భోజన, వసతి సౌకార్యలు కల్పించిందని, వరదలు తగ్గేవరకు అక్కడ ఉండాలని వరద బాధితులకు మంత్రి సవిత కోరారు. కేవలం పర్యటనలు ఓదార్పు మాటలతో సరిపెట్టకుండా మంత్రి సవిత రంగంలోకిదిగారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించడానికి స్వయంగా బోటులో వెళ్లి ఒడ్డుకు చేర్చారు. తాడిగడపలో పర్యటన అనంతరం అక్కడి నుంచి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో మంత్రి సవిత పర్యటించారు. మంత్రిని చూసిన గణపతినగర్ శ్రీనగర్ కాలనీ లోని ప్రజలు రక్షించాలంటూ కేకలు వేశారు. తొలుత శ్రీనగర్ కాలనీలో కాలనీ వాసులతో పాటు బాలింత రెండు నెలల పసికందు కూడా వరద నీటిలో చిక్కుకున్నట్లు తెలిసిన మంత్రి సవిత ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. వారు ఏర్పాటు చేసిన బోటులో స్వయంగా మంత్రి సైతం శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. బోటులోనే ఇంటింటికీ వెళ్లి మంత్రి పాలు ప్యాకెట్లు అందజేశారు. చిన్నారులను, మహిళలను తాను ఎక్కిన బోటులోనే ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి గణపతి నగర్ చేరుకున్న మంత్రి ఒఅక్కడ కూడా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది ఏర్పాటు చేసిన బోటులో వెళ్లి వరదబాధితులకు ఒడ్డుకు చేర్చారు. తిరుగు పయనంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిసి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో భారీ పడవపై పర్యటించి, వరద బాధితులను పెద్ద సంఖ్యలో ఒడ్డుకు చేర్చారు. వరద బాధితులను ఆదుకోడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్ల కృషి >>2





**పసికందును తండ్రితో సహా బోటులో తీసుకొస్తున్న సిపి రాజశేఖరబాబు, మరో బాలుడిని రక్షించిన సిబ్బంది**

## పసికందుతో వరదనీటిలో..

### సిపి రాజశేఖర్‌బాబు ఔదార్యం

### 10 రోజుల శిశువును రక్షించిన వైనం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబు మంగళవారం చూపిన చొరవ,ఔదార్యం పలువరి ప్రశంసలను అందుకుంది. వివరాల్లోకి వెళ్తే నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ >>2

4-9pg2exHMNWJQE:4-9pg2exHMNWJQE.qxd 9/4/2024 12:36 AM Page 1




మంగళవారం విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి కందుల దుర్గేష్


విజయవాడలోని ముంపు బాధితులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు


ముంపు ప్రాంతాల నుంచి బాధితులను తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# ఇంకా జలదిగ్బంధంలోనే

>>నిరంతర పర్యవేక్షణ,వరద ముంపు ప్రాంతాల్లో శరవేగంగా ప్రభుత్వ సహాయక చర్యలు,6 హెలికాప్టర్లు ,డ్రోన్స్ ద్వారా ఆహారం, నీరు, పాలు, పండ్లు,బిస్కెట్స్, మెడిసిన్ పంపిణీ. ప్రాథమిక అవసరాలు అందించడానికి అగ్ర ప్రాధాన్యత, సహాయక చర్యల్లో అధికాయ యంత్రాంగం నిమగ్నం, 423,417 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.సహాయక చర్యల్లో 48 ఎన్టీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు నిర్విరామ సేవలు అందిస్తున్నారు.అప్పుడే పుట్టిన పసి పిల్లలు,నెలల పిల్లలను సహయక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు అచ్చెన్ననాయుడు, కందుల దుర్గేష్, కొల్లురవీంద్ర, సవిత,డాక్టర్ బాలవీరాంజనేయులు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బుడమేరు ఉద్ధృతికి నీట మునిగిన సింగ్‌నగర్ ప్రాంతంలో వరద కష్టాలు కొనసాగుతున్నాయి. ఐదారు అడుగుల ఎత్తున నీరు నిలవడంతో స్థానికులు బయటకు రాలేకపోయారు. పడవలు ఏర్పాటు చేసి కొందరిని పునరావాస కేంద్రాలకు తరలించినా, అధికశాతం మంది ఇంకా పై అంతస్తుల్లో బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారు. ప్రధాన రహదారుల వెంబడి ఉన్నవారికి ఆహారం, తాగునీరు అందుతున్నా, లోపలి ప్రాంతాల్లోని వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణలో కురిసిన భారీవర్షాల ప్రభావంతో పోటెత్తిన ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం తగ్గింది. నిన్న 11లక్షల క్యూసెక్కుల మేర ప్రవహించిన వరద ఉధృతి ప్రస్తుతం 7.7లక్షల కూసెక్కులు ప్రవహిస్తోంది. ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల్లో కృష్ణా నదికి ఇరువైపులా లంక గ్రామాలు జలదిగ్బంధంలోకి చేరాయి. అక్కడి ప్రజలను అదికారులు హుటాహుటిన ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించారు. గుంటూరు జిల్లా పరిధిలో 18 లంక గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. కొన్నిచోట్ల భవనాల మొదటి అంతస్తు వరకు నీళ్లు చేరాయి. గూడవల్లి సమీపంలో బుడమేరు నీళ్లు ఎగదన్నడంతో పరిసర ప్రాంతాల్లో వరద ముంచెత్తింది. బాధితుల్లో ఎక్కువ మందికి సురక్షితంగా ఆహారాన్ని అందించేందుకు డ్రోన్లను వినియోగించారు. బుడమేరు మేజర్ డ్రెయిను వరద ప్రవాహ సామర్థ్యం 10వేల క్యూసెక్కులే. ఆధునికీకరణలో 17500 వరకు రూపకల్పన చేశారు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా 45 వేల క్యూసెక్కులు వచ్చాయి. ఎన్టీఆర్ జిల్లా వెలగలేరు వద్ద బుడమేరు డ్రెయినుకు డైవర్షన్ కాలువ ఉండగా అక్కడి రెగ్యులేటరుకు 11 గేట్లు ఉన్నాయి. ఇవి ఎత్తితే పవిత్ర సంగమం వద్ద కృష్ణా నదిలో వరద కలుస్తుంది. తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే వాగులు , వంకలు అన్నీ మైలవరం మీదుగా బుడమేరులో కలుస్తాయి. మరికొన్ని విస్సన్నపేట ప్రాంతం నుంచి వస్తాయి. ప్రస్తుతం బుడమేరకు పైనుంచి కేవలం 3వేల క్యూసెక్కుల వరద వస్తోంది కానీ ముంపు ప్రాంతాల నుంచి వరద కిందకు దిగాలంటే కృష్ణా నదికి వరద తగ్గాలి. అందుకు మరో రెండు రోజులు పట్టొచ్చని అంచనా వేస్తున్నారు. బుడమేరు దిగువన గూడవల్లి, కేసరపల్లి, గన్నవరం, హనుమాన్‌జంక్షన్ తదితర ప్రాంతాలను బుడమేరు ముంచెత్తుతోంది. శనివారం అర్థరాత్రి ఎన్టీఆర్ జిల్ల కలెక్టర్ సృజన జలవనరుల శాఖ అధికారులను హెచ్చరించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఒక్క పాల ఫ్యాక్టరీకే రూ.100 కోట్ల నష్టం జరిగింది. ఇళ్లల్లోకి నీరు చేరడంతో సామాగ్రి పాడై రూ.కోట్ల ఆస్థినష్టం సంభవించింది. ప్రకాశం బ్యారేజీ గేట్లకు ముప్పు ఏర్పడింది. గతేడాది గేటులో ఓ పడవ ఇరుక్కొని పదిరోజుల పాటు అధికారులను ముప్పుతిప్పలు పట్టిన మాదిరిగానే తాజాగా ఎగువ నుంచి కొట్టుకువచ్చిన ఐదు పడవలు బ్యారేజీ గేట్ల వద్ద అడ్డుపడ్డాయి. వాటిలో ఒకటి వరద దాటికి దిగువ ప్రాంతానికి కొట్టుకుపోగా మూడు పడవలు అక్కడే ఉన్నాయి. మరోటి గేట్ల కింది భాగంలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వరద తగ్గితే వీటిని తొలగించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీ లించారు. పడవ బలంగా తాకడం వల్ల ఒక గేటు స్వల్పంగా దెబ్బతింది. దానికి వెంటనే మరమ్మత్తులు చేయకపోతే ముప్పు ఏర్పడనుందని ఇంజీనీర్లు తెలిపారు.

# 21 మంది మృతి

>> ఆ ప్రాంతంలో 10 నుండి 15 విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలన చేస్తూ విద్యుత్తు పునరుద్దరణకు చర్యలు చేపట్టారు. కూడలి సంగమం వద్ద సంగమేశ్వర స్వామి ఆలయంవద్ద తిరణాల దృష్టిలో పెట్టుకొని దామలూరు కూడలి కి వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని పలు గ్రామాల ప్రజలు పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అరటి, కంద, పసుపు, చామ, కూరగాయ పంటలన్నీ నీటమునిగాయి. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణమ్మ కరకట్ట అంచులను తాకుతూ ప్రవహిస్తోంది. తెనాలి, రేపల్లె నియోజకవర్గాల్లో కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో మట్టి, ఇసుక బస్తాలు వేసి, ఎత్తు పెంచి నీరు పొర్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

పెదపులివర్రు, రావి అనంతవరం, ఓలేరు ప్రాంతాల్లో గండ్లు పడే ప్రమాదం ఉండటంతో స్థానికులు ఆందోళన చెందారు.

# ఆరు బ్రిడ్జిలు విధ్వంసం

>> పరుగులు తీసిన వేలాది కుటుంబాల ఘోష ఇంకా మృత్యుఘంటికల శబ్ధాలు ప్రజల్ని భీతావహుల్ని చేస్తూనే ఉన్నాయి. 'కృష్ణానది', 'మునేరు', 'పాలేరు' పొంగి పొర్లుతూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. తాగునీరు, సాగునీరు అందించే జీవనదులు మృత్యుఘోష ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపావంటూ బాధితులు కన్నీరు మున్నీ రవుతున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని 72 గ్రామాలు కూడా వరదల ప్రభావానికి గురయ్యాయి. కొన్నిగ్రామాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరటం, మరికొన్ని గ్రామాల్లో నేలమట్టమైన ఇండ్లు, భవనాలు, వరదలకు కొట్టుకుపోయిన పశువులు, జీవాలు ఆసి _నష్టాలు సంభవించాయి. కట్టుబట్టలతో సురక్షిత ప్రాంతాలకు చేరి మంచినీరు, ఆహారం కోసం చేతులు చాచి అడుక్కునే పరిస్థితులు దయనీయంగా దర్శనమిస్తున్నాయి. జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు హైవే బ్రిడ్జి ధ్వంసం కావటంతోపాటు జగ్గయ్యపేట పట్టణ శివారులోని కె.అగ్రహారం బ్రిడ్జి, జె.అన్నవరం పాలేటి బ్రిడ్జి, వత్సవాయి మండలంలోని లింగాల మునేటి కాజ్‌వే పూర్తిస్థాయిలో గుంటలతోపాటు నాలుగైదు అడుగుల లోతు గోతులతో ధ్వంసమయ్యాయి. బూదవాడ పాలేటి బ్రిడ్జి, పెనుగంచిప్రోలు తిరుపతమ్మవారి మునేటి వారధి పాక్షికంగా దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాల భూముల్లో ఇసుక మేటలు, పూర్తిగా కొట్టుకుపోయిన పంటలు, నాట్లువేసి వున్న వరిమళ్ళు రైతుల కంట కన్నీటిని వర్షిస్తున్నాయి. జగ్గయ్యపేట పాలేటి బ్రిడ్జి గోతులను పూడ్చి తాత్కాలికంగా రాకపోకలకు వీలు కలిగేలా కెసిపి సిమెంట్స్ యాజమాన్యం మరమ్మతు పనులకు సంకల్పించింది.

# బాధితులకు పూర్తి సాయం

>> తెలిపారు. వరద భాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాల్సిన నిత్యావసరాలనుఅందించినట్లు చెప్పారు. కొంతమంది అధికారుల్లో ఎంత హెచ్చరించినా పరివర్తన రావడం లేదన్నారు.కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు.ఆహార సరఫరా వ్యవహారంలో అలసత్వంతో వ్యవహరించిన ఒక అధికారిపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు.మంగళవారం సైతం చంద్రబాబు విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. భవానిపురం నుండి సితార సెంటర్, కబేలా సెంటర్, జక్కంపూడి, వాంబేకాలనీ,అంబాపురం. కండ్రిక, నున్నా ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతాల్లో చంద్రబాబు దాదాపు 22 కిలో మీటర్లు జేసీబీపైనే ప్రయాణించారు.పలు ప్రాంతాల్లో బాధితులు విన్న సీఎం చంద్రబాబు అధికారుల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రకాశం బ్యారేజీకి మొదటి సారి 2019లో 10.90 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చింది. విజయవాడ సింగ్‌నగర్ పూర్తిగా మునిగిపోయేందుకు బుడమేరుకు గండి పడటమే ప్రధాన కారణం. గత ఐదేళ్ళలో గండి పూడ్చే పనులు జరగక పోవడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. మొత్తంగా 39 డివిజన్లలో 39 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు పెట్టాం. ముంపు పరిధిలో ఉన్న 179 సచివాలయాలకు 179 మంది ఇన్‌ఛార్జిలను నియమించాం. బుడమేరుకు గేట్లు ఉన్నాయని మాట్లాడే వ్యక్తి ఎలా ముఖ్యమంత్రి అయ్యారో నాకైతే తెలియడం లేదు. నా ఇంటిని కాపాడేందుకు బుడమేరుకు నీరు పంపించానడం అజ్ఞానం. మరో 3 రోజుల పాటు ఎక్కడా రాజీపడకుండా,విశ్రాంతి లేకుండా సహాయ కార్యక్రమాలను కొసాగిస్తాం. వరద సహాయక చర్యలపై బురదజల్లే వారి కారణంగానే సమస్యలు ఉత్పన్నమయ్యాన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ విధానాల కారణంగానే ప్రస్తుత వరద సమస్యలన్నారు.

**ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూంలు -మంత్రి గొట్టిపాటి:** విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అదికారులను ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవకాశమున్న చోట్ల సరఫరాను పునరుద్దరించాలని సూచించారు. అధికారులతో మంత్రి సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేయాలని ఇందన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు.

# పసికందుతో.. వరదనీటిలో

>> బృందాలు,ఫైర్,పోలీసు లా అండ్ ఆర్డర్ అధికారులు,సిబ్బంది సహకారంతో లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అందించే విధంగా,నీట మునిగిన ప్రాంతాల నుండి ప్రజలను రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించే సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో రెండవ రోజు సింగ్‌నగర్,నున్న పరిసర ప్రాంతాలు,ఇబ్రహీంపట్నం ఏరియాలలో నీట మునిగిన ప్రాంతాల్లోకి స్వయంగా వెళ్ళి క్షేత్రస్థాయిలో అధికారులకు సూచనలిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో వరదలో చిక్కుకున్న 10 రోజుల పసిపాపను వారి కుటుంబ సభ్యులను బోట్ సహాయంతో ఆయనే స్వయంగా బయటకు తీసుకువచ్చారు. వారిని పునరావాస కేంద్రానికి తరలించారు. అలాగే వృధ్ధులను,మహిళలను స్వయంగా రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించారు. సహాయక చర్యల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. భవానీపురం, చిట్టినగర్, వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాల్లోని నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకొని అధికారులకు తగు సూచనలందించారు.

# మమ్మల్ని రక్షించండి..

>> చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. పామర్రులోని వల్లూరుపాలెం, తోట్లవల్లూరు జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాసా కేంద్రాలను ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో కలిసి మంత్రి సందర్శించారు. కన్నీటి పర్యాంతమైన బాధితులను మంత్రి ఓదార్చారు. ఏం భయపడాల్సిన అవసరంలేదని సీఎం చంద్రబాబు మిమ్మల్ని ఆదుకోడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ముందు ప్రాణ నష్టం కలుగకుండా చర్యలు తీసుకున్నామని రాబోయే రోజులోల ఆస్తి నష్టాలను అంచనా వేసి నష్టపరిహారం కూడా చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాణనష్టం

>> వైఫల్యం వల్లే వరదలు ఇంత భీకరంగా మారాయి అని చంద్రబాబు ప్రభుత్వం జగన్ తీవ్ర ఆరోపణలు చేసారు.వరద బాధితులకు తమ వైకాంగ్రెస్ పార్టీ తరపున రూ.కోటి విరాళం అందిస్తామన్నారు.అంతేకాకుండా వరద ముంపు ప్రాంతంలో సహయకచర్యలు అందిస్తామన్నారు.ఆయన వెంటనే మాజీ ఎంఎల్ఏలు సామినేని ఉదయభాను,వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

>> ఉన్నారు. ఎదురు కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసు బలగాలకు మావోయిస్టు మృతదేహాలతో పాటు ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, నిత్యావసర వస్తువులు, కిట్ బ్యాగులు లభించాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బస్తర్‌రేంజి డీఐజీ సుందర్‌రాజన్ మాట్లాడుతూ మృతులు పశ్చిమ బస్తర్ డివిజన్ దర్భా కమిటీకు చెందిన వారని, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 303 రైఫిల్స్ ఎల్ఎల్ఆర్ బీజీఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్స్, 315 బోర్ రైఫిల్ భారీ మొత్తంలో ఆయుధ సంపత్తిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ 111 230 కార్ప్స్ యంగ్ ప్లాటూన్ సంయుక్త పోలీసులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# వరదల్లో విద్యుత్తు లైన్‌మన్ గల్లంతు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్దరణ పనుల్లో అపశృతి చోటు చేసుకుని పోయింది. పహాయక చర్యలో నిమగ్నమైన లైన్‌మెన్ వజ్రాల కోటేశ్వరరావు వరద నీటిలో కొట్టుకుని పోయి మృతి చెందాడు.ఈ ఘటనపై విద్యుత్తుశాఖా మంత్రి గొట్టిపాటి రవి తీవ్ర విచారం వ్యక్తం చేసారు.కోటేశ్వరరావు భార్య మాధవికి ఫోన్ చేసి మాట్లాడి తన సానుభూతిని తెలిపారు.

# ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**గుంటూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** వరద తగ్గుముఖం పడుతున్నందున బాధితులకు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని మంత్రి లోకేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోనగ్య శాఖ అధికారులకు మంత్రి సూచించారు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో 14 మెడికల్ రిలీఫ్ కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని ఈసందర్భంగా అధికారులు మంత్రి లోకేష్‌కు తెలిపారు. అంతేకాకుండా హెలికాప్టర్ ద్వారా 10వేల మెడికల్ కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సోమవారం రాత్రికి వరద తీవ్రత సాధారణ స్థితికి చేరుకోనుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 04-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి ఉ.9.47
ఉత్తర పూర్తి
వర్జ్యం ఉ.11.17-1.05
దు.ఉ.11.50-12.40
శుభసమయం : ఉ.6.00-7.00,
రా.10.00-11.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**వృషభం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. స్వల్ప ధనలాభం.

**మిథునం:** ముఖ్యమైన కార్యక్రమాలు సజావుగా పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులనుండి బయటపడతారు.

**కర్కాటకం :** అనుకోని ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల:** సన్నిహితులను కలిసి మంచి, చెడు పంచుకుంటారు. వృత్తి-వ్యాపారాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండండి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కుంభం :** ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి.

**మీనం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 965164
2nd Prize Rs.7000/- 72304
3rd Prize Rs.3500/-
09012 17496 26907 33917 48461
51238 68728 79474 86617 92861
4th Prize Rs.200/-
0329 1613 1841 3699 5192
5604 7087 7432 8132 8783
5th Prize Rs.100/-
0282 2613 2949 4332 5898
6086 7133 7334 8341 8822
6th Prize Rs.50/-
0024 1964 4026 5037 6527 8284
0171 1968 4086 5052 6563 8360
0339 1988 4124 5094 6833 8389
0495 2056 4174 5144 6941 8563
0678 2430 4199 5382 7076 8573
0715 2521 4386 5449 7188 8752
0768 2731 4439 5629 7355 8778
0796 2798 4486 5780 7579 9065
1112 3044 4720 5922 7625 9409
1115 3047 4721 5981 7687 9601
1296 3137 4725 6032 7695 9621
1331 3374 4726 6059 7935 9745
1377 3666 4778 6077 8058 9753
1670 3702 4786 6144 8181 9791
1688 3706 4906 6192 8211 9921
1936 3859 4941 6483 8247
1951 3887 4952 6511 8270

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 448678
2nd Prize Rs.7000/- 05011
3rd Prize Rs.3500/-
00047 06243 08790 20618 30752
35340 41215 56731 64533 74736
4th Prize Rs.200/-
0566 1679 2617 2731 3525
4583 5666 6859 6896 9564
5th Prize Rs.100/-
0471 0953 2021 3013 5520
5946 6334 6503 7305 9396
6th Prize Rs.50/-
0023 2147 3686 5390 6488 8143
0090 2279 3743 5477 6495 8209
0233 2407 3823 5582 6652 8330
0336 2441 3853 5629 6666 8425
0341 2721 3873 5630 6760 8517
0517 2756 3969 5714 7084 8953
0673 2828 4228 5846 7151 9102
0847 3048 4440 5855 7237 9118
0916 3075 4568 5882 7622 9154
0990 3090 4759 5927 7767 9350
1143 3175 4760 6025 7848 9401
1327 3255 4779 6065 7876 9488
1525 3309 4806 6083 7948 9770
1761 3381 4936 6089 7969 9825
1926 3382 4939 6100 8001 9850
1990 3413 5080 6133 8003
2108 3536 5279 6258 8088

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661846
2nd Prize Rs.7000/- 38930
3rd Prize Rs.3500/-
28072 29490 33419 38511 44245
54627 65264 67539 74998 83563
4th Prize Rs.200/-
2102 2942 3064 3394 4403
4884 6107 6736 6853 8146
5th Prize Rs.100/-
0585 0622 1795 3005 3507
4296 5140 6573 8436 8497
6th Prize Rs.50/-
0025 2108 3411 5490 7242 9012
0034 2173 3622 5560 7253 9073
0153 2275 3723 5794 7287 9146
0373 2280 3741 5879 7461 9173
0473 2341 4016 6039 7512 9342
0547 2385 4199 6134 7547 9358
0761 2817 4462 6203 7744 9392
0764 2867 4553 6329 7879 9437
0778 2967 4687 6346 7888 9512
0822 3006 4692 6418 7893 9637
1162 3040 4809 6566 7931 9677
1176 3060 4967 6587 8134 9724
1194 3103 5150 6604 8465 9838
1663 3155 5216 6774 8635 9843
1779 3223 5241 6806 8771 9986
1783 3275 5270 6844 8928
1845 3327 5412 6994 8995

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 919347
2nd Prize Rs.7000/- 28566
3rd Prize Rs.3500/-
28257 28821 29304 34469 50075
67753 70830 81421 91073 94169
4th Prize Rs.200/-
0243 0939 1840 4434 6578
8058 8358 8812 9018 9254
5th Prize Rs.100/-
1272 1864 3396 3548 5468
5764 6564 7325 7447 8778
6th Prize Rs.50/-
0046 1843 3453 5396 6677 7912
0050 2137 3825 5474 6690 8063
0184 2154 3940 5720 6741 8254
0349 2191 4023 5825 6776 8292
0467 2219 4110 5960 6785 8528
0527 2383 4121 5972 6829 8691
0557 2470 4123 6120 7028 8772
0848 2499 4237 6133 7126 8897
1068 2529 4246 6138 7211 9006
1083 2670 4400 6162 7212 9044
1112 2887 4456 6223 7277 9322
1239 3046 4765 6266 7310 9559
1289 3182 4888 6423 7470 9637
1350 3210 5017 6440 7484 9845
1583 3272 5228 6547 7638 9987
1761 3360 5332 6557 7660
1769 3365 5390 6670 7726

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 903729
2nd Prize Rs.7000/- 54558
3rd Prize Rs.3500/-
29548 31294 31910 36482 47134
51320 53273 81702 83104 85605
4th Prize Rs.200/-
0715 1771 2512 2601 4326
5731 6701 7177 8480 8637
5th Prize Rs.100/-
0231 1108 1151 1375 3026
3703 4007 7104 8121 8454
6th Prize Rs.50/-
0131 1421 2752 4438 5915 8201
0137 1550 2773 4515 6295 8376
0204 1625 2775 4566 6309 8392
0229 1637 3006 4640 6364 8441
0232 1656 3130 4716 6419 8860
0270 1760 3186 5052 6422 8866
0523 1781 3200 5152 6505 8880
0551 1894 3496 5260 6523 9016
0591 2081 3743 5262 6702 9058
0832 2278 3827 5640 6928 9171
0862 2353 3860 5713 7306 9186
1018 2582 3982 5740 7366 9260
1087 2587 4139 5750 7479 9481
1175 2595 4161 5753 7710 9482
1185 2596 4239 5767 7833 9716
1298 2609 4373 5801 7852
1326 2728 4432 5856 8088

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 469133
2nd Prize Rs.7000/- 04255
3rd Prize Rs.3500/-
28893 43114 65881 68974 69982
74692 74695 80895 88927 97895
4th Prize Rs.200/-
0003 1557 2263 2344 2492
3091 5961 6581 7524 9725
5th Prize Rs.100/-
0115 1726 1783 2828 3338
4432 4519 4990 8355 8790
6th Prize Rs.50/-
0092 1705 2830 4650 6040 8359
0225 1740 3012 4676 6082 8372
0501 1826 3054 4705 6152 8606
0527 1892 3115 4719 6264 8639
0669 2016 3149 4762 6433 8641
0694 2176 3402 4777 6493 8679
0850 2202 3508 4842 6516 9036
0886 2322 3582 4885 6968 9063
0940 2336 3996 4989 7103 9261
1025 2420 4012 5129 7319 9440
1136 2446 4039 5193 7343 9517
1172 2617 4109 5231 7442 9667
1180 2645 4383 5247 7509 9847
1243 2670 4442 5491 7538 9927
1320 2698 4524 5784 7753 9967
1492 2725 4562 5793 7776
1654 2816 4595 5856 7956

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 884349
2nd Prize Rs.7000/- 81687
3rd Prize Rs.3500/-
01677 14098 14902 26729 42848
50937 57416 75451 86226 88911
4th Prize Rs.200/-
3512 3536 3558 4169 5146
5467 6786 7291 7482 9520
5th Prize Rs.100/-
0299 0431 0666 1795 2666
3138 3712 4265 8216 8693
6th Prize Rs.50/-
0063 1866 4253 5924 7775 9077
0173 2244 4353 5957 7881 9089
0271 2331 4449 6104 7899 9206
0501 2545 4615 6139 7947 9345
0506 2678 4633 6264 7953 9374
0537 2728 4655 6446 7968 9410
0618 2783 4777 6510 7979 9417
0671 2993 4836 6589 8029 9449
0705 3030 4958 6940 8058 9540
0735 3366 5115 7120 8060 9662
0786 3391 5160 7252 8150 9676
0845 3521 5228 7298 8163 9854
1063 3847 5312 7319 8390 9863
1405 3874 5360 7440 8407 9884
1416 3897 5529 7490 8459 9891
1562 4059 5700 7621 8632
1654 4141 5824 7706 8835

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 638884
2nd Prize Rs.7000/- 62596
3rd Prize Rs.3500/-
16833 27907 38638 49443 51281
62235 73512 84213 95156 95602
4th Prize Rs.200/-
0639 1232 2321 6536 7145
7188 7329 7979 8860 9824
5th Prize Rs.100/-
0332 1811 2041 3502 4147
4190 4902 7133 9062 9662
6th Prize Rs.50/-
0243 1412 3469 4821 6462 8208
0386 1424 3568 4843 6676 8226
0465 1547 3580 4982 6690 8518
0528 1601 3606 5132 6747 8603
0530 1731 3608 5140 6827 9122
0612 1880 3783 5244 6939 9133
0706 2010 3833 5316 6998 9189
1077 2064 3884 5411 7123 9193
1123 2214 3951 5511 7142 9659
1132 2394 3980 5584 7410 9686
1140 2547 3988 5720 7490 9713
1160 2665 4050 5809 7528 9763
1246 2749 4220 6017 7799 9839
1289 2941 4346 6243 7942 9849
1315 2972 4538 6295 8161 9872
1344 3190 4716 6306 8165
1380 3250 4800 6424 8175

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 576599
2nd Prize Rs.7000/- 64695
3rd Prize Rs.3500/-
06213 27951 59332 64470 75430
84187 87040 96087 97149 98715
4th Prize Rs.200/-
0108 1837 2780 3562 4376
6863 7158 7705 9435 9581
5th Prize Rs.100/-
1851 2461 2541 2546 3107
5978 6115 7137 8611 9231
6th Prize Rs.50/-
0177 1876 3635 5100 6374 8163
0239 1897 3648 5267 6496 8195
0256 2086 3667 5274 6566 8594
0431 2158 3681 5291 6752 8598
0703 2169 3689 5314 6783 8701
0954 2297 3717 5341 6822 8713
0994 2316 3857 5429 6846 8882
1077 2317 3881 5440 6859 9150
1157 2379 3958 5443 6977 9218
1258 2469 4036 5512 7174 9240
1261 2495 4121 5571 7197 9299
1401 3328 4148 5807 7213 9384
1506 3426 4156 5865 7251 9403
1671 3503 4257 5918 7860 9454
1677 3564 4922 6010 7930 9647
1703 3583 4981 6083 7993
1839 3611 5078 6212 8160

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 885715
2nd Prize Rs.7000/- 74472
3rd Prize Rs.3500/-
01105 01255 09423 17853 27337
44830 49734 65187 65437 70614
4th Prize Rs.200/-
0023 0775 0922 1655 2000
2623 6805 6908 6972 7657
5th Prize Rs.100/-
2675 2991 3690 5061 5452
6311 6586 7205 7414 7953
6th Prize Rs.50/-
0321 1469 3847 5059 6435 8101
0421 1531 3923 5064 6452 8172
0438 1760 3956 5167 6686 8295
0460 2310 4022 5370 6747 8376
0546 2597 4195 5451 6868 8478
0572 2823 4211 5513 6970 8654
0615 2827 4264 5559 7033 8833
0623 2961 4288 5565 7216 8935
0631 2997 4299 5660 7288 9081
0907 3014 4600 5751 7291 9112
0950 3030 4660 5760 7373 9156
1134 3106 4673 6007 7537 9488
1170 3206 4692 6065 7725 9739
1280 3259 4877 6073 7779 9927
1392 3407 4959 6208 7802 9929
1395 3627 5012 6257 7807
1402 3676 5054 6300 8067

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 494528
2nd Prize Rs.7000/- 83924
3rd Prize Rs.3500/-
15445 26264 37330 37906 48481
59267 61499 72154 72652 83246
4th Prize Rs.200/-
0874 1235 1320 1684 3229
3618 4459 7336 8233 8747
5th Prize Rs.100/-
1302 3155 3652 3753 4477
4550 6170 7323 8447 9458
6th Prize Rs.50/-
0090 1695 4246 5560 7139 8678
0164 1954 4314 5564 7148 8859
0287 2009 4371 5742 7211 8869
0316 2036 4451 5808 7348 8924
0399 2164 4475 5812 7630 8976
0468 2310 4493 6047 7934 9015
0618 2371 4763 6119 7951 9331
0749 3069 4797 6191 7969 9352
0765 3076 5094 6234 8010 9598
0824 3163 5138 6257 8331 9642
0886 3294 5158 6430 8351 9666
0924 3594 5186 6492 8459 9751
0947 3674 5314 6578 8487 9755
0995 3950 5474 6711 8489 9843
1044 4002 5476 6762 8549 9915
1329 4232 5489 6916 8614
1598 4245 5552 7036 8639

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 135706
2nd Prize Rs.7000/- 21858
3rd Prize Rs.3500/-
12601 15160 23108 24220 46551
55499 58434 71904 80981 82340
4th Prize Rs.200/-
0527 2962 4411 4684 6073
7238 8163 8936 9270 9336
5th Prize Rs.100/-
0190 1155 2458 3084 3399
6054 6674 7318 9239 9934
6th Prize Rs.50/-
0365 2206 4127 5771 7384 8999
0532 2305 4344 5859 7447 9030
0680 2465 4541 6074 7492 9093
0776 2625 4586 6101 7661 9175
0803 2789 4834 6241 8013 9229
1124 2806 5056 6439 8017 9311
1150 2819 5114 6645 8128 9384
1196 2863 5222 6722 8134 9401
1203 2886 5260 6778 8283 9623
1397 3018 5312 6791 8395 9757
1533 3416 5315 7032 8506 9780
1596 3580 5326 7083 8590 9801
1651 3667 5446 7107 8594 9863
1721 3853 5578 7233 8622 9908
1861 3877 5623 7320 8630 9946
2019 4111 5673 7365 8664
2099 4113 5760 7373 8898



# తుఫాన్ ప్రభావంతో తిరుమలకు తగ్గిన భక్తులు

## - ఆరుగంటల్లోనే సర్వదర్శనం

**తిరుమల,సెప్టెంబర్ 03ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తగ్గుముఖం పట్టారు. గత నాలుగురోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రా ల్లోని అనేక ప్రాంతాలు పట్టణాలు, నగరాలు జలమయంలో చిక్కుకున్నాయి. ఇతర నగరాలనుండి తిరుమలకు వచ్చేందుకు భక్తులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో భారీగా భక్తులు తగ్గారు. మంగళవారం ఉదయానికి తిరుమలలో సర్వదర్శనం కోసం వైకుంఠం 2లో 5కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. వీరికి ఆరేడు గంటల్లోనే వెంకన్న దర్శనం చేసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులకు రెండు గంటల్లోనే ఇష్టదైవాన్ని దర్శించుకునే వీలు కలుగుతుంది. గత మూడురోజులుగా ప్రధాన నగరాల్లో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణావ్యవస్థకు అంతరాయం కలిగింది. ఎక్కడికక్కడ వాహనాలు ఆగిపోయాయి. దీంతో తిరుమలేశుని దర్శనంలో ఆ ప్రభావం చూపింది. కేవలం ఆరుగంటల్లోనే స్వామివారి దర్శనం చేసుకునే వీలుంది. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే టైమ్‌స్లాట్ సర్వదర్శనమ్ టోకెన్లు కూడా ఈరోజుకు సంబంధించి సాయంత్రం 6గంటలకు కూడా వెయ్యిటిక్కెట్లు ఉండటం విశేషం. ఉదయం నుండి టైమ్‌స్లాట్ టోకెన్లు తీసుకున్న భక్తులు తిరుమలకు చేరుకుంటే కేవలం 3గంటల్లోనే స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుంది. సహజంగా సాధారణరోజుల్లోనే తిరుమలకు భక్తుల రద్దీ లక్షమంది వరకు వస్తుంటారు. వారాంతంలో 1.30లక్షలమంది వరకు చేరుతున్నారు. ఇలా సాధారణరోజుల్లో లక్షమంది వరకు తిరుమలకు చేరుకునే భక్తులు ప్రతిరోజూ సరాసరి 80వేలమంది వరకు ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే వారు. ప్రతినెలా కూడా సరాసరి 23లక్షలమంది వరకు భక్తులు దేవదేవుడిని దర్శనం చేసుకొంటున్నారు. అయిగే గత నాలుగురోజులు కురిసిన తుఫాన్ వర్షాలకు తెలుగురాష్ట్రాల్లో కూడా భారీ వరదలకు భక్తులు తిరుమలకు చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపధ్యంలో గత రెండురోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. తుఫాన్ తగ్గుముఖం పట్టినా వెంకన్నను దర్శించుకునే భక్తుల సంఖ్య నామమాత్రంగా కనిపిస్తోంది. మంగళవారం సాయంత్రం వరకు 34వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకొగలిగారు. సోమవారం రాత్రి వరకు 63వేలమంది భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారి హుండీ ఆదాయం 4.55కోట్లు రూపాయలు చేకూరింది. తుఫాన్ ప్రభావంతో అనేక నగరాలు, విజయవాడ,గుంటూరు, కృష్ణా, హైదరాబాద్, ఖమ్మం నగరాలు జలమయం కావడంతో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రాలేని దుస్థితిలో ఉన్నారు. అలాగే భారీ వర్షాలు కారణంగా భక్తులు తిరుమలకు చేరుకోలేని పరిస్థితి. తిరుమలలో లడ్డూలు కూడా భక్తులకు కోరినన్ని విక్రయిస్తున్నారు.



# వెంకటగిరి రాజాల భవనంలో చోరీ

## దొంగల కోసం పోలీసులు గాలింపు

**వెంకటగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా వెంకటగిరిలోని పురాతన చరిత్ర కలిగిన వెంకటగిరి రాజాల భవనంలో చోరీ జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజాల భవనంలోకి ఎవరు వెళ్ళలేని పరిస్థితి. భవనం వెనుకనున్న పాఠశాల గోడపై నుండి భవనంలోకి దొంగ దూకి చోరీకి పాల్ప డ్డారు. ప్రధాన గదిలో ఉన్న పురాతనమైన బిందెలను ఇతర వస్తువులను తీసుకొని వెళ్ళాడు.సిసి కెమెరాలు ద్వారా చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. సిఐ వెంకటరమణ కొందరిని గుర్తించి విచారి స్తున్నారు. ప్రధాన నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# వరద బాధితులకు వేమిరెడ్డి దంపతుల భూరి విరాళం


**కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు వరద బాధితులను తమ వంతుగా ఆదుకునేందుకు మంగళ వారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేమిరెడ్డి దంపతులను ప్రత్యేకంగా అభి నందించారు. ఇటీవల వచ్చిన వరదల్లో విజయవాడ పరిసర ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయి వేలాది మంది ఇబ్బందులు పడ్డారని, అటువంటి వారిని తమవంతుగా ఆదుకునేందుకు ఈ విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేయడం జరిగిందని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాంతంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. ఇటువంటి విపత్తు నుంచి ప్రజలు త్వరగా బయట పడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రికి చెక్కు అందచేస్తున్న వేమిరెడ్డి దంపతులు

# ప్రకాశం బ్యారేజీ పటిష్టంగా ఉంది, గేట్లలో చిక్కుకున్న పడవలను తొలగించవచ్చు : కన్నయ్యనాయుడు

**విజయవాడ సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్లను ఇంజినీరింగ్ నిపుణుడు, జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన అక్కడికి చేరుకున్నారు. బ్యారేజీ గేట్ల నిర్వహణ కోసం నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్ఠంగా ఉన్నట్లు నిర్ధారించారు. గేట్లు, ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం మోటార్ యంత్రాల పనితీరును తెలుసు కున్నారు. తొలుత గేట్లకు అడ్డంగా ఉన్న బోట్లను తొలగించాలని అధికారులకు కన్నయ్య నాయుడు సూచించారు. వాటిని తొలగించాకే మరమ్మత్తులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. బ్యారేజీలో వరద 5 లక్షల క్యూసెక్కులకు తగ్గాకే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు దీనికి సంబంధించిన పర్యవేక్షణ బాద్యతను జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా చేపట్టారు. బ్యారేజీ వద్ద కన్నయ్యనాయుడితో పాటు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. బోట్లు తొల గించేందుకు కాకినాడ నుంచి నిపుణులను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో పడవ 69వ గేటును ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్ ధ్వంసమైంది. 67,68,69 గేట్లకు రెండు బోట్లు అడ్డుగా ఉండడంతో అక్కడి నుంచి దిగువకు ప్రవాహ వేగం మందగించింది. కొందరు వ్యక్తులు ఈ పడవలతో కృష్ణా నదిలో ఇసుకను డ్రెడ్జింగ్ చేసి అనధికారికంగా అమ్ముకుంటారు. వీటికి ఒడ్డున లంగరు వేసినా,వరదా ఉద్ధృతికి కొట్టుకు వచ్చాయి. మరోపక్క కృష్ణాలో వరద ఉద్ధృతి కారణంగా ప్రకాశం బ్యారేజీ పై వాహనాల రాకపోకలను సోమవారం నుంచి అధికారులు నిలిపేశారు. మంత్రి రామా నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ బ్యారేజీకి ముప్పు లేదు. భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. తుంగభద్ర జలాశయానికి స్టాప్‌లాక్ ఏర్పాటు చేసిన సీనియర్ ఇంజినీరు కన్నయ్యనాయుడిని హైదరాబాద్ నుంచి పిలిపిస్తున్నాం . ధ్వంసమైన కౌంటర్ వెయిట్‌ని పునరుద్ధరిస్తామని వివరించారు. గత పాలకుల వైఫల్యాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు.



ప్రకాశం బ్యారేజీగేట్లు దగ్గర చిక్కుకున్న పడవలు, పక్కన కన్నయ్యనాయుడు

# జత్వానీకి అండగా పోరాటం చేయడానికి సిద్ధం

## - జగన్‌కు తెలియకుండానే జత్వానీని పోలీసులు అరెస్ట్ చేశారా? ఒక మహిళను అడ్డుకోడానికి ఇన్ని ప్లాన్లా? :పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 3,ప్రభాతవార్త** ముంబయి నటి కాదంబరి జత్వానీకి అండగా నిలబడి తాను పోరాటం చేయడానికి సిద్దమని, ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆమె స్పందిస్తూ వైసిపి అధ్యక్షులు జగన్‌పై సంచలన ఆరోపణలు చేసారు. జత్వానీని ఎలా కట్టడి చెయ్యాలనే విషయంపై సజ్జన్ జిందాల్,జగన్ ఇద్దరూ కలిసి ప్లాన్ చేశారన్నారు. మహిళా డాక్టర్ అయిన జత్వానీని చాలా వేధించారని, యాక్టింగ్ ఫీల్డులో ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారని ఆమె విమర్శించారు. ఆమె సామాన్యురాలైతే వందల కోట్ల రూపాయలు ఇచ్చి నొక్కి పెట్టేశావారన్నారు. జత్వానీకి అండగా తాను పోరాటం చేయడానికి సిద్దమని ప్రకటించారు. ఉన్నత కుటుంబం నుండి వచ్చిన జత్వానీని అరెస్ట్ చేసి ఇక్కడకు తీసుకురావడం దుర్మార్గమన్నారు. జగన్‌కు తెలియకుండా ఐఎఎస్,ఐపిఎస్‌లు కాదంబరి జత్వానీని అరెస్ట్ చేశారా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఆమె వ్యవహారంపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె నిలదీశారు.జిందాల్‌కు ఇన్ని కోట్ల రూపాయల ఆస్థి ఎందుకు కట్టబెట్టారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. ముంబయి నటి జత్వానీకి జిందాల్‌తో ఉన్న వివాదాల నేపథ్యంలో ఆమెపై వైసిపి నాయకులు తప్పుడు కేసు పెట్టగా,వెను వెంటనే ఐపిఎస్ అధికారులు,ఎపి లోని పోలీసు అధికారులు ముంబాయి వెళ్ళి జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకొచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. జత్వానీని అరెస్ట్ చేసి కొన్నాళ్ళపాటు జైలులో ఉంచి, అనంతరం ఆమె పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును ఉప సంహరించుకోడానికి గాను గత ప్రభుత్వ హయాంలో తెల్లకాగితాలపై సంతకాలు పెట్టించారు. ఆమె రాజీపడటానికి ఒప్పుకోవడంతో ఆమెను బెయిలుపై బయటకు తీసుకువచ్చారు. ఈ విషయం ప్రసార మాధ్యమాలలో వెల్లడవడంతో ప్రస్తుత ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. ఈ మొత్తం కేసు దర్యాప్తుకు ఎసిపి స్రవంతిరాయ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. ఈ నేపథ్యంలో గత వారం నగరానికి వచ్చిన జత్వానీ నుండి ఎసిపి స్రవంతిరాయ్,తదితర పోలీసు అధికారులు జత్వానీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. ఆ స్టేట్‌మెంట్‌లో తనపై గత ప్రభుత్వ హయాంలో పెద్దలు ఏ విధంగా తప్పుడు కేసు పెట్టి,తనను అరెస్ట్ చేసి జైలులో పెట్టి, తాను వ్యాపారిపై పెట్టిన కేసును రాజీ చేయించిన ఉదంతంపై కూలంకుషంగా పేర్కొన్నట్లు సమాచారం.




**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**

3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad-500063

Contact No. : 040-23295940, Email Id: stars.mpcsl@starsmcsl.in (Regd. No. MSCS/CR/940/2014)

**NOTICE**

**THE 11TH ANNUAL GENERAL MEETING OF THE MEMBERS OF STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED IS SCHEDULED TO BE HELD ON 27TH DAY OF SEPTEMBER, 2024 ON FRIDAY AT 11:00 A.M. AT ITS REGISTERED OFFICE.**

**AGENDA**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2023-24.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2023-24.
4. To consider and approve the Audit Compliance Report.
5. To consider and approve the disposal of net profit.
6. To consider and approve the creation of specific reserve and other funds and their actual utilization.
7. To consider and approve the annual budget for the Financial Year 2025-26.
8. To consider and approve the annual action plan for the Financial Year 2025-26.
9. To apprise the list of employees who are relatives of members of the Board or of the Managing Director, if any.
10. To consider and approve the amendments of Bye-Laws, due to the MSCS (Amendment), Act 2023.
11. To apprise the formulation of Code of Conduct for the members of the Board.
12. To apprise the members about the re-conduct of elections of Board by Cooperative Election Authority.
13. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2024-25.
14. To brief the members about the status of payment made through "CRCS Sahara Refund" Portal, till 31.03.2024, in compliance to the order of Hon'ble Supreme Court Dated-29.03.2023.
15. Any other item, if any, with the permission of Chairman.

**Place :** Hyderabad
**Date :** 29th August, 2024

By order of the Board
**For Stars Multipurpose Co-operative Society Limited**

Managing Director

**Note :**
In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 12:00 p.m. on the same day i.e. 27/09/2024 and that no quorum shall be necessary in the adjourned meeting.




వరద ముంపుపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పి.నారాయణ

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై అప్రమత్తంగా ఉండాలి : మంత్రి నారాయణ

**సచివాలయం,సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :** వరద ప్రభావిత ప్రాంతాల్లో నీరు తగ్గిన తర్వాత అధికారులు అప్రమత్తంగా ఉండాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచిం చారు. వరద ముంపు ప్రాంతాల్లో ఎంతో కష్టపడి బాధితులను బయటకు తీసు కొచ్చాం. దాదాపు బాధి తులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లుచేశాం.ఇవాళ 8.5లక్షల ఫుడ్ ప్యాకెట్లు టిఫిన్ కోసం,మరో 8.5లక్షల అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశాం. 5లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేశాం.నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుద్ధ్యం నిర్వహణపై దృష్టి పెట్టాం. ముంపు ప్రాంతాల్లో పారిశుద్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేల మంది కార్మికులు అవసరం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123మున్సి పాలిటీల కమీషనర్లకు వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్యం పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం.ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారు. వరద నీరు తగ్గగానే ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి ట్యాంకర్లతో రోడ్లు శుభ్రం చేస్తాం... బ్లీచింగ్,ఫాగింగ్ పనులు వెంటనే చేపడతాం. వైద్య ఆరోగ్యశాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని

# వరద సహాయ చర్యల కోసం రూ.1కోటి విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్కు అందించిన ఎన్ఆర్ఐ గుత్తికొండ శ్రీనివాస్

**విజయవాడ సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవించిన వరదలతో ముంపు బాధితులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎన్ఆర్ఐ పారిశ్రామికవేత్త గుత్తికొడ శ్రీనివాస్ చలించిపోయారు .బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో తన వంతుగా భాగ స్వామి అయ్యేందుకు సీఎం సహాయ నిధికి విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం సీఎం చంద్ర బాబు నాయుడుని విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో కలిసి రూ.1కోటి చెక్కును అందించారు. వరద బాదితులు ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని, వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలుపంచుకు నేందుకు విరాళం అందించానని శ్రీనివాస్ అన్నారు. ధార్మిక కార్య క్రమాలకు శ్రీనివాస్ ఎక్కువగా విరా ళాలు ఇస్తారని గతంలోనూ కాణి కాకం దేవాలయాభివృద్ధికి రూ. 19కోట్లు అందజేశారని సీఎం చంద్రబాబు అన్నారు. విపత్తు సమయంలో ముందుకొచ్చి విరాళం అందించినందుకుగాను శ్రీనివాస్‌ను సీఎం అభినందించారు.

# వరద తీవ్రత తగ్గిన వెంటనే.. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ: ఇంధనశాఖ

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్త పతినిధి:** విజయవాడలోని అజీత్ సింగ్‌నగర్, పరిసర కాలనీల్లో వీలున్న చోట్ల ఆస్కా లైట్లు(మొబైల్ టవర్ లైట్లు) ఏర్పాటు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీంతో పాటు జనరేటర్ల ద్వారా వీధి దీపాలకు విద్యుత్ సరఫరా చేస్తోంది. విద్యుత్ సరఫరా లేని కారణంగా సిఎం చంద్రబాబు అర్ధరాత్రి టార్చిలైట్ల వెలుగులోనే బాధితులను పరామర్శించారు. ముందు జాగ్రత్త చర్యగా వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల క్రితమే అధికారులు కరెంట్ నిలిపేశారు. మరో రెండు రోజుల పాటు పునరుద్ధరించే వీల్లేదని తెలుస్తోంది. కరెంటు ఇస్తే ప్రమా దాలకు ఆస్కారముందని, ఎర్తింగ్ లోపాలు ఉన్నట్లయితే ఇళ్ళల్లోకి చేరిన వరద కారణంగా ప్రజలు షాక్‌కు గురయ్యే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు. ఏడెని మిది అడుగుల ఎత్తుకు నీరు చేరడంతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మునిగాయి. వరద నీరు తగ్గాక పునరుద్ధరణ చర్యలకు సుమారు 2వేల మంది సాంకేతిక సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. విజయవాడ లోని వీటీపీఎస్‌లో చేరిన వరద నీటిని తోడి పోసేందుకు పోలవరం ప్రాజెక్ట్‌లో వినియోగించే పంపులను అధికారులు తెప్పించారు. వాటితో థర్మల్ ప్రాజెక్టుల కంపార్ట్‌మెంట్ల లోకి చేరిన నీటిని బయటకు తోడిపోస్తున్నారు. మిగిలినయూనిట్ల నుండి సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ద రించాలని భావిస్తున్నారు. వీటీపీఎస్ ఐదో యూనిట్,ఆరో యూనిట్ ల్లోను ప్రారంభమైంది. 1నుండి 4 యూనిట్లలో ఉత్పత్తి పునరుద్దరించ డానికి కొంత సమయం పట్టనుంది.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

(12-09-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL7806162, 7917570, 7932664, 7932053, 7993263, 8000371, 8091069, 8216634, 8347866, 8385350, 8517855. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8183357, 8239691, 8478614, 8516673. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 8200230, 8217131, 8247202, 8282954, 8313201, 8358229, 8435296, 8448760, 8487902, 8516734, 8512874. శృంగవరపు - కోట; P25WSGL8281428, 8435762, 8519470. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8190392, 8203117, 8205835, 8206088, 8198143, 8309799, 8329185, 8345077, 8502357. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL8192267, 8226266, 8311681, 8335422, 8468190. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL7757945, 8089232, 8210635, 8263308, 8313356, 8336648, 8334047, 8409605, 8515739, 8516805. వైజాగ్ - మధురవాడ; PI93SGL7759101, 7792714, 7864505, 8184822, 8204657, 8223200, 8372136, 8379191, 8433976. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL8366071, 8398240, 8492203, 8516178. (13-09-24) కడప-భాగ్యనగర్ కాలనీ; P583SGL8215945, 8216285, 8216161, 8367013. గుడివాడ; P563SGL6282590, 8226334, 8275542, 8321650, 8337770, 8450318. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL8249800. సూళ్లూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL8190105, 8188923, 8202753, 8209901, 8209759, 8211536, 8234605, 8262199, 8302507, 8347378, 8370052, 8380205, 8394562, 8479984, 8479588, 8502107, 8514297. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8235012, 8429444, 8460847. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8334637, 8365848, 8400339, 8426993, 8476316, 8499336. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8387613, 8383322, 8476687. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL8215417, 8209370, 8249479, 8334155, 8387372, 8472550, 8477954. (14-09-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL8190766, 8191170, 8224753, 8288327, 8367027, 8425907, 8437384. చీరాల - సంత బజార్; P6R9SGL8192495, 8210271, 8263328, 8262005, 8310261, 8309820, 8320693, 8422127, 8425426, 8489018, 8493493, 8488530, 8494818, 8500913. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8210495, 8279550, 8359277. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL7485109, 7495478, 7606016, 7744719, 7744878, 7794248, 7954337, 7996129, 8201959, 8237067, 8251372, 8251195, 8281084, 8280366, 8288316, 8313042, 8310526, 8315464, 8320922, 8348766, 8356407, 8370113, 8369736, 8429119, 8465507, 8477140. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 8277540, 8501978. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8278144, 8315729, 8315971, 8448947, 8493903. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8201698, 8367895, 8368287, 8463695. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL8069632, 8198855, 8321486, 8423469, 8473830, 8503300, 8512948. విజయవాడ - భవానీపురం; PMB1SGL8264742, 8312951, 8344815, 8346644, 8408948, 8427816, 8440306, 8440715, 8448445, 8493339, 8491947. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL8227589, 8227803, 8227908, 8226784, 8263525, 8281747, 8382240, 8380036, 8416191. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8159442, 8159582, 8423128, 8515668. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8189640, 8199470, 8303234, 8310581. (17-09-24) జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL8209349, 8249429, 8249509, 8322346, 8367953, 8367813, 8407418, 8462160, 8488197, 8502243, 8500622, 8507349. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL8367308, 8414163, 8465060, 8474965, 8492835, 8514707. నెల్లూర్; P468SGL7784147, 8320471. పీలేరు - కడప రోడ్; PEG3SGL8191715, 8203968, 8319999, 8335039, 8368768, 8502078. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8281033, 8281257, 8334600, 8343103, 8372628, 8474364. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7793529, 7801451, 7805362, 7819071, 7836246, 7895576, 7908346, 8191560, 8200903, 8200389, 8201082, 8248152, 8247513, 8247789, 8268863, 8386921, 8493298, 8489369. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7821956, 7815037, 7879122, 8227042, 8326637, 8348657, 8478180, 8519668, 8519279, 8518929. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8183262, 8250110, 8423001, 8425496. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8189590, 8209714, 8252230, 8303091, 8450093, 8450671, 8513261. (18-09-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL8226356, 8247276, 8247809, 8248428, 8248599, 8248251, 8291764, 8309755, 8491560. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8185307, 8238362, 8301269, 8312914, 8325030, 8338438, 8338584, 8353576, 8375040, 8374513, 8442965, 8472611, 8478127. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 7506907, 7759639, 7844772, 7855703, 7885769, 7954506, 7965770, 8026177, 8104376, 8135563, 8192918, 8200413, 8200087, 8246496, 8246611, 8349568, 8354542, 8388831, 8384080, 8384314, 8423649. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL8183709, 8190702, 8230870, 8224909, 8250097, 8281217, 8335765, 8336404, 8336083, 8344253, 8344693, 8367201, 8382180, 8396174, 8395257, 8398335, 8396434, 8408540, 8413144, 8407330, 8506356, 8500904. తుని - సినిమా రోడ్; P6I3SGL8186820, 8266525, 8327195, 8327103, 8344826, 8438033, 8450776, 8451885. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8228072, 8338388, 8463217. (19-09-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8184305, 8228347, 8277115, 8355436, 8352911, 8411911, 8410962, 8454161, 8479532, 8475569, 8500529, 8514025. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL8292884, 8353052, 8368808, 8395202, 8394876, 8405810, 8409621, 8424238, 8493566. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8184632, 8249897, 8278216, 8288329, 8298354, 8322233, 8343185, 8355602, 8366655, 8366014, 8410895, 8476874. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8147152, 8191092, 8198069, 8217376, 8217207, 8230653, 8230443, 8224167, 8266572, 8262547, 8325523, 8344013, 8356068, 8370378, 8367112, 8386304, 8461871, 8472047, 8474725, 8490313, 8492221, 8486460, 8501624, 8519017. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL8183800, 8189854, 8198135, 8198011, 8230973, 8299982, 8309896, 8368268, 8506061. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL7899836, 8187966, 8200008, 8228482, 8250876, 8252191, 8261906, 8335306, 8352381, 8358798, 8437537, 8438524, 8462884, 8504092, 8502473. (20-09-24) నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PE02SGL8197808, 8249767, 8249571, 8263891, 8263727, 8312233, 8323468, 8337166, 8343425, 8355707, 8354063, 8366788, 8382154, 8382422, 8424306, 8439456, 8453021, 8517610. తిరుపతి - కోరగుంట్ల; PNB1SGL8191774, 8302740. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL8297692, 8453970, 8463568, 8474065. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL8222124, 8399203, 8434268. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8187871, 8189864, 8191930, 8212183, 8237536, 8262813, 8311329, 8366197, 8384656, 8430747, 8475656, 8500539, 8518236. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL8216394, 8216855, 8216597, 8263982, 8279529, 8303026, 8302987, 8332741, 8334898, 8340926, 8354444, 8370162, 8399578, 8410332, 8412073, 8440745, 8436740, 8460073, 8475692, 8490806, 8503418. వైజాగ్ - పెందుర్తి; PI92SGL8148423, 8203271, 8210258, 8217843, 8217513, 8226920, 8234670, 8246731, 8262392, 8322222, 8338123, 8366031, 8379801, 8400963, 8422420, 8427450, 8424505, 8465168, 8487070, 8492604, 8490273, 8504261, 8512429. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL8191405, 8198178, 8211175, 8229236, 8269515, 8269719, 8292750, 8292370, 8305517, 8305401, 8309288, 8345777, 8372150, 8371436, 8381538, 8413103, 8409928, 8435554, 8474937. (21-09-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL8292589, 8386043, 8453258, 8453022, 8500562, 8504529. గూడూర్; P5N7SGL8423487. గుంతకల్ - వెజిటెబుల్ మార్కెట్; P6Q1SGL8267202, 8460971. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8249091, 8286977, 8336444, 8517182. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8199785, 8215358, 8307667, 8372825, 8410428, 8423488. తిరుపతి; P442SGL8199234, 8223622, 8238854, 8293456, 8327260, 8335120, 8371321, 8383460, 8384008, 8456491, 8464414. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8191304, 8215920, 8230005, 8361013. వైజాగ్; P408SGL7887360, 7887893, 7887658, 8187551, 8204536, 8203513, 8197347, 8198487, 8203235, 8200206, 8218181, 8216978, 8216686, 8241446, 8236944, 8236695, 8266650, 8291360, 8291993, 8300927, 8314159, 8311557, 8321034, 8323550, 8330910, 8330752, 8331164, 8331246, 8345745, 8344569, 8358691, 8372452, 8380116, 8380344, 8384148, 8401415, 8410670, 8422545, 8442214, 8450702, 8453850, 8461762, 8478672, 8474722, 8474544, 8474342, 8479537, 8474205, 8490687, 8487669, 8487211, 8518921, 8516572. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL8188021, 8211176, 8229591, 8235461, 8235905, 8236622, 8274411, 8308957, 8322195, 8321627, 8322418, 8321406, 8321154, 8372052, 8367157, 8371369, 8372296, 8386337, 8435115, 8453761, 8463114, 8478289, 8500246, 8521125, 8518123, 8515846, 8513686. వైజాగ్ - ఎంజీ రోడ్; PCZ4SGL8466154.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.

-థామస్ పుల్లర్

# విస్తరిస్తున్న అవయవ వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకువేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరంచెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమైనా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అదిఅని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడంలేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు ఖాజేసే కార్యక్రమం గూర్చివింటుంటే ఆవేదన కల్గుతుంది. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నారు. కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసిదాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలోఅటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీపత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. తాజాగా వెలుగుచూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురి ముఠా ఈ కిడ్నీవ్యాపారంలో పాలుపంచుకోగా అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్ణాటక ఇటు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడవారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేదయువ కులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావా ల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. ఆ తరువాత దాతను ఒక ప్రైవేటు అపార్ట్‌మెంట్లో మూడువారాలు పైగా ఉంచి పూర్తిగా కోలుకొన్న తరువాత స్వస్థలాలకు తరలిస్తున్నారు. అయితే బాధిత యువకుడు ఒకరు మరణించడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. వీటి వెనుక ఉన్న సూత్రధారులను వెలికి తీసేందుకు అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల పాత్ర ఉన్నట్లు ఆరోణలు వస్తున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ నలభై నుండి యాభైలక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయరంగంలోపెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్ర పిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్ర పిండాల మార్పిడి చికిత్సచేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చేదాతలు ముందుకు రావడంలేదు. ఒక్క తెలుగురాష్ట్రాల్లోనేదాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక దయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షలరూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తులనుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికిసీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో దయాలసిస్ చేయిం చుకునే ఆర్థికస్తోమత లేక మంచానికే పరిమితమై రోజు రోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్నవేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అను భవిస్తూయమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోఉన్న కుటుంబసభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈదయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్ససామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.



అదును తెలిసి వ్యవహరించడమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.

ఆస్కార్‌వైల్డ్



ఆత్మవిశ్వాసం, స్వయం పోషకత్వం ఉత్తమ స్వభావానికి మూలస్తంభాలు వంటివి.

వినోబా బావే

# హైదరాబాద్ పునర్నిర్మాణ దిశగా అడుగులు

**చెరువుల మొత్తం విస్తీర్ణం 10వేల ఎకరాలు కాగా, అందులో ఆరువేల ఎకరాల్లో జనావాసాలువెలిశాయి. కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ ఎస్ఆర్ఎస్సీ ఇటీవల చేసిన అధ్య యనంలో వెల్లడైంది. మనిషి తనస్వార్థం కోసం ప్రకృతిని బలిచేయడంతో జరిగిన విపత్తుకు నిదర్శనాలివి. మనం ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది. మనం ప్రకృతిని నాశనం చేస్తే అది ప్రకోపించి మనలను నాశనం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్‌లలో ప్రకృతి విపత్తులు దీనిని రుజువు చేస్తున్నాయి. కనుక మన భవిష్యత్ తరాలకోసం సహజ సిద్ధంగా ఏర్పడిన చెరువులను, నదులను, అడవులను పర్యావరణాన్ని రక్షించడానికి చర్యలు తీసుకోవాలి.**



బోరెడ్డి అయోధ్యరెడ్డి

ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా హైడ్రాపైన చర్చలు నడుస్తున్నాయి. సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు ఎవరి నోట విన్నా హైడ్రా గురించే చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో హైడ్రా చుట్టూనే రాజకీయం నడుస్తున్నది. ఈ సంస్థ హైదరాబాద్ నగరంలో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలను నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేస్తున్నది. బడాబాబులకు చెందిన ఫామ్‌హౌస్‌లను కూల్చివేస్తున్నది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించడంతో అక్రమార్కుల వెన్నులో వణుకుపుడుతున్నది. గతంలో ఎవరూ చేయని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవిషయంలో చేస్తున్నారని చెప్పాలి. ఎటువంటి రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా, పక్షపాతం లేకుండా అక్రమ భవనాలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో హైడ్రా నగర ప్రక్షాళనే ధ్యేయంగా ముందుకు కదులుతోంది. హైదరాబాద్ పునర్‌నిర్మాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయటాన్ని రాష్ట్రప్రజలందరూ హర్షిస్తున్నారు. 1970-2021 మధ్యకాలంలో దేశంలో సంభవించిన దాదాపు600 ప్రకృతి వైపరీత్యాలు 1.38 లక్షల మందిని బలిగొన్నాయి. సురక్షిత వాతావరణంలో జీవనాన్ని సాగించడం 21వ రాజ్యాంగ అధికరణ హామీఇస్తున్న జీవించే హక్కులో అంతర్భాగం. కనుక ఇందుకు అనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈసీ, మూసీ నదికి 1908లో సెప్టెంబరు28న హైదరాబాద్ నగరాన్ని గడగడలాడించింది. ఈ వరదలు 15 వేల మందిని బలితీసుకున్నాయి. 50వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలన్న 7వ నిజాం ఉస్మాన్ అలీఖాన్ ప్రఖ్యాత ఇంజినీరింగ్ నిపుణుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో వరద నివారణోపాటు ఆధునిక నీటిపారుదలకు రూపకల్పన చేయించారు. అందులో భాగంగానే ఎగువ భాగాన మూసీ నదిపై ఉస్మాన్‌సాగర్, ఈసీ నదిపై హిమాయత్‌సాగర్‌ల నిర్మాణంతోపాటు 24 గంటల్లో 24 సెంటిమీటర్ల వర్షం, వరదను తట్టుకునేలా విశ్వేశ్వరయ్య 100యేళ్ల ముందుచూపుతో హైదరాబాద్‌ను పునర్‌నిర్మించారు. కానీ 1990 తర్వాత నగరంలో చెరువుల ఆక్రమణలు తీవ్రమై హైదరాబాద్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీరింగ్ నిపుణులు, ఉస్మాన్ అలీఖాన్ వంటి పాలకులు ముందుచూపుతో హైదరాబాద్ నగరానికి ముంపు నివారణ చర్యలు చేపడితే ఈ రోజు దానిని కబ్జాలపాలు చేసి మన నగరాన్ని మనమే ధ్వంసం చేసి, మన భవిష్యత్తును మనమే కాలరాసుకునే పరిస్థితిని నివారించడానికి నేటి ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. నగరం నాశనమైతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు. దీనిని దృష్టిలో ఉంచుకొని కబ్జాలతో, వరదలతో నగరం ధ్వంసం కాకుండా పునరుద్ధరణ చర్యలకు ముఖ్యమంత్రి సాహసోపేతమైన కార్యానికి దిగారు. దీనిని ప్రజలంతా స్వాగతిస్తూ జిల్లాలకు సైతం హైడ్రాను విస్తరింపచేయాలని కోరుతున్నారు. రాజధానినగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్‌ను గత నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిహెచ్ఎంసితోపాటు ఔటర్ పరిధి వరకు దాదాపు 2050 చదరపు కిలోమీటర్లు, 27మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతోపాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈసంస్థ కమిషనర్‌గా ఐజి స్థాయి అధికారి ఏవి రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. హైడ్రాను ఆక్రమణలపై ఉక్కుపాదం మోపేలా, ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, చెరువులను కాపాడేవిధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల విషయం ఇష్టారాజ్యంగా వ్యవహరించేవారికి ఈ సంస్థ ముక్కుతాడు వేసే



విధంగా ఉండాలన్నారు. అందుకనుగుణంగానే ఈ సంస్థ పనిచేయడం ప్రారంభించింది. ప్రభుత్వ స్థలాలను ఇష్టానుసారంగా ఆక్రమించి కట్టిన కట్టడాలను నేలకూల్చడం ప్రారంభించింది. దీనితో అక్రమార్కుల గుండెల్లో దడ మొదలైంది. హైదరాబాద్ నగరంలో చినుకుపడిందంటే రోడ్లు చెరువుల మాదిరిగా తయారవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలు ఆక్రమించి భవంతులు కట్టడంతో నీరు ప్రవహించే మార్గాలు మూసుకుపోయి రోడ్లపై నీరునిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. వర్షపునీరు ప్రవహించే దారులు మూసుకుపోవడంతో రోడ్లపై నీరు నిలిచిపోయి గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌అయ్యి నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెరువులు కబ్జాలకు గురైన ప్రాంతాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. వరదలకు ఇండ్లు మునిగిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే నగరానికి భవిష్యత్తులో పెనుప్రమాదం తప్పదని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ బాధ తప్పాలంటే నగరంలో ఆక్రమణలకు గురైన నాలాలపై ఉన్న కట్టడాలను కూల్చివేసి వాటిని వెడల్పు చేయాలి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి కట్టిన కట్టడాలను సైతంకూల్చి, చెరువులను పునరుద్ధరిస్తే వర్షపు నీరు చెరువుల్లోకి చేరితే రోడ్లపై నీరు నిలిచే అవకాశం ఉండదు. హైదరాబాద్ నగరం ఐటి హబ్‌గా మారిపోయింది. వేలాది పరిశ్రమలు తరలివచ్చి నగరంమెట్రోపాలిటన్ సిటీగారూపాంతరం చెందింది. ఇటువంటి పరిస్థితుల్లో నగరాన్ని సుందరీకరణ చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సి ఉంది. కనుక ప్రభుత్వం అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురైతే హైడ్రాకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ కోరారు. ఇందుకోసం హెల్ప్‌లైన్ సైతం ఏర్పాటు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగి అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు. ఇందులో మాజీ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వ్యాపారవేత్తలకు చెందిన భవనాలున్నాయి. ఇందులో ఎటువంటి పక్షపాతం లేకుండా అక్రమ భవనాలను కూల్చివేస్తున్నారు. రాజధాని పరిధిలో నాలాలు, లేక్‌లు, చెరువులను పూడ్చి నిర్మాణాలు చేస్తున్న దానిపై కోర్టు మొట్టికాయలు వేసినా, జాతీయ హరిత ట్రిబ్యునల్ చర్యలు కావాలన్నా పట్టీపట్టనట్లు ఉండటమే కాదు, ఆక్రమణదారులకు కొమ్ముకాస్తూ చూసీచూడనట్లు ఉండటం ఇన్నాళ్లు సర్వసాధారణంగా మారింది. దీనితో ఆక్రమణదారులు మరింతగా రెచ్చిపోయారు. వందలు, వేల ఎకరాలు భూములను ఆక్రమించి భవనాలు, విల్లాలు, అపార్ట్‌మెంట్లు, యూనివర్సిటీలు, కాలేజీలు ఇష్టానుసారం నిర్మించుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సిటీ చుట్టుపక్కల వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాకతో పరిస్థితి మారిపోయింది. హైదరాబాద్‌లోని తమ్మిడికుంట చెరువు వద్ద ఉన్న సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్‌ను హైడ్రా కూల్చివేయడం సంచలనం కలిగించింది. ప్రముఖ నటుడు, ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తికి సంబంధించిన అక్రమ కట్టడాన్ని కూల్చివేయడం ద్వారా తాము ఎటువంటి పక్షపాత ధోరణి ఈవిషయంలో ప్రదర్శించడం లేదని ప్రభుత్వం నిరూపించింది. ఇదేగాక, సిటీ చుట్టుపక్కల చెరువులను ఆక్రమించి నిర్మించిన బడాబాబులకు చెందిన విల్లాలను హైడ్రా కూల్చివేస్తున్నది. మన హైదరాబాద్ నగరం లేక్‌సిటీగా కూడా గతంలో దీనికి పేరుంది. నగరం మొత్తంభవనాలు నిర్మించడంతో, కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయింది. పార్కులు కబ్జాచేయడంతో పచ్చదనం కనుమరుగైంది. హుస్సేన్‌సాగర్ 310ఎకరాల మేర 21శాతం ఆక్రమణలకుగురైంది. సరూర్‌నగర్ చెరువు 56శాతం, మిర్యాలగూడ చెరువు 90శాతంమేర కబ్జాలపాలయ్యాయి. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం920 చెరువులుండగా, వీటిలో 491 చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఇందులో 292 చెరువులు పూర్తిగా మాయం కాగా మరో 209చెరువుల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయంటే చెరువుల పరిస్థితి ఎంత దయనీయంగా తయారైందో అర్థమవుతున్నది. 44యేళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను ప్రస్తుత చిత్రాలను బేరీజు వేసుకోగా, ఎంపిక చేసుకున్న 56 చెరువుల్లో ఆక్రమణల విస్తీర్ణంపై ఒక స్పష్టత వచ్చింది. చెరువుల మొత్తం విస్తీర్ణం 10వేల ఎకరాలు కాగా, అందులో ఆరువేల ఎకరాల్లో జనావాసాలువెలిశాయి. కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ ఎస్ఆర్ఎస్సీ ఇటీవల చేసిన అధ్యయనంలో వెల్లడైంది. మనిషి తనస్వార్థం కోసం ప్రకృతిని బలిచేయడంతో జరిగిన విపత్తుకు నిదర్శనాలివి. మనం ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది. మనం ప్రకృతిని నాశనం చేస్తే అది ప్రకోపించి మనలను నాశనం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్‌లలో ప్రకృతి విపత్తులు దీనిని రుజువు చేస్తున్నాయి. కనుక మన భవిష్యత్ తరాలకోసం సహజ సిద్ధంగా ఏర్పడిన చెరువులను, నదులను, అడవులను పర్యావరణాన్ని రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. •

# ఒకపక్క నీటి వృధా.. మరోపక్క కన్నీటి వ్యథ

జోస్యుల వేణుగోపాల్

తుఫానువల్ల అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాల నేటి పరిస్థితి ఇది. అతివృష్టి, అనావృష్టి ఏదైనా ప్రాణాలకు ముప్పు కలిగించే స్థాయిలో ఉంటోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వల్ల మన రాష్ట్రం మీదుగా తీరం దాటిన తుఫానువల్ల శ్రీశైలం, నాగార్జున సాగర్ వద్ద గేట్లు ఎత్తేయడంతో కృష్ణమ్మ ఉగ్రరూపమై ఊళ్లను ముంచేసింది. తెలంగాణలోని అనేక ప్రాంతాలతోపాటు ఖమ్మం జిల్లా పూర్తిగా జలమయమైంది. రెండురాష్ట్రాల్లో అనేక లక్షలమంది కష్టాల, నష్టాల పాలయ్యారు. ప్రకృతి వైపరీత్యాలు సహజమైనా వాటిని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన కార్యాచరణకోసం సంవత్సరాలు గడుస్తున్నాయి. నదుల అనుసంధానం జరగక, కొత్తచెరువులు, కుంటలు నిర్మాణాలు లేక, పాత వాటికి పూడికతీతలు ఆగిపోయి, చెరువుల ఆక్రమణలు, పోలవరం లాంటి ప్రాజెక్టులన్నీ నిర్మాణానికి కాలయాపన జరుగుతూ వర్షాకాలంలో పుష్కలంగా లభ్యమయ్యే నీటివనరులన్నీ సముద్రాల పాలవుతూ ఎండకాలం వచ్చిందంటే తాగునీటి కోసం, సాగునీటి కోసం రాష్ట్రాల మధ్య తగాదాలు తలెత్తుతూ పరిష్కారం కాని సమస్యలుగా మిగులుతున్నాయి. వివాదాలతోనే సరిపోతూ కనీసం వినియోగంలో ఉన్న ప్రాజెక్టుల నాణ్యత గురించి కూడా పట్టించుకోక మధ్యలో గేట్లు ఊడిపోయిన సందర్భంలో దాని ఏర్పాటు లోపలే వేలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. నాణ్యతపై పర్య వేక్షణ కొరవడి, వాతావరణ ఉపద్రవాలను అడ్డుకునే కొండ లన్నీ చిన్న చిన్నబండలుగా మారి, మనకు గుదిబండలవు తున్నాయి. వరద ఉధృతికి తట్టుకోలేక కృష్ణానదీ పాయ బుడమేరు కట్టతెగి విజయవాడ నగరాన్ని



నీటితో నిలువునా ముంచేసి లక్షలాది మంది ప్రజలను నిరాశ్రయులనుచేసింది. నగరాల పరిధిలో డ్రైనేజీ పూడికల సమస్య కూడా విజయ వాడ నగరాన్ని నీటితో నిలువునా ముంచేసి లక్షలాదిమంది ప్రజలను నిరాశ్రయులునుచేసింది. నగరాల పరిధిలో డ్రైనేజీ పూడికల సమస్య కూడా విజయవాడ, హైదరాబాద్‌లలో లోతట్టు ప్రాంతాల ముంపునకు ముఖ్య కారణం. ఒకవైపు కృష్ణా బ్యారేజీ డెబ్బై గేట్లు ఎత్తడంవల్ల లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోంది. పై నుంచి వస్తున్న వరదలు ఆగకపోవడంవల్ల విజయవాడ నగరంలో భాగమై రాజధానిగా నామకరణం చేసుకున్న అమరావతిలో ముఖ్యమంత్రి నివాసంతోపాటు అజిత్ సింగ్ నగర్, భవానీపురం, గొల్లపూడి, అయోధ్యనగర్, రాజరాజేశ్వరి పేట ప్రాంతాలు జలమయమై రెండు రోజులుగా చుట్టూ నీరున్నా తాగడానికి మంచినీరు దొరకక, కరెంటు లేక, పసిపిల్లలకు పాలు, ఆహారం దొరకక ప్రజలు భయాందోళన గుప్పిట్లో బతుకుతున్నారు. నీటి ప్రవాహంతోపాటు నీటిలోవిషపురుగులు, తేళ్లు, జెర్రులు, పాములు సంచరిస్తూ కనపడుతూ ప్రాణభయంతో ఉన్నారు ప్రజలు. హైవేలకు గండిపడి అనేక ప్రాంతాలకు మధ్య రాకపోకలు ఆగిపోయి ఆందోళన చెందుతున్నారు. కొండచరియలు విరిగిపడి, నీటిలో కొట్టుకుపోయినవారి ప్రాణనష్టంతోపాటు ఎంతో ఆస్తి నీటిపాలై బతుకులు కన్నీటి పాలయ్యాయాయి. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలకు పూనుకున్న ప్రభుత్వం మరో తుఫాను గుర్తురానట్టు ఉపద్రవం సమయంలో చేష్టలుడుగుతున్న కార్యాచరణలు ప్రజలకు మానసిక వ్యధను కలిగిస్తున్నాయి. పూర్తిగా ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా ముంపు ప్రాంతాల ప్రజలంతా ముందస్తు హెచ్చరికలను గమనిస్తూ ప్రభుత్వాలకు సహకరిస్తే ప్రమాద తీవ్రతలో కొంత ఉపశమనం కలుగుతుంది. •

# ప్రజావాక్కు



## అధికారుల అవినీతే కారణం

**వరదలు** వస్తేప్రకృతి కోపాగ్ని, గట్టిగావానలు వస్తే ప్రకృతి మీద పడి అర్థం, పర్థం లేని వంకలు పెట్టడం అధికారుల ప్రభుత్వాల పని అవుతోంది. ఆయకట్టల మీద, బిల్డింగుల చెరువులను కబ్జాచేసేసి, డ్రైనేజీ సిస్టమ్లను అధ్వాన్నంగా చేసి రోడ్లు మునిగిపోయి ఇళ్లలోకి వరద వచ్చేసి అల్లకల్లోమైన జనాలను చూపించి ఫండ్స్‌ను లాక్కొని దాని అతీగతీ లేకఎక్కడకు పోతున్నాయి దేవుడికే ఎరుక. మళ్లీతరువాయి సంవత్సరం సంగతి షరా మామూలే. అర్బన్ డెవలప్మెంట్ బోర్డులు, సీవేజ్ బోర్డులు, టౌన్ ప్లానింగ్ బోర్డులు, చెరువులు కాల్వల పరిరక్షణ బోర్డులు అన్ని ఏమి చేస్తున్నాయో దేవుడికే ఎరుక. మానవుడు చేయవలసినప్రయత్నం చేయకుండా ప్రకృతికివదిలేస్తే గుంటూరు, విజయవాడ మునకలాగే అన్నీ తయారవుతాయి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మనరాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నవి. యేటారిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శివారి కృషి, సంఘంప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి. ప్రజాప్రతినిధులు కూడా ఆయా మంత్రిత్వశాఖలతో సంప్రదిస్తే సమస్యలు పరిష్కారం త్వరలో జరుగుతుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవక ముందే మరో పేలుడు సంభవించింది. ఇదిముమ్మాటికీ ఫ్యాక్టరీ యజమానుల నిర్లక్ష్యమే. ప్రభుత్వం అన్ని పరిశ్రమలలో ముమ్మర తనిఖీలు చేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అని భావించే ఏరాష్ట్రంలో అయినా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి..

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## గవర్నర్ జోక్యం చేసుకోవాలి

**గతనెల** ఆగస్టు 30వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణాజిల్లా గుడ్లవెల్లూరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినుల వసతి గృహంలో స్నానాల గదుల్లో రహస్య కెమెరాలుపెట్టివీడియోలు చిత్రీకరిస్తున్నట్లు వార్తవ్యాపించిన దృష్ట్యా తీవ్ర ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో కళాశాల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు తీవ్రమైన సంఘర్షణకు లోనై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైన విచారణ చేపట్టారు. బాలికల వ్యక్తిగత, సామాజిక భద్రతకు విఘాతం కలిగించేలా జరుగుతున్న ఇలాంటిసంఘటనలు వారి భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గవర్నర్ జరిగిన సంఘటనపై స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిగి బాధితులకు న్యాయం జరిగేలా హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## బిఎస్ఎన్ఎల్ మరింత విస్తరించాలి

**రిలయన్స్ జియో,** ఎయిర్‌టెల్, వాడోఫోన్, ఐడియాతో సహా భారతదేశంలోని ప్రైవేట్ టెలికాం కంపెనీలు గత నెలలో తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీచార్జ్‌ల ప్లాన్‌ల ధరలను భారీగా పెంచాయి. టారీఫ్ ధరలు పెంచడంతో ఇప్పుడు చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు మళ్లుతున్నారు. ఇతర టెలికాం కంపెనీలు ధరలు పెంచినా బిఎస్ఎన్ఎల్ మాత్రం ఎలాంటి రీఛార్జ్ ధరలను పెంచలేదు. ఇప్పటికే చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు వెళ్లిపోయారు. కావున కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**ఎపిలో** కృష్ణానది ఉగ్రరూపం దాల్చడం, బుడమేరు ఉధృతితో ఏర్పడిన విజయవాడ వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. శతాబ్దకాలంలో ఎన్నడూ లేని విధంగా ప్రకాశం బ్యారేజీకి 11.43 లక్షల క్యూసెక్కుల వరద చేరడంతో విజయవాడ లోతట్టు ప్రాంతాలు గడిచిన మూడు రోజులుగా నీట మునిగే ఉన్నాయి. 3.5 లక్షల మంది బాధితులుగా మారారు. ఇల్లు నీటమునగడం, తాగేందుకు మంచినీరు, ఆహారం, పాలు వంటివి అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరదలు వచ్చినప్పుడు ఇసుక బస్తాలతో నీటికి అడ్డుకట్ట వేయాలనుకునే వైఖరి మారాలి. విజయవాడ కరకట్టను పటిష్టం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వాణిజ్య ముసుగులో అమెరికా రాజకీయాలు

బి.లలితానంద ప్రసాద్

వాణిజ్య రహిత మానవాళి ప్రస్తుత అస్తిత్వం ప్రశ్నార్థకం. దేశీయంగాను, అంతర్జాతీయంగానూ మనిషి అవసరాలు, సదుపాయాలతోపాటు అనేకానేకం సమకూరుస్తుంది వాణిజ్యం. ఈ ప్రక్రియలో స్థల, కాలాలకు వారధి అవుతుంది. భౌగోళికంగా సంబంధించిన శూన్యతను కొరతలను అధిగమిస్తుంది. మిగులు, కొరతల నడుమ సమతుల్యతకు నిరంతరం బాటలు పరుస్తుంది. వీటన్నింటిలో తనదైన మౌలిక పాత్రపోషిస్తుంది. సుదూర ఉత్పత్తి, వినిమయదారుల మధ్య అనుసంధానం ఏర్పరుస్తుంది. ఇంతటి విస్తృత పరిధి ప్రయోజనాలరీత్యానే కపట, వంచనా రాజకీయాలకు అన్నింటి దీనిని ఒక ముసుగుగా ఉపయోగించడం పరిపాటి అయింది. ఇందులోనూ అగ్రరాజ్యం అగ్రరాజ్యమే. అమెరికాకి సరైన వాణిజ్య విధానం లేదు. అక్కడ ఉన్నది రాజకీయ వ్యూహాలు మాత్రమే. అక్కడ ఏదైనా వాణిజ్యవిధానమంటూ ఉంటే అది చైనాను అంతం మొందించడమే. అయితే అదే రీతిలో చైనాకూడా ప్రతి స్పందిస్తుంది. ఈ రెండు అగ్రరాజ్యాలు ఇందులో భాగంగా అమెరికా జి7ను వాడుకుంటూ ఉండగా చైనా దక్షిణాసియా వైపుచూస్తోంది. డి-కప్లింగ్ పేరుతో వాణిజ్య సంబంధాలలో విడిపోవడం అనేది అమెరికాకు ఉన్న సమస్యల్లో స్వల్పమైనది. అమెరికా ప్రస్తుత, గత అధ్యక్షులు బిడెన్, ట్రంపు తమ దేశంలోని అవాంఛనీయ, దురదృష్టకర పరిస్థితులు అన్నింటికీ సహజకారణంగా చైనాపై వేలెత్తి చూపుతుంటారు. మొదట ట్రంప్ చైనా, అమెరికా వాణిజ్య యుద్ధానికి తెరలేపాడు. అదేదారిలో బైడన్ స్వీయ రక్షణకు వాటిని రెట్టింపు చేశాడు. అయినప్పటికీ ఇరువురి కారణంగా ఏర్పడ్డ సమస్యలు ఏవి తొలగిపోలేదు. దశాబ్దాల సుదీర్ఘకాల అపార్థాలు ఏవీ స్వేచ్ఛాఆర్థికంలోని, విదేశీ వాణిజ్యంలోవి ఏవి తొలగిపోలేదు. రాజకీయవేత్తలు ఎప్పుడూ వాణిజ్య ఫలితాలని తమదైన కోణంలో చూస్తారు. 2023లో అమెరికాలో దేశీయ పొదుపు రేటు తరుగుదల మొత్తం సవరించి, వ్యక్తి గత, వ్యాపార, ప్రభుత్వరంగం అన్నీకలిపి జాతీయ ఆదాయంతో పోల్చినప్పుడు 0.3శాతంప్రతికూలం. రెండో ప్రపంచ యుద్ధకాలం సగటు 6.4శాతం. ఇది ఇంతకు ముందు ఒకేసారి జరిగింది. అది 2008-09లో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాల కాలంలో. ఇవి వివిధ రూపాల్లో అమెరికా రాజకీయ ఆర్థికవాణిజ్యాలపై పలువిధాల ప్రభావం చూపించాయి. జాతీయ ఆదాయం, పొదుపు కొరతతో విపరీత విదేశీ లోటును ఎదుర్కొంది. 2023లో కరెంట్‌అకౌంట్



లోటు జిడిపిలో మూడుశాతం. వాణిజ్యలోటు 3.9శాతం జిడిపిలో. ఇది రెండోప్రపంచ యుద్ధానంతరం సగటు వరు సగా 1.3, 1.7 శాతం కన్నా రెట్టింపు పైగా ఎక్కువ. దీనికి ఇతరులను ఆరోపించడం అసహజం. దేశీయ పొదుపులో తరుగుదల లేకుంటే వాణిజ్యలోటు ఉండదు. ఈ తరుగు దల అధికంగా దేశానికి చెందినది. ఫలితంగా వ్యాకోచ ఫెడ రల్ బడ్జెట్ లోటు ప్రతికూల పొదుపు ఆదాయం కారణంగా జాతీయ ఆదాయంలో ఏర్పడింది. 1999 నుండి 2015 మధ్య సుంకాలు వేగంగా ట్రంప్‌ను అప్పట్లో గెలిపించాయి. ఒక స్థాయిలో ఈ వ్యూహం వలన సత్ఫలితాలు వచ్చినట్లు కనిపించింది. ఈ సుంకాలతో అమెరికా చైనాతో వాణిజ్య లోటు 138.8 బిలియన్ డాలర్లకు తగ్గింది. 2018 నుండి 2023 వరకు మధ్యకాలంలో అయితే ఇదే సమయంలో ఈ లోటు 181 బిలియన్ డాలర్లకు పెరిగింది. సంక్షిప్తంగా చెప్పాలంటే ఇలాంటిదే పొదుపు రేటు తగ్గినప్పుడు దేశంలో జరిగేది. చైనా మీద అమెరికా వర్తక వాణిజ్యలోటు 2018 నుండి 2023 మధ్య 319 బిలియన్ల డాలర్లకు పెరిగింది. ఇందుకు కారణం అమెరికా దిగుమతులు మెక్సికో, వియత్నాం, కెనడా, దక్షిణ కొరియా, తైవాన్, ఇండియా, ఐర్లాండ్, జర్మనీ లాంటి దేశాల నుండి విపరీతంగా పెరగడమే కారణం. మరోవిధంగాచెప్పాలంటే రాజకీయ నాయకులు ఎంతగా చైనా బూచి చూపి ఓటర్లను నమ్మించాలన్నా ఇందులో డొల్లతనం తెలుస్తూనే ఉంటుంది. ఇది తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవటమే. చైనాని టార్గెట్ చేసి విదేశీ వాణిజ్యాన్ని దారి మళ్లించడం ద్వారా తక్కువధరలలో లభించే వాటినికాదని పెచ్చువ్యయంల వైపు చూడటం. వారిపై పెంచిన సుంకాల భారమంతా తిరిగి అమెరికా వినియోగదారునిపై పడుతుంది. అదే విధంగా చైనా వినియోగదారుని పైన ఇదే కారణంగా అదనపు భారం పడుతుంది. అదే సమయంలో అమెరికా విపరీత బడ్జెట్‌లోటులో మునిగి ఉంది. ఈ అదనపు భారం వలన దేశీయ పొదుపు మరింత పడిపోయింది. అన్నీకలిపి వాణిజ్య దిశను అధికంగా మార్చాయి. ఈ పరస్పర వాణిజ్య ఘర్షణ చైనాపై అమెరికా సంపూర్ణ రాజకీయ దాడికి దారి తీసింది. ఇది జాతీయ భద్రతపై ప్రభావం చూపుతుంది. సాంకేతిక దాడిగా పరిణమిస్తుంది. ఈ అతి చైనా ఊహాజనిత భయం సైబర్ వార్ ప్రమాదాలనీ పురికొల్పుతుంది. మరోమారు తాజాగా సెక్షన్ 31సుంకాలు చైనా వస్తువులపై గురి పెట్టింది. అనేక ప్రతికూల ప్రభావాలున్నప్పటికీ స్వేచ్ఛవాణిజ్యం, ప్రపంచీకరణలు ప్రపంచాన్ని ఒక స్థాయిలో మంచిగా పైన ఉంచాయి. ఇలాంటి నిర్ణయాలు ప్రపంచ యుద్ధానంతరం అంగీకారం పొందాయి. కానీ అది ఇప్పుడు స్థిరమైన అంగీకారంగా పరిగణించబడుతుంది. ఈఅహేతుక అమెరికా వాణిజ్య విధానం ద్వారా పొదుపుఆఖరి ప్రయత్నం అవు తుంది. లేకుంటే ఇది వాణిజ్యలోటు, జాతీయ భద్రత, నిరాధార, అనుమానాస్పద రక్షణలపైన క్రమేపీ ప్రభావం చూపుతుంది. •

# హర్యానాలో ఆమ్ ఆద్మీతో పొత్తుకే రాహుల్ ఆసక్తి



న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకోసం ప్రధాన రాజకీయ పార్టీలు పొత్తులకోసం వెంపర్లాడుతున్నాయి. ఈసారి అధికారంలోకి రావడం ఖాయం అన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగుతోంది. అయితే మరో ప్రాంతీయ పార్టీ రెండురాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీతో తేలనిపొత్తులు ఎదురవుతున్నాయి 20 స్థానాలు కావాలని ఆప్ పట్టుబడుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం ఆప్‌తో పొత్తులకు సుముఖంగానే ఉన్నారని తెలుస్తోంది. అదికూడాగానే పార్టీ నేతలకు సంప్రదింపులున్నట్లు కూడా పార్టీకేడర్ చెపుతోంది. మాజీ సీఎం భూపేందర్‌సింగ్ హుడా ఇప్పటికే తాము అధికారంలోకి వచ్చేస్థాయిని చెపుతూ వచ్చారు. అయితే పొత్తులవరకూ ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరగలేదని, ప్రధానపోటీ కాంగ్రెస్, బిజెపి మధ్యనే ఉంటుందని ఆయన చెపుతున్నారు. ఈఏడాదిలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐదుస్థానాలను గెలిచింది. 2019తోపోలిస్తే మెరుగుపడింది. బిజెపి 10 స్థానాల్లో గెలిస్తే ఆప్ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. పార్టీ ఎన్నికల కమిటీ సమావేశంలో రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్ల సలహాలను, అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు సమాచారం. మూడునాలుగు స్థానాలయితే ఇవ్వవచ్చని, 90 స్థానాల్లో పార్టీ మెజార్టీస్థానాలు కోరితే కష్టమని మాజీ సీఎం హుడా చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ 30 స్థానాలను ఖరారు చేసింది. నేడోరేపో అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేయనుంది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారికంగా ఆప్‌తో పొత్తులు ఉన్నట్లు ఎక్కడా చెప్పడంలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు రాకపోవడం, ఈసారి ఇండియా కూటమి ఆధ్వర్యంలో హర్యానాలో కూడా పార్టీని గెలిపించుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు చెపుతున్నారు. అందువల్లనే ప్రధానంగా సరిహద్దుల్లోనే ఉన్న ఆప్‌తో పొత్తులు పెట్టుకుంటే ఓటుబ్యాంకు మరింత పెరుగుతుందన్నది రాహుల్ వాదన. అయితే సీనియర్ ఆప్ నేత సంజయ్‌సింగ్ మాట్లాడుతూ గాంధీ పొత్తులైపు చూస్తుండటం మంచి పరిణామమని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సంప్రదించిన తర్వాత తుదివిడత ఖరారు అవుతుందన్నారు. ఇదెంతో మంచి పరిణామం అని బిజెపిని ఓడించడమే మా లక్ష్యమని మా హర్యానా ఇన్‌ఛార్జి సందీప్‌పాఠక్, సుశీల్‌గుప్తాలు కూడా ఇందుకు సంబంధించి ఒక తుదినిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఆ తర్వాత అరవింద్‌కేజ్రీవాల్ పొత్తులపై తుదివిడత ప్రకటన చేస్తారన్నారు.

అయితే అంతకు ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ ఆప్ పార్టీ హర్యానాలోని 90సీట్లలోను పోటీచేస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. గత లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో ఆప్, కాంగ్రెస్ పార్టీలు పది స్థానాల్లోను టైఅప్ పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ఐదుస్థానాల్లో గెలిచింది. కురుక్షేత్ర సీటు కూడా గెలిచింది. అయితే ఆప్ ఈ పొత్తులవల్ల లాభపడలేకపోయింది. ఎన్నికల తర్వాత ఆప్‌లోని హర్యానా నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలుచేసారు. తమ అభ్యర్థి హర్యానాలోని కురుక్షేత్రలో సుశీల్‌గుప్తా ఓటమికి కాంగ్రెస్ పార్టీనేతలే కారణమని ఆరోపించారు. ఈ విమర్శల క్రమంలో ఇపుడు కొత్తగా పొత్తుల చర్చలు ఉంటాయా లేక మొత్తం స్థానాలకు ఆప్ పోటీ చేస్తుందా అనేది వేచిచూడాలి.

# బిజెపితో ఎలాంటి పొత్తుల్లేవ్: పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ



శ్రీనగర్,సెప్టెంబరు 3: జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొగ్రెసివ్‌డెమొక్రటిక్ పార్టీ బిజెపితో ఎలాంటి టైఅప్ పెట్టుకోవడంలేదని పార్టీ అధినేత్రి మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌లోప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల తర్వాత అయినా తమ పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని, ఎవ్వరైనా సరే పిడిపి వద్దకు రావాల్సిందేనని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీపై ధ్వజమెత్తిన పిడిపి అధినేత్రి ప్రభుత్వం ఏర్పాటుకోసమే ఆ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ఇది భ్రమల్లో కొనసాగుతోందని అన్నారు. 1947నుంచి ఆ పార్టీ అదేవిధంగా పనిచేస్తోందని, ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యం మినహా ఆపార్టీకి మరే ఇతర లక్ష్యం లేదని వారు కూటములు కడతారని, కేవలం అధికారం కోసం పాకులాడతారని మంత్రిపదవుల కోసం ఎగబడుతుంటారని ఆమె పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విమర్శలు కురిపించారు. ఇక ప్రత్యేకమైన అజెండాతో పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్నా మన పార్టీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటు కానేకాదని ఆమె స్పష్టం చేసారు. కేవలం 16 మంది ఎమ్మెల్యేలతో 2002లో ప్రభుత్వం ఏర్పాటు చేసామని, దేవుడు కూడా ఈ సారి కరుణిస్తాడని, ఏ పార్టీ కూడా పిడిపి లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. పిడిపి ప్రకటించిన నిర్దిష్టమైన అజెండాతోనే ముందుకువెళుతుందని ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ముఫ్తీ అన్నారు. 2015లో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పిడిపి తర్వాత బిజెపి తన పొత్తునువిరమించుకోవడంతో ముఫ్తీ ప్రభుత్వం కుప్పకూలింది. కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసమే తమ పార్టీ బిజెపితో చేతులు కలిపిందని, అయితే ఈరోజు బిజెపి అందుకు వ్యతిరేకంగా పనిచేస్తోందని అన్నారు. ఎన్సీ మాజీ నాయకుడు దేవేందర్ సింగ్ రాణా చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. 2014లో ఎన్సీ బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని భావించిందని చెప్పిన ముఫ్తీ తమ పార్టీ మాత్రం ఏదిచేసినా బహిరంగంగా, పారదర్శకంగానే చేసిందని, జమ్ముకాశ్మీర్ శ్రేయస్సు కోసం చేసిందని అన్నారు. రాం మాధవ్ ద్వారా తాము చర్చలు జరిపినపుడు అంతా బహిరంగమేనని పారదర్శకంగా జరిగాయన్నారు. ఒక అజెండాతో చర్చించి అమలు చేసామని ఒమర్ అబ్దుల్లా తరహాలో రహస్యంగా చేయమలేదని ఆమె ఎద్దేవా చేసారు. తమ పార్టీ బిజెపితో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని, బహుశా ఉండకపోవచ్చని కూడా అన్నారు. కొందరు పోలీసు అధికారులు ప్రజలను వేధిస్తున్నారని ఆమె హెచ్చరించారు. కొందరు పోలీస్ అధికారులు తమ పార్టీ కార్యకర్తలను ఆన్‌గ్రౌండ్‌వర్కర్లనే ముద్రవేసి వేధిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికలనుంచి చూస్తే అనేకమందిని అరెస్టులు చేసారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో నిష్పాక్షికంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేటట్లు చూడాలని ఆమె లెఫ్టినెంట్ గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. ఎస్ఎస్‌పిలు, ఎస్‌హెచ్ఒలు ప్రజలను వేధించడం మానుకోవాలని, పోలీస్ స్టేషన్లకు పిలిపించి వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. జమ్ముకాశ్మీర్‌కు రాహుల్ గాంధీ రావడాన్ని ఆమె స్వాగతించారు. రాహుల్ తన పార్టీకి ప్రచారం కోసం జమ్ముకాశ్మీర్‌కు వస్తున్నారని ఆయనకు పూర్తి హక్కు ఉందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు.

## డెంగ్యూను మహమ్మారిగా ప్రకటించిన కర్ణాటక

బెంగళూరు, సెప్టెంబరు 3: కర్ణాటక ప్రభుత్వం డెంగ్యూకేసులు పెరుగుతుండటంతో ఆ వ్యాధిని మహమ్మారిగా ప్రకటించింది. అంతేకాకుండా కర్ణాటక మహమ్మారి అంటువ్యాధుల క్రమబద్ధీకరణ చట్టం 2020కి సవరణలు కూడా తెస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య కార్యాచరణ ప్రణాళికను కూడా ప్రకటించారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 7362 డెంగ్యూ కేసులు రిజిస్టరు అయ్యాయని, 12 మంది చనిపోయారని, ప్రతి ఆసుపత్రిలో డెంగ్యూకేసులకోసం కనీసం పది పడకలను కేటాయించి సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మురికివాడల్లోని నివాసితులకు ఉచితంగా దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేష్ గూండూరావు మాట్లాడుతూ అన్నిశాఖలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసామని, అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు తెలిపారు. జులైనుంచి ఎపిడమిక్ కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వం డెంగ్యూ వార్‌రూమ్‌లను కూడా ఏర్పాటు చేసింది. డెంగ్యూకేసుల కట్టడి, పర్యవేక్షణకోసం ఈ వార్‌రూమ్‌లు పనిచేస్తున్నాయని ఆరోగ్యమంత్రి తెలిపారు. అంతేకాకుండా డెంగ్యూప్రభావం మరింత ప్రబలిపోకుండా కట్టడి చేయగలుగుతున్నామని దినేష్ గూండూరావు చెప్పారు.



## ‘2వేల’ నోట్లు ఇంకా చెలామణిలో 7వేల కోట్లుపైనే: రిజర్వ్ బ్యాంక్ వెల్లడి



ముంబయి, సెప్టెంబరు 3: రిజర్వు బ్యాంకు చెలామణినుంచి ఉపసంహరించిన రెండు వేల రూపాయల కరెన్సీ బ్యాంక్‌నోట్లలో మొత్తం 97.96 శాతం నోట్లు ఉపసంహరించుకున్నారని, కేవలం 7261కోట్లు మాత్రమే ఇంకా ప్రజల వద్దనే కొనసాగుతున్నట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గత ఏడాది మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు 2వేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు చెలామణిలో 3.56 లక్షలకోట్ల వరకూ ఉన్నాయి. ఉపసంహరణ నాటికి ఇపుడు కేవలం 7261 కోట్లుమాత్రమే చెలామణిలో ఉన్నట్లు తేలింది. గతనెల 30వ తేదీ విడుదలచేసిన నివేదికలో ఆర్‌బిఐ ప్రకటించింది. చెలామణిలో ఉండేనాటికి 97.96 శాతం నోట్లు వెనక్కివచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. మార్పిడికి గత ఏడాది అక్టోబరు ఏడోతేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చింది.

# లాకమిషన్‌ను ఏర్పాటు చేసిన కేంద్రం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: కేంద్ర ప్రభుత్వం 23వ లాకమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ మూడేళ్ల కాలపరిమితితో పనిచేస్తుంది. లాకమిషన్‌కు ఛైర్మన్; సభ్యులుగా సుప్రీంకోర్టు, హైకోర్టుల్లోపనిచేస్తున్న న్యాయమూర్తులను కూడా నియమించే వెసులుబాటు కేంద్రానికి ఉంది. ఈ ప్యానెల్‌ప్రభుత్వానికి సంక్లిష్టమైన న్యాయసమస్యలపై సలహాలు, సూచనలు చేస్తుంది. ఒకసారి కమిషన్ ఏర్పాటయిన తర్వాత ప్రభుత్వం లాకమిషన్ ఛైర్మన్; సభ్యులను నియమిస్తుంది. 22వ లాకమిషన్ కాలపరిమితి ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది. కొత్త ప్యానెల్‌ను సెప్టెంబరు ఒకటవ తేదీ లోపు ఏర్పాటుచేయాలని న్యాయమంత్రిత్వశాఖ భావిస్తోంది. గతంలో లాకమిషన్ ఏర్పాటుకోసం నోటిఫికేషన్లు సెప్టెంబరు 2015, ఫిబ్రవరి 2020లలో చేసారు. ప్రస్తుతం పనిచేస్తున్న సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను ఛైర్‌పర్సన్లు, సభ్యులుగా నియమించేందుకు కేంద్రానికి అధికారాలు కల్పిస్తూ ఈనోటిఫికేషన్ జారీ చేస్తారు. గతంలో రిటైర్ అయిన టాప్ కోర్టుల్లోని న్యాయమూర్తుల, హైకోర్టుల్లో పనిచేసిన మాజీ చీఫ్‌జస్టిస్‌లను నియమించేవారు. ఆగస్టు 31వ తేదీ 22వ లాకమిషన్ పదవీకాలం ముగిసిపోయింది. ఉమ్మడి పౌర స్మృతిపై లాకమిషన్ ఇచ్చిన కీలక నివేదికతోనే ఆలాకమిషన్ పదవీకాలం పూర్తయింది. అలాగే లాకమిషన్ ఏకకాలంలో ఎన్నికలపైనా నివేదిక రూపొందించింది. అయితే న్యాయమంత్రిత్వ శాఖకు అందించలేదు. ఛైర్‌పర్సన్ లేకుండా ఈ నివేదికను న్యాయశాఖకే కాదు ఏశాఖకయినా అప్పగించే వీలులేదు. రిటైర్డ్ జడ్జి రితురాజ్ అవస్థి 22వ లాకమిషన్‌కు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన్ను లోక్‌పాల్‌కు కొద్దినెలలక్రితమే నియమించారు. మాజీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్ ఇటీవలే వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై గత మార్చిలో నివేదిక అందచేసారు. గత ఏడాది 22వ లాకమిషన్ యుసిసిపై తాజా సంప్రదింపులు కూడా నిర్వహించింది. లోక్‌పాల్‌కు జస్టిస్ రితురాజ్ నియామకం అయ్యేనాటికి యుసిసిపై ముసాయిదా రూపకల్పనలో లాకమిషన్ ఉంది. ఈసారి ప్యానెల్‌కు పూర్తికాలపు ఛైర్‌పర్సన్, నలుగురు పూర్తికాలపు సభ్యులను సభ్య కార్యదర్శిని కూడా నియమిస్తారని తేలింది. న్యాయశాఖ కార్యదర్శి, లేజిస్లేటివ్ శాఖ కార్యదర్శులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. కమిషన్‌లో ఐదుగురికి మించి తాత్కాలిక సభ్యులు ఉండకూడదని ఉత్తర్వుల్లో ఉంది. వీరికి జీతభత్యాలకింద ఛైర్‌పర్సన్, లేదా పూర్తికాలపు సభ్యులకు 2.50లక్షలు నెలసరి వేతనం ఉంటుంది. సభ్యులకు అయితే 2.25 లక్షలవరకూ అనుమతి ఉంది. రిటైర్ అయిన వారు అయితే వారికి 2.5లక్షలకు మించి ఉండదు. లేదా 2.25 లక్షల వరకూ ఇచ్చే అవకాశం ఉంది.

# పుతిన్‌పై ఐసిజె వారంట్ అమలుకు మంగోలియాపై ఒత్తిడి



ఉలాన్‌బాతార్(మంగోలియా), సెప్టెంబరు 3: ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ యుద్ధనేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలపై అంతర్జాతీయ న్యాయస్థానం ఆయనపై వారంట్ జారీచేసిన సంగతి తెలిసిందే. అదే వారంట్ ఇపుడు పుతిన్ మంగోలియా పర్యటన సందర్భంగా అటు పుతిన్‌కు ఇటు మంగోలియాకు క్లిష్ట సమస్యలను తెచ్చిపెట్టింది. ఐసిజెలో మంగోలియా సభ్యదేశంగా ఉంది. 18 నెలలక్రితమే పుతిన్‌పై ఐసిజె వారంట్ జారీచేసింది. ఈ వారంట్ సందర్భంగానే ఉక్రెయిన్ ప్రకటన జారీచేసింది. తన దేశంలో పర్యటిస్తున్న పుతిన్‌ను వెంటనే హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించాలని ఒత్తిడి చేసింది. అలాగే యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా ఇపుడు మంగోలియా వైఖరిపైనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత పర్యటిస్తుండటంతోఐసిజె వారంట్‌ను అమలుచేయకపోవచ్చని చెపుతున్నారు. దశాబ్దాల పాటు కమ్యూనిస్టు మూలాలున్న సోవియట్‌యూనియన్‌తో సంబంధాల నుంచి 1990లో ప్రజాస్వామ్య యుత దేశంగా ఆవిర్భవించింది. తర్వాత అమెరికా, జపాన్ మరికొందరుకొత్త భాగస్వాములతో చేతులు కలిపింది. అయితే ఆర్థికంగా అటు రష్యా, ఇటు చైనాలపైనే ఎక్కువ ఆధారపడాల్సి వస్తోంది. రష్యా మంగోలియాకు ఇంధనం, విద్యుత్‌లను సరఫరాచేస్తోంది. ఇదిలా ఉంటే ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ యుద్ధ నేరాలకు పుతిన్ బాధ్యుడని చిన్నారుల కిడ్నాప్‌లు జరిగాయని, రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర మొత్తం పుతిన్ కనుసన్నల్లోనే జరిగిందని అభియోగాలు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి ఐసిజె ఏర్పాటుకు ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఒప్పందంపైసంతకాలుచేయాలి. అలా చేసిన దేశాల్లో మంగోలియా కూడా ఉంది.

అయితే మంగోలియా పరంగాచూస్తే రష్యాతో మంచి సంబంధాలు కొనసాగించాలని కోరుకుంటున్నది. కాగా పుతిన్‌కు మంగోలియా అధ్యక్షుడు ఖర్లేషుక్ ఉఖ్‌నా ఆధ్వర్యంలో పుతిన్‌కు ఆదేశంలో రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. గెంఘిస్ ఖాన్ విగ్రహం ముందు పుతిన్ రాజరిక గార్డులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేసేందుకు కొందరు నిరసనకారులు ప్రయత్నించినా వారిని పోలీసులు లాక్కెళ్లారు. ఉలాన్ బాటర్‌లో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఇరుదేశాలు ఒప్పందంచేసు కున్నాయి. మంగోలియాకు నిరంతరం ఏవియేషన్ ఇంధన సరఫరాకు కూడా డీల్ కుదిరింది. రెండు దేశాలమధ్య రైల్వేమార్గం ఏర్పాటుకు కూడా చర్చలుజరిగాయి. బ్రిక్స్‌దేశాల సదస్సుకు రావాలని మంగోలియా అధ్యక్షుడికి రష్యా పుతిన్ ఆహ్వానం పలికారు. అక్టోబరులో రష్యాలోని కజన్ నగరంలో ఈసదస్సు జరుగుతుంది. ఖుర్లే సుఖ్ తప్పకుండా హాజరవుతామని చెప్పినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ రియా నోవోస్తి ప్రకటించింది. ఇదిలా ఉంటే 50 మందికిపైగా రష్యన్లు సంతకం చేసిన ఒక బహిరంగ లేఖను విడుదలచేస్తూ మంగోలియా వెంటనే వ్లాది మిర్‌పుతిన్‌ను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అయితే ఐసిజెఓ వారంట్ అక్రమమని డిప్యూటి కార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ అన్నారు. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి పుతిన్ మంగోలియా లో పర్యటించారు. జపాన్ ఆర్మీపై మంగోలియా, రష్యాల సంయుక్త విజయం సాధించి 85 ఏళ్లు గడచిన సందర్భంగా ఆయన పర్యటన చేసారు.

# కెనడాలో విదేశీ విద్యార్థులకు జీవన కష్టాలు

## ఆఫ్‌క్యాంప్ ఉద్యోగాలపై 24 గంటల పరిమితి




టొరంటో, సెప్టెంబరు 3: ఉన్నతవిద్యకోసం కెనడా వెళ్లిన విదేశీ విద్యార్థులకు జస్టిన్‌ట్రూడో ప్రభుత్వం ఇబ్బందుల పాలుచేస్తోంది. ఇప్పటికే ఇమ్మిగ్రేషన్ విధానాలను మార్చగడంతోపాటు స్టడీ పర్మిట్లపై పరిమితి విధించాలని, శాశ్వత నివాస దరఖాస్తుల సంఖ్య కుదించాలని నిర్ణయించడం వల్ల ఎంతోమంది విదేశీ విద్యార్థులను కష్టాల్లోకి నెట్టిన కెనడా ప్రభుత్వం తాజాగా ఆఫ్ క్యాంపస్ జాబ్స్‌పైనా పరిమితి విధించింది. ఇకపై విదేశీ విద్యార్థులు తమ జీవన ఖర్చుల కోసం క్యాంపస్ వెలుపల వారానికి 24 గంటలకు మించి పని చేయకూడదన్న నిబంధన తెచ్చింది. ఈనెలనుంచి ఈ నిబంధనను అమలు చేస్తోంది. దీనితో లక్షలమంది విదేశీ విద్యార్థులు ప్రత్యేకించి ఎక్కువమంది భారతీయ విద్యార్థులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తనున్నాయి. వాస్తవానికి గతంలో కెనడాలో విదేశీ విద్యార్థులు వారానికి 20 గంటలు మాత్రమే క్యాంపస్ వెలుపల పనులుచేసుకునేందుకు వీలుండేది. కానీ కొవిడ్ సంక్షోభ సమయంలో అక్కడ కార్మికులకు కొరత ఏర్పడటంతో ఈ నిబంధనను తాత్కాలికంగా రద్దు చేసారు. ఈ వెసులుబాటుగడువు ఈ ఏడాది ఏప్రిల్ 30తో ముగియడంతో ఇపుడు కొత్త నిబంధన మళ్లీ అమలుకు వచ్చింది.



## కాంగోలో మకాలా సెంట్రల్ జైలు నుంచి ఖైదీలు తప్పించుకునే యత్నం

## తొక్కిసలాటలో 129 మంది మృత్యువాత

కిన్షాసా, సెప్టెంబరు 3: డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు అక్కడి ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. రాజధాని కిన్షాసాలోని మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో జైలును బద్దలుకొట్టే యత్నం చేశారు. అప్రమత్తమైన గార్డులు రంగంలోకి దిగి ఖైదీలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీనికి తోడు జైలు కిచెన్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 24 మంది మంటల్లో సజీవ దహనం అయినట్లు ఇంటీరియర్ మంత్రి షబాని లుకో వెల్లడించారు. మరో 59 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఘటన కాంగో వ్యాప్తంగా సంచలనంగా మారింది.

# బెంగాల్ అసెంబ్లీలో హత్యాచార నిరోధక బిల్లు ఏకగ్రీవ ఆమోదం



## బిల్లు చరిత్రాత్మకమన్న సిఎం మమత

కోల్‌కతా, సెప్టెంబర్ 3: పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. ‘అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు’ పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. సిబిఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపి, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీ వలె నేను ప్రధాని, హోం మంత్రిపై నినాదాలు చేసే ఎలా ఉంటుంది? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి అని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఈ బిల్లును హడావుడిగా తీసుకురావడాన్ని ప్రశ్నించిన బిజెపి కొన్ని సవరణలు సూచించింది. అయితే వాటికి ఆమోదం లభించలేదు. దానిపై బిజెపి నిరసన వ్యక్తం చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. అలాగే మమతా తన ప్రసంగంలో మోడీ, అమిత్ షా పేర్లను ప్రస్తావించడంపైనా అభ్యంతరం వ్యక్తమైంది. ఇదిలా ఉంటే కోల్‌కతాలోని ఆర్‌జికర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దర్యాప్తులో సిబిఐ వేగం పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను అరెస్టు చేసింది. ఆసుపత్రి ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలకు సంబంధించి ఆయన్ను అదుపు లోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ కేసులో పౌర వాలంటీర్ సంజయ్‌రాయ్‌ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# తోడేళ్లు కనిపిస్తే కాల్చివేత..

## ఆదేశాలు జారీ చేసిన యోగి సర్కార్!



లక్నో, సెప్టెంబరు 3: ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వాటిని పట్టుకోవడం కోసం అధికారులు ‘ఆపరేషన్ భేడియా’ చేపట్టినా దాడుల మాత్రం ఆగడం లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కనిపిస్తే కాల్చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ అధికారులు ఆపరేషన్ భేడియాలో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని పట్టుకున్నారు. మిగతా రెండింటిని బంధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నా అవి మాత్రం చిక్కడం లేదు. మరోవైపు తోడేళ్ల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఓ అయిదేళ్ల పాపను గాయపరిచింది. ఇప్పటివరకు తోడేళ్ల దాడుల్లో 10 మంది మరణించగా దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో తొమ్మిది మంది చిన్నారులేకావడం గమనార్హం.

## సముద్రంలో కూలిన హెలికాప్టర్: ముగ్గురు సిబ్బంది గల్లంతు



ముంబయి, సెప్టెంబరు 3: భారత తీర గస్తీ దళానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అత్యవసర ఆపరేషన్‌కు వెళుతుండగా అరేబియా సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవుతూ కూలిపోయింది. ఈ ఘటనలో సిబ్బంది ఒకరిని కోస్ట్‌గార్డ్ సిబ్బంది రక్షించగా మరో ముగ్గురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. పోర్‌బందర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఒకరికి తీవ్ర గాయమైంది. దీంతో ఆ ట్యాంకర్ మాస్టర్ నుంచి తీర గస్తీ దళానికి అత్యవసర సందేశం అందింది. గాయపడిన ఆ సిబ్బందిని తరలించేందుకు కోస్ట్‌గార్డ్‌కు చెందిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ బయల్దేరింది. మార్గమధ్యలో సమస్య తలెత్తి సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటన సమయంలో అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు. అప్రమత్తమైన కోస్ట్‌గార్డు దళాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ శకలాన్ని గుర్తించి అందులో ఒకరిని కాపాడారు. మరో ముగ్గురు గల్లంతవగా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాలుగు నౌకలు, రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సహాయక చర్యలు కొనసాగు తున్నట్లు కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఇటీవల గుజరాత్ వర్షాల సమయంలో 67మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## బ్రూనే సుల్తాన్ హెయిర్‌కట్‌కు రూ.26 లక్షలు ఖర్చు



బందర్‌శేరిబెగవాన్(బ్రూనే), సెప్టెంబరు 3: ప్రపంచంలోనే అత్యంత సంపన్న రాజుగా కొనసాగుతున్న బ్రూనేసుల్తాన్ హసనల్ బోల్కియా విలాసపురుషుడు కూడా. ఒక్కసారి జుట్టు ట్రిమ్ చేయించుకోడానికి 26 లక్షలరూపాయలు వెచ్చించారంటే మంచినీటిప్రాయంగా ఆయన ఖర్చు చేస్తారన్న పేరుంది. ప్రపంచంలో క్వీన్ ఎలిజబెత్-2 తర్వాత అత్యధిక కాలం పదవిలో ఉన్న పాలకుడిగా హసనల్‌పేరిట రికార్డు ఉంది. ఈ సుల్తాన్ పూర్తిగా పాశ్చాత్యశైలి విలాసజీవితం గడుపుతారు. ఆయన సంపద విలువ 40 బిలియన్ డాలర్లకు పైమాటే. చమురు, గ్యాస్ నుంచి వచ్చే రాబడులే వారి సంపద. 1946లో రాజకుటుంబంలో జన్మించిన సుల్తాన్ విద్యాభ్యాసం విదేశాల్లో జరిగింది. 19 ఏళ్ల వయసులోనే తన కజిన్ పెంగ్రియన్ అనక సలేహ్‌ను వివాహం చేసుకున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లి. బ్రిటన్‌లోని రాయల్‌మిలిటరీ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్నారు. తండ్రిపదవినుంచి దిగిపోవడంతో 1968లో రాజుగా పాలనపగ్గాలు చేపట్టారు. బ్రూనైరాజు హెయిర్‌కట్‌కోసం ఏకంగా తన ప్రైవేటు జట్‌లో ఏడువేల మైళ్లప్రయాణించి లండన్‌లోని దిడోర్ చెస్టర్ హోటల్‌లోని మేఫెయిర్‌లో ఉన్న బార్బర్ వద్దకువెళతాడు. అక్కడ సుమారు 20 వేల డాలర్లను అంటే 16.5 లక్షలను హెయిర్‌కట్‌కు వెచ్చించేవారని కథనాలు వెలువడ్డాయి, పెయింటింగ్స్ అంటే మహా పిచ్చి. పారిస్‌లో పియర్రీ అగస్టే రినోయిర్ వేసిన చిత్రాన్ని ఏకంగా 70 మిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేసారు.



# విజయవాడలో విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో ఇపిడిసిఎల్ ఉద్యోగులు

## -సిఎండి పృథ్వీతేజ్ సారథ్యంలో ఉద్యోగులు, సిబ్బంది

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త భారీ వర్షాలు వరదల ప్రభావంతో ముంపునకు గురైన ఏపీ విజయవాడ పరిసర జిల్లాలైన కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, జిల్లాల పరిధిలో అస్తవ్యస్తమైన విద్యుత్తు వ్యవస్థను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాల మేరకు ఏపీఈపీడీసీఎల్ సిఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తన సిబ్బందితో పాటు విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామాగ్రి తో సోమవారం ఉదయం విజయవాడచేరుకున్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దేందుకు ఈపీడీసీఎల్ నుంచి తనతో పాటు తరలివచ్చిన 600మంది ఉద్యోగులు చీఫ్ ఇంజనీర్ నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ వరకు కూలీలు 64బృందాలుగా ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రతిపదికన చేపట్టారు. ఏపీఈపీడీసీఎల్ కు సహకరించేందుకు సోమవారం విజయవాడ వెళ్లిన సిఎండీ పృథ్వీతేజ్ ముందుగా తూర్పు తడితర ప్రాంతాల్లోని సిబ ఎందితో సమీక్షలు సర్వేలు నిర్వహించి హరిశ్చంద్రపురం పుట్టపక్కల ప్రాంతాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి నాటు పడవల సాయంతో అక్కడికక్కడే సరఫరా పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. తెనాలి డివిజన్‌లోని కొల్లూరు సెక్షన్‌లో రాత్రిపూట పర్యటించి వరదల కారణంగా ఏపురులంక, జువ్వలపాలెం, సబ్‌స్టేషన్ల పరిధిలో ని ముంపునకు గురైనప్రాంతాలను గుర్తించి విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. ఏపీఈపీడీసీఎల్ నుంచి వచ్చిన ఉద్యోగులు భవానీపురం హౌసింగ్ బోర్డు ఐరన్ యార్డ్, వాంబేకాలనీ ఫీడర్ హైవే ఫీడర్లు, పాల ప్రాజెక్టులు సింగనగర్ వాంబే కాలనీ, కలరా హాస్పిటల్ సుగ్గన లంక, టీచర్స్ కాలనీ మచిలీపట్నం ముత్యాలంపాడు, కజేలా కె కె నగర్ లలిత నగర్, సితార ఊర్మిళ నగర్, ఇబ్రహీంపట్నం, నందిగామ, రామలింగేశ్వరనగర్, ప్రజాశక్తినగర్ పుట్టా రోడ్డు, రామాలయం హెడ్ వర్క్స్ లోటస్, భట్టిప్రోలు, కాలానగర్, గొల్లపూడి దత్తరోడ్డు రాయనపాడు, సూర్యపాలెం, విద్యాధరపురం, ఎపురు లంక సుగ్గన లంక, తెనాలి, తోటవల్లూరు ఉయ్యూరు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. సంబంధిత పనులను ఈపీడీసీఎల్ సీఎండీ పరుయవేక్షిస్తూ ఉద్యోగులకు సిబ్బందికి తగిన విధంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.యుద్ధప్రాతిపదిక పనులు జరిగేలా సహాయ సహకారాలు అందిస్తున్నారు.



# వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు అందిస్తున్నాం

## - మంత్రి కొలుసుపార్థసారధి

విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. బ్యారేజీని నిర్మించిన తర్వాత ఇంత భారీ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి.విజయవాడ నగరం లోని అనేక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి.నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో సమాచారశాఖ మంత్రి కొలసు పార్థసారధి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.ఎవరూ వెళ్లలేని ప్రాంతాలకు సైతం ముఖ్యమంత్రి వెళ్లి స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు భరోసా కల్పించారు.7,20,000కు పైగా ఆహార ప్యాకెట్లను నేరుగా బాధితులకు అందచేశారు. ప్రతి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్నం లంచ్,రాత్రి డిన్నర్‌కు అవసరమైన ఆహార పదార్ధాలను వివిధ మార్గాల ద్వారా ముంపు బాధితులకు అందచేశారు.వరద నీటి ప్రాంతంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.అదనపు ట్యాంకర్లు, ట్రాక్టర్ల ద్వారా సురక్షిత మైన మంచినీటిని అందచేస్తున్నామన్నారు. 40 వరకు డ్రోన్ల సహాయంతో మారుమూల వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఆహార పదార్ధాలను అందిస్తున్నామని, 55 టన్నుల ఆహార పదార్ధాలను హెలికాఫ్టర్ల ద్వారా అందచేశామన్నా రు. ఇళ్ళ మట్టూ వరద నీరు చేరి ఉండటంతో జ్వరాలు వంటి వాటి బారినపడ్డ బాధితులకు డ్రోన్ ద్వారా మందులు కూడ అందిస్తున్నామని, 70 పునరావాస కేంద్రాల ద్వారా దాదాపు 15 వేల మందికి పునరావాసం కల్పించి వారందరికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడ ఏర్పాటు చేసామన్నారు.

# తిరుమల సమాచారం

## 'లడ్డూ' కొరత ఉండదు!

### - తిరుపతి స్థానిక ఆలయాల్లోనూ భక్తులకు అందుబాటులో లడ్డూప్రసాదం

తిరుమల,సెప్టెంబర్ 03 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు పవిత్రంగా స్వీకరించే, తీసుకెళ్ళే "లడ్డూ"ప్రసాదాలు కొరత ఉండకుండా తిరుమల తిరుపతిదేవస్థానం చర్యలు తీసుకుంది. కొండపై లడ్డూదరశలను పూర్తిగా కట్టడిచేయడంలో భాగంగా తిరుమలేశుని దర్శనం చేసుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతోబాటు అదనంగా ఆరునుండి 10వరకు లడ్డూలు అందుకునే వెసలుబాటు ఉంది. అయితే ఇటీవల కొందరు వివిధపలు లడ్డూలను తమతమ స్వప్రయోజనాలకు, శుభకార్యాలు జరిగినపుడు పెద్ద మొత్తంలో పంచిపెడుతున్నారని టిటిడికి ఫిర్యాదు అందింది. దీని ప్రభావంతో గోవిందుని దర్శనం చేసుకున్న నిజమైన భక్తులకు లడ్డూలు కొరత లేకుండా చూడాలని టిటిడి ఇ.జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భావించారు. దీనిపై పూర్తిస్థాయిలో కసరత్తుచేశారు. వివరకు తిరుమలతోబాటు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాల్లో కూడా తిరుమల లడ్డూప్రసాదం విక్రయించాలని నిర్ణయించారు. ఈ విధానం మంగళవారం నుండే ప్రారంభించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో రోజుకు 2వేల లడ్డూలు, తిరుచానూరు పద్మావతీఅమ్మవారి ఆలయంలో 2వేల లడ్డూలు, శ్రీనివాసమంగాపురం ఆలయంలో వెయ్యిలడ్డూలు, అన్నదాయ గుంటలో500 లడ్డూలు, నారాయణవనంలో 500 లడ్డూలు ఇలా నిర్దేశిత స్థానిక టిటిడి ఆలయాల్లో భక్తులకు 50రూపాయలకు ఒక లడ్డూ విక్రయించేలా ఆదేశాలిచ్చారు. ఒక్కోభక్తునికి స్థానిక ఆలయాల్లో 5లడ్డూలు విక్రయిస్తారు. తొలిరోజే లడ్డూలకు భక్తుల నుండి అనూహ్యస్పందన కనిపించింది. స్థానిక ఆలయాల్లో భక్తుల రద్దీని బట్టి వారంతంలో ఈ లడ్డూల సంఖ్యను కూడా పెంచనున్నారు. అయితే స్థానిక ఆలయాల్లో లడ్డూలు పక్కదారిపట్టకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు. అంతేగాక లడ్డూలు విక్రయించే కౌంటర్ల వద్ద సమయం, ఎన్ని లడ్డూలు అందుబాటులో ఉన్నాయనే సమాచారం తెలిసేలా చూస్తే బావుంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. తిరుమల వెంకన్న లడ్డూకు ఉన్న ప్రాశస్త్యం, పవిత్రతను భక్తులు గుర్తించడంతో టిటిడి కూడా అదేశగా అడుగులేసింది. స్థానిక ఆలయాల్లో విక్రయాలు మొదలుపెట్టిన టిటిడి దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాల్లోనూ మరిన్ని లడ్డూలు అందుబాటులో ఉంచి భక్తులకు విక్రయించేందుకు సిద్ధమవుతోంది. దీనివల్ల దళారీ వ్యవస్థకు చెక్‌పెట్టవచ్చని టిటిడి ఆలోచన. ఇప్పటికే తిరుమలలో భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే "లడ్డూ"పై ఆంక్షలు దుమారం! అనే శీర్షికన "వార్త" ప్రత్యేక కథనం వెలువడించింది. దీనిపై టిటిడి అధికారులు స్పందించారు. సామాన్యభక్తులకు, స్వామివారిని దర్శనం చేసుకున్న భక్తులు లడ్డూల కొరత రానివ్వబోమని, కోరినన్ని లడ్డూలు విక్రయిస్తామని వెల్లడించారు. పూర్తిగా ఆలోచనలు చేసికట్టడిలా టిటిడి అధికారులు ముందుచూపుతో వ్యవహరించడం అభినందనలు అందుకునేలా మారింది.

# వరద ముంపు ప్రాంతాల్లో కమిషనర్లకు పారిశుధ్య పనుల పర్యవేక్షణ : మంత్రి నారాయణ

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త వరద ముంపు ప్రాంతాల్లో 123 మున్సి పాలిటీల కమిషనర్లకు పారిశుధ్య పనుల పర్య వేక్షణ బాధ్యతలను అప్పగించామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని నూతన భవనంలో మంగళ వారం సాయంత్రం ఆయన సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరు మున్సిపాలిటీల నుండి వచ్చిన 63 మందిని పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకాధి కారులు నియమించారు. ఇతర మున్సిపాలిటీల నుండి సుమారు 4 వేల మంది పారిశుధ్య కార్మికులను విజయవాడకు రప్పించనున్నా మన్నా రు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీరు తగ్గిన తర్వాత చేపట్టాల్సిన పారిశుధ్య పనుల గురించి అధికారులకు వివరించారు. వరద ముంపు ప్రాంతాల్లో సురక్షితంగా బాధితులను బయటకు తరలించారని, దాదాపు బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేసామని, కేవలం మంగళవారం ఒక్క రోజే 8.5 లక్షల ఫుడ్ ప్యాకెట్లు,టిఫిన్ కోసం మరో 8.5 లక్షల అన్నం ప్యాకెట్లు పంపిణీ చేసారని, 5 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారన్నారు. నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెడతామని, ముంపు ప్రాంతాల్లో పారిశుధ్యం సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు 10 వేల మంది కార్మికులనుపనసమన్నారు. 123 మున్సిపాలిటీల కమిషనర్లకు పారిశుధ్య పనుల పర్యవేక్షణ పనులు అప్పగించామన్నారు. ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారని,వరద నీరు తగ్గగానే ఫైర్ డిపార్ట్మెంట్‌తో కలిసి ట్యాంకర్లతో రోడ్లు శుభ్రం చేయాలని,బ్లీచింగ్,ఫాగింగ్ పనులు వెంటనే చేపట్టాలని, వైద్యారోగ్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి గంథం చంద్రుడు,మున్సిపల్ శాఖ డైరెక్టర్ హరినారాయణన్,టిడ్కో ఎండీ సాయికాంత్ వర్మ,వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర,వివిధ మున్సిపల్ ఉన్నతాధికారులు,టౌన్ ప్లానింగ్ ,ఇంజనీరింగ్ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి అష్టదళపాదపద్మారాధనసేవలో తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి



తిరుమల,సెప్టెంబర్ 03ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు,తమిళనాడురాష్ట్రాల్లోని ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నట్లు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తెలిపారు. భగవంతుని కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలన్నారు. మంగళవారం ఉదయం తిరుమలేశుని అష్టదళపాదపద్మారాధనసేవలో పళనిస్వామి పాల్గొన్నారు. ఉదయం ఆలయం వద్దకు వచ్చిన ఆయనకు టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లుచేశారు. స్వామివారిసేవలో పాల్గొన్నారు. ఆనందనిలయుడ్ని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తమిళనాడు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# ఏటిఎంలో నగదు దోపిడి నిందితులు అరెస్టు రూ. 5,38,000ల నగదు రికవరీ

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ఏటిఎం నుండి నగదు దోపిడి నిందితులు అరెస్టు చేసి రూ. 5,38,000ల నగదును, కారు, రిఫ్రిజిరేటర్, రెండు మొబైల్ ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 30వ తేది రాత్రి చంద్రగిరిలోని కోసూరి కాంప్లెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటిఎం నందు దొంగలించబడిన నగదుకు సంబంధించిన కేసులోని ముద్దాయిల కోసం తీవ్రంగా గాలిస్తుండగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పాలవారిపల్లె గ్రామం, గాదంకి టోల్ గేట్ సమీపంలో వున్న రాధే హోటల్ ముందు చంద్రగిరి, సిసిఎస్ తిరుపతి డిఎస్పిల పర్యవేక్షణలో చంద్రగిరి సిఐ తన సిబ్బందితో కొంగర సురేష్ బాబు, చద్దర మనోజ్ కుమార్ ను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 5,38,000ల నగదు, కారు, రిఫ్రిజిరేటర్, రెండు మొబైల్ ఫోన్లు, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. కాగా బుదల మనోజ్ కుమార్ అనే ముద్దాయి వారిలో ఉన్నట్లు తెలిపారు. వీరు ఏటిఎం క్యాసెట్‌ను ఇప్పటి వరకు దోచేసిన నగదు గురించి విచారించగా తాను తన సొంత విలాసాలకు, వ్యసనాలకు, ఆన్లైన్ పందేములకు వినియోగించినట్లుగా చెప్పారు. ఈ కేసు చేదనలో విశేష ప్రతిభ చూపిన డిఎస్పిలు నరసింగప్ప చంద్రగిరి, రమణ కుమార్ సిసిఎస్ తిరుపతి, చంద్రగిరి సిఐ రామయ్య, శేషగిరి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు చంద్రగిరి సుబ్బరాయుడు అభినందించారు.

# బుడమేరుకు మూడుచోట్ల గండ్లు

## లైనింగ్ పనులు కూడా చేయని గత ప్రభుత్వం :వరద పరిస్థితిపై మంత్రి నిమ్మల



విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి: బుడమేరు ఆక్రమణలపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు ఆక్రమణలను పట్టించుకోక పోవడం వలనే వరద ముంచెత్తిందన్నారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలను పక్కన పెట్టాలని విపక్షాలకు సూచించారు. మంత్రి నిమ్మల,బుడమేరుకు మూడు చోట్ల గండ్లు పడ్డాయని, మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం బుడమేరు లైనింగ్ పనులు కూడ చేయలేదని ఆయన మండిపడ్డారు. కృష్ణానది చరిత్రలో 11 లక్షల 82 వేల క్యూసెక్కుల నీరు ఎప్పుడూ రాలేదు. వరదల నుండి బాధితులను కాపాడటంలో అనుభవజ్ఞులు, క్రైసిస్ మేనేజ్‌మెంట్ తెలిసిన చంద్రబాబు ఎక్స్‌పీరియన్స్ ఉప యోగ పడు తోంది. కలెక్టరేట్ లో రాజ కీయాలు మాట్లాడ కూడదని తెలిసి నా ఈ మాట్లాడ్డ తప్పలేదు. బుడ మేరు మూడు చోట్ల గండ్లు పడటం గత ప్రభుత్వ పాలనా వైఫల్యమే. ఎవరూ లైనింగ్,లైనింగ్ పనులు చేయలేదు. 27వేల క్యూసెక్కుల నీరు రావడంతో తెగింది. బుడమేరు వద్దకు రోడ్ ప్లాన్ చేసుకొని బ్రీచ్ ఫిల్లింగ్ చేసే ప్రయత్నం చేస్తున్నాం.కరకట్ట వద్ద లీకేజీని కష్టపడి 75 శాతం అరికట్టగలిగాం. 68వ గేట్ కౌంటర్ వెయిట్ పునరుద్ధరణకు కన్నయ్య నాయుడును తీసుకొస్తున్నాం. ఎవరూ భయపడొద్దు. గేట్ మూసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవు. రెండు మూడు నెల్లో కురవాల్సిన వర్షం కొన్ని గంటల్లో కురిసింది. స్పెషల్ ఆఫీసర్లు,ఐఏఎస్ అధికారులు,మంత్రులు అందరూ పనిచేస్తున్నారు. ఎక్కడికైనా ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ ఆరోపణలు చేస్తోంది. రెండు రోజుల్లో యథాస్థితికి తీసుకొస్తాం. రాజధానిపై జగన్ విషం చిమ్మారు. ఇప్పుడు సహించలేక విమర్శలు చేస్తున్నారు. వరదలకు కుంగిపోయే పరిస్థితి,ముంపుకు గురయ్యే పరిస్థితి రాజధానికి లేదు. లక్షలాది మంది వరద బాధితులు హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం వల్ల సమస్యలు వచ్చాయి. హెల్ప్ లైన్ నెంబర్ల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ఆయన

# మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో కొనసాగుతున్న సహాయక చర్యలు



విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.విజయవాడ కలెక్టరేట్‌లో మకాం చేసి లోకేష్ వరద ముంపు ప్రాంతాల్లో సహాయకచర్యలను పర్యవేక్షిస్తున్నారు.నగరంలో వరద సహాయ చర్యల్లో భాగంగా మెరుగైన సేవల కోసం ప్రతి వార్డుకు ఒక శాసనసభ్యుని బాధ్యతలు అప్పగిస్తున్నారు.ఇప్పటికే వార్డుల వారీగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఆయన ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఆదేశాలను ఇస్తున్నారు.ఈ సందర్భంలోనే వరద బాధితుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాతల నుండి విరాళాలు మంత్రి లోకేష్‌కు అందుతున్నాయి.దాతలు తక్షణం డబ్బు మంజూరయ్యే రీతిలో చెక్కులను మంత్రి నారాలోకేష్‌కు అందచేస్తున్నారు.మంగళగిరి నియోజక వర్గంకు చెందినటక్కెళ్ళం రాజశేఖర్ రెడ్డి రూ.10 లక్షలు,కొమ్మారెడ్డి కిరణ్‌రూ.10 లక్షల విరాళం,వీరితో పాటు ఏవి రమణారెడ్డి రూ.7లక్షలు,ఒంగోలుకు చెందిన మేదరమెట్ల సుబ్బయ్య రూ.లక్ష,ఆలూరు కొండలరావ్ రూ.50వేలు,ఆలూరి సూర్యలక్ష్మి రూ.50వేల చొప్పున అందచేశారు.లోకేష్ పర్యవేక్షణలోనే వాంబే కాలనీ,అజిత్‌సింగ్‌నగర్,జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ,న్యూ రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం నుండి హెలికాప్టర్ల ద్వారా 42వేల కిలోల ఆహారం,వాటర్ బాటిళ్ళు,పండ్లు జారవేసారు. వరద సహాయ చర్యలపై మంత్రులు పయ్యావుల కేశవ్,కొండపల్లి శ్రీనివాస్,ఎంపీ కేశినేని చిన్ని,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌లతో లోకేష్ సమన్వయం చేస్తున్నారు.

## రేపు జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదు: అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విజయవాడ సెప్టెంబరు 3 ప్రభాత వార్త ప్రతినిధి: కృష్ణా నది వరదల విపత్తు నేపథ్యంలో బుధవారం నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కృష్ణానది వరదల కారణంగా ఎన్టీఆర్ కృష్ణా గుంటూరు జిల్లాల్లో అపార నష్టం జరిగిందన్నారు. దీంతో యావత్తాంధ్రప్రదేశ్ తీవ్ర విషాదంలో కూరుకుపోయింది న్నారు. ఇటువంటి దుఃఖసమయం లో జన్మదిన వేడుకలు జరుపు కోవడం సబబుకాదని, అందుకే రేపటి వేడుకలకు దూరంగా ఉంటున్నానని స్పీకర్ తెలియ జేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తనను కలవొద్దని కోరారు. తీవ్ర దుఃఖంలో ఉన్న వరద బాధితులకు సాయం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ ప్రకటనలో కోరారు.

# 6న మొగలిచెర్ల దత్తాత్రేయ బృందావనార్చన సేవ

తిరుపతి,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి: నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలంలోని మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో ఈనెల 6వతేదీ శుక్రవారం "బృందావనార్చనసేవ"జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. మందిరంలో ఉదయం 9.30గంటలకు ఈ సేవ ప్రారంభమవుతుంది. స్వామివారి సేవలో పాల్గొనదలిచిన భక్తులు నేరుగా శుక్రవారం ఉదయం 8గంటలకు మొగలిచెర్లలోని మందిరంవద్దగాని, 9908973699నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు. స్వామివారి బృందావనార్చనసేవలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. శనివారం సాయంత్రం స్వామివారి పల్లకీసేవ, భజనలు జరుగుతాయన్నారు.

# శ్రీవారి అర్చన సేవలో న్యాయమూర్తి శ్రీనివాస్



తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలేశుని అర్చనసేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కుటుంబం పాల్గొన్నారు. స్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం వేకువ జామున అర్చనసేవలో, ఉద యం అష్టదళపాదపద్మా రాధ నసేవలో ఆయన పాల్గొన్నారు. శ్రీవారిఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# శ్రీవారిదర్శనంతో సంతోషం : ప్రముఖులు



తిరుమల,సెప్టెంబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు లందుకున్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమలేశుని ఎంఎల్ఏ కొంగొండ్రామకృష్ణ,శ్రీసిటీ ఎండి రవీంద్రసన్నారెడ్డి కుటుంబంతో కలసి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# భర్తను హత్యచేసిన కేసులో భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష

రేణిగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: రేణిగుంట బుగ్గ వీధిలో 2022 జనవరి 20వ తేదీ జరిగిన హత్య కేసులో ముద్దాయి వసుంధర(40)కు తిరుపతి 4వ అదనపు జిల్లా కోర్టు జడ్జి అర్చన నేరం రుజువు కావడంతో యావ జ్జీవ కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం సంచలన తీర్పు ఇచ్చారు. వివరాలు ఇలా ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన రవిచంద్ర సూరి(53)ఆయన భార్య వసుంధర, మానసిక వికలాంగుడైన 20 సంవత్సరాల కుమారునితో రేణిగుంట బుగ్గ వీధిలో నివాసం ఉంటున్నారు. తన భర్త రవి చంద్ర సూరి కొడుకును, కుటుంబ బాగోగులను పట్టించుకోకుండా చెడ్డ స్త్రీలతోఅక్రమ సంబంధాలు పెట్టుకుని భార్య, బిడ్డలను మానసికంగా వేధిస్తున్నాడని భార్య వసుంధర భర్తను వెనుక వైపు నుంచి మెడపై పిడిచి హతమార్చి భర్త తలను మొండెం నుంచి వేరు చేసి ప్లాస్టిక్ కవర్‌లో పెట్టుకుని నేరుగా రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. అప్పట్లో సెంట్రల్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ మునస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తుది విచారణ పూర్తయి నేరం నిరూపణ అవడంతో నిందితు రాలు భావ్యం వసుంధరకు న్యాయస్థానం యావ జ్జీవ కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించింది. నేర నిరూపణ కోసం కృషి చేసిన దర్యాప్తు అధికారి రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర్, రేణిగుంట అర్బన్ సిఐ శరత్‌చంద్ర, సుబ్బరాయుడు అభినందించారు.

# 5 నుంచి 22వ తేదీ వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) స్పోర్ట్స్ విలేజ్‌లో మంగళవారం రెండు జట్ల ఆటగాళ్ళు ప్రాక్టీస్ చేశారు. దేశీయ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్‌టోర్నమెంట్ గురువారం నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే., మంగళవారం ఉదయం ఇండియా-సి టీం సభ్యులు రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్, ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుతార్, గౌరవ్ యాదవ్‌తోపాటు ఇండియా-డి టీమ్ సభ్యులు శ్రేయాస్ అయ్యర్, అథర్వ తైడే, యశ్ దూబే, దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషన్, రికీ భుయ్, సారాంశ్‌జైన్, అక్షర్‌పటేల్, అర్.కుల్దీప్‌సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేశ్‌పాండే, ఆకాష్ సేన్‌గుప్తా, సౌరభ్‌కుమార్ తదితర ఆటగాళ్ల ప్రాక్టీసుచేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన అనంతపురం శివారులో ఉన్న ఆర్డిటి స్టేడియంలను దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీ నిర్వహణకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. క్రికెట్



నిర్వాహకులతో చర్చిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

పోటీలు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు సర్వసన్నద్ధులు ఒడ్డుతున్నారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ముఖ్యులు, తదితర అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్‌ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ) క్రీమెన్ కమిటీ మెంబర్, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్ వెల్లడించారు. మంగళవారం ఆయన స్టేడియం, మట్టు పక్కల చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రోజువారి పాసులు ఉన్న వారికి మాత్రమే స్టేడియంలోకి అనుమతి ఉంటుంది. ఈ నెల 5వ తేది నిర్వహించనున్న టోర్నమెంట్‌కు రోజుకు 4వేల పాసులు జారీ చేశామన్నారు. మ్యాచ్ రోజు ఉదయం 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు మాత్రమే పాస్‌లు ఉన్న వారికి మాత్రమే స్టేడియంలోకి అనుమతి ఉంటుంది. మ్యాచ్ సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దులీప్ ట్రోఫీ క్రికెట్‌టోర్నమెంట్ స్టార్ స్పోర్ట్స్ లో ప్రత్యక్ష ప్రసారం ఉండనుంది. ఆయన వెంట దులీప్ ట్రోఫీ ఆర్గనైజింగ్‌కమిటీ కార్యదర్శి కెఎస్.పాబుద్దీన్, ఏడిసిసి అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# 7 నుండి వినాయక చవితి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 7వ తేదీనుండి 9వ తేదీ వరకు వినాయక చవితి పండుగను వేదోక్తంగా నిర్వహించనున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలను దుర్గమ్మ ఆలయం ఉపాలయం శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయంలోని శ్రీ వినాయక స్వామివార్లకు, పాతరాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి వార్ల వద్ద మృత్తికా మూర్తులను ఏర్పాట్లు చేసి అక్కడ ఉత్స వాలు నిర్వహిస్తామన్నారు. త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా నిర్వహించడానికి వైదిక కమిటీ సూచనలు చేసిన మేరకు నిర్వహిస్తామన్నారు.

**- ఉత్సవ వివరాలు:** 7వ తేదీన శ్రీ శివకామ సుందరి సమేత నటరాజ స్వామివార్ల ఆలయంలోని గణేశునికి, చిన్న రాజగోపురం వద్ద వున్న శ్రీ మహా గణపతి స్వామివార్ల మందిరం వద్ద ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, విశేషపత్రిపూజ, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం జరుగుతాయనా న్నరు. 8వ తేదీ ఉదయం 8గంటల కు శ్రీ గణపతి హోమం, సాయంత్రం 4గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు మృత్తికా గణపతి వార్ల నిమజ్జనం తో ఉత్స వాలను ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ గణపతి, దుర్గమ్మవార్ల అనుగ్రహం పొందాలన్నారు.

**- వరదబాధితులకు ఆహారపొట్లాల పంపిణీ:** విజయవాడలోని వరదబాధితులకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున మంగళవారం ఆహారం పొట్లాలు, వాటర్‌ప్యాకెట్లను అందించారు.

సింహాచలం దేవస్థానం నుండి వచ్చిన 21వేల పులిహోర పొట్లాలు, 42వేల వాటర్ ప్యాకెట్లను, ద్వారకా తిరుమల దేవస్థానం నుండి 10వేల పులిహోర, 10వేల వాటర్‌ప్యాకెట్లు, మోపిదేవి దేవస్థానం నుండి

6వేల పులిహోర పొట్లాలు, 10వేల వాటర్‌పాకెట్లు తో పాటు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం నుండి 25వేల పులిహోర పొట్లాలు, 15వేల వాటర్‌ప్యాకెట్లను వితరణ చేశారు.



రైల్వే సహాయ మంత్రి సోమన్నకు స్వాగతం పలుకుతున్న ఎంజిఎం నీరజ్ అగర్వాల్, డిఆర్ఎం విజయ్‌కుమార్

# ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

## - గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రైల్వే సహాయ మంత్రి సోమన్న

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** రైల్వే ప్రయాణికుల, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనకై కృషి చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న అన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాయచూరు, యాద్గిర్ రైల్వే స్టేషన్ లలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, డిఆర్ఎం విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సిఎంఇ సి.మధుసూధన్ రావులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రాయచూరు, యాద్గిర్ స్టేషన్లను, రైల్ బోగీ కార్ఖానాను సందర్శించి బోగీల ఉత్పత్తిని, నిర్దేశిత లక్ష్యాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ప్రయాణికులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా సమస్యలను తగు మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జోన్, డివిజన్లకు చెందిన ఆయా కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ అధికారి మురళీధర ఆయా విభాగాలకు చెందిన డిపో ఇన్‌చార్జ్‌లు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే గరీబ్ రథ్‌కు ఎల్‌హెచ్‌బి బోగీలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా సికింద్రాబాద్-యశ్వంతపూర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే గరీబ్‌రథ్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపుతున్న రైల్వే అధికారి వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వె ళ్లే నెంబర్ 12735 గరీబ్‌రథ్ ట్రై వీక్లీ సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20 ను ంచి, యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12736 ట్రై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21 నుంచి జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపుతున్నామన్నారు.

# వైఎస్సార్సీలో కీలక నిర్ణయాలు

## - అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా అనంత వెంకటరామిరెడ్డి
## - శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలిగా ఉషాశ్రీ చరణ్



ఉషా శ్రీచరణ్ | అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి అనంతపరం జిల్లాలోని అనంతపురం జిల్లాకు, శ్రీ సత్యసాయి జిల్లాకు వైఎస్ఆర్‌సిపి తరుపున జిల్లా అధ్యక్షులను నియమించారు. అనంతపురం జిల్లా అధ్యక్షునిగా సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి ఘోరంగా ఓడిపోయింది. జిల్లాలోని అన్ని శాసనసభ స్థానాలు, ఎంపి స్థానాల్లో వైసీపీ ఓడిపోవడం తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఒకవైపు వైసీపిని రాబోయే రోజుల్లో బలోపేతం చేసేందుకు మరోవైపు అధికార తెలుగుదేశం ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపేందుకు వీలుగా పార్టీ జిల్లా అధ్యక్షులను వైసీపీ అధిష్టాన వర్గం మంగళవారం నియమించడం విశేషం.

# రైల్వేకుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించండి

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో రైల్వే కుటుంబాలు అత్యధికంగా నివాసం ఉండే ప్రాంతాల ప్రజలు గత నాలుగు మాసాలుగా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని తెలుగు దేశం రైల్వే అదనపు డిఆర్ఎం సుధాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెదేపా ప్రతినిధి బృందం సమస్యలు నారాయణస్వామి, స్థానిక 31వ వార్డు కౌన్సిలర్ నగేష్, స్టాండింగ్ కౌన్సిల్ డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కెసి హరి, అంజి, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప తదితరులతో కూడిన ప్రతినిధులు మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో అదనపు డిఆర్ఎం సుధాకర్‌తో కలిసి ఈ మేరకు చర్యలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుంతకల్లు జంక్షన్ కేంద్రంలో రైల్వే అధికారులు తాజాగా చేపట్టిన పూర్తి స్థాయి ప్రహరీ గోడల మూసివేత నిర్మాణంతో రైల్వే జంక్షన్‌లోని అరవింద్ నగర్, శాంతినగర్ క ఆలనీ వాసులు తమతమ అవసరాలకై బయటి ప్రాంతాలకు వెళ్లేందుకు రహదారుల మూసివేతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా మస్తాన్ పేట, బెంచి కొట్టాల, విద్యా నగర్, పోర్టర్ లైన్ ప్రాంతాలలో నివసిస్తున్న రైల్వే సిబ్బంది, కుటుంబాలు రైల్వే ఆసుపత్రి, డీజిల్ షెడ్, విధుల నిర్వహణ నిమిత్తం తమ తమ కార్యాలయాలకు రాకపోకలు సాగించేందుకు, నిత్యావసర అవసరాల నిమిత ం కిరణాషాపులకు, కూరగాయాల కొనుగోలులకు (గంగారాం మటన్ షాపు), పోర్టర్ లైన్ వాటర్ ట్యాంకుల వద్ద, విద్యానగర్ రోడ్ నెంబర్-02 వద్ద ఉన్న ప్రహారీగోడల వద్ద గల పాదచారులు, టూ వీలర్ రహదారులు స్థానికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా వీటిని పునరుద్దరించాలని వారు వివరించారు. పట్టణంలోని 28, 31, 32, 33 వార్డులలో నివసించే ప్రజలు ఈ మూసివేతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైల్వే అధికారులు గత నాలుగు మాసాల క్రితం ఈ ప్రహారీ గోడలను పూర్తిగా మూసివేయడంతో ఇరువైపులా నివసిస్తున్న ఈ వార్డులలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధజకార యంత్రాంగం ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈరహదారులను మూసివేయడం ఎంతవరకు సమంజసమని వారున్నారు. అధజకారుల నిర్ణయాలు, చేపట్టే చర్యలు ప్రజలకు ఉపయోగపడే విధంగా, మేలు జరిగే విధంగా ఉండాలి కానీ ఇబ్బందులు, కష్టాలు పడే విధంగా ఉండరాదని వారు పేర్కొంటున్నారు. ఈ మార్గాలలో ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తం రాకపోకలు సాగించేందుకైన కనీసం ఆటోలు వెళ్లేందుకైన మూసివేసిన రహదారులను తెరిపించి ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు వివరించారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడిన సర్కారు

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పరిరక్షణకు పొందుపర్చిన విధంగా అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీఇచ్చారు. మంగళవారం డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కన్వీనర్ వల్లభ నేని ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భారతి నేతృత్వంలోప్రతినిధి బృం దం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. చేయూత పథకం దివ్యాంగులకు ఫించన్‌లు రూ.4016 నుంచి రూ.6వేల వరకు పెంచి వెంటనే పంపిణీ చేయాలని, దివ్యాంగులందరికి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టసిలో ఉచిత ప్రయాణంకు వసతి కల్పించాలని, దివ్యాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్దతిలో భర్తీ చేయడానికి వెంటనే ఆదేశాలివ్వాలని, దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద 5శాతం కేటాయించాలని, ప్రతి శాఖలో 5శాతం లేదా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోదా?: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా గాంధీ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బత్తు సిద్దేశ్వర్‌ను బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేప ట్టిన బత్తుల సిద్దే శ్వర్‌ను రాష్ట్ర ప్రభు త్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని, ప్రజా పాలనలో బీసీల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టాదా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర కులగణన కోసం రోడ్ మ్యాప్‌ను ప్రకటించి ఆమరణ దీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ దీక్షను విరమింపజేయడానికి ప్రభుత్వ చర్యలు చేపట్టాలని కోరారు.



గాంధీ హాస్పిటల్‌లో సిద్దేశ్వర్‌ను పరామర్శిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఇతర బిసి నేతలు

# గ్రేటర్‌లో చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు మూడురోజుల్లో సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి

## పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర సంస్థ పరిధిలోని ఒక్కో జోన్‌లో ఐదు చెరువుల చొప్పున సుందరీకరణ, అభివృద్ధికి సంబంధించి మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ సిద్దం చేసి సమర్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్, చెరువుల ప్రత్యేక కమిషనర్, జోనల్ కమిషనర్‌లను పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని చెరువుల సుందరీకరణ, అభివృద్ధిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జోనల్ కమిషనర్‌లతో ముఖ్య కార్యదర్శి టెలి కాన్ఫరెన్సు నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశనం చేశారు.

# ప్రా.కొదండరాంను విద్యామంత్రిగా చేస్తేనే యూనివర్సిటీల ప్రగతి

## ఆత్మీయ సన్మానంలో పలువురు ప్రొఫెసర్లు

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రిగా ప్రొ. కొదండరాంను చేయడం ద్వారనే యూనివర్సిటీలు ప్రగతిపథంలో ముందుకు సాగుతాయని ప్రముఖ విద్యావేత్త ప్రొ.హరగోపాల్, టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి, మాజీఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి, పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్‌లో 12 వర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో టిజెఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొ.కొదండరాంకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ప్రొఫెసర్లు మాట్లాడారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరత లేదు



సికిందరాబాద్ గాంధీ ఆస్పత్రి రోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు

## వారం రోజుల్లో గాంధీలో అందుబాటులోకి ఐవిఎఫ్ కేంద్రం.. నేను గాంధీలో పుట్టా.. దళిత బిడ్డను

## గాంధీ, కింగ్‌కోఠి ఆస్పత్రుల్లో మంత్రి దామోదర ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడిం చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా వైద్యుల కొరత లేదనీ, ఈనెల 14 లోగా వైద్య విద్యార్థుల భద్రతపై కేంద్రం అడిగిన వివరా లను పంపుతామని వెల్లడించారు. మంగళ వారం ఇక్కడి గాంధీ, కింగ్ కోఠి ఆసుపత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గాంధీ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆసుపనరతి సూపరింటెండెంట్ డా.రాజకుమారిని ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు చికిత్స పొందుతున్న బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపి బ్లాక్‌లో పర్యటించి జ్వర బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఆసుపత్రిలో వివిధ విభాగాలలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ తాను గాంధీలో పుట్టాననీ, దళిత బిడ్డనని పేర్కొన్నారు.

గాంధీ ఉస్మానియా ఆసుపత్రులకు వచ్చే వారంతా తన అక్కచెల్లెళ్లని పేర్కొన్నారు. దొరను కాదు, నా వాళ్లను సరిగా చూసుకోవడం తన వంతు బాధ్యతని వెల్లడించారు. ప్రతిపక్ష నాయకులు దొరల్లా మాట్లాడుతున్నారని వ్యాఖ్యా నించారు. దళితులు, గిరిజనులు, అట్టడుగు వర్గాలకు చెందిన పేదలకు కష్టం వస్తే ప్రభుత్వ ప్రభుత్వ దవాఖానాలకు వస్తారనీ, దొరలు కార్పొ రేట్ ఆసుపత్రులలో వైద్యం కోసం వెళతారన్నారు. వారం రోజుల్లో గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. డాక్టర్ల కోసం గాంధీలో హాస్టల్ భవనానికి త్వరలో శంకుస్థాపన చేస్తామనీ, ఇందుకోసం ఇప్పటికే రూ.79 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిందని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే చోట తిష్ట వేసిన వైద్యులను బదలీ చేశామనీ, అవసరమైన చోట కాంట్రాక్ట్ పద్ధతుల్లో వైద్యులను తీసుకుంటున్నా మన్నారు. ఇప్పటికే ఆసుపత్రులలో భద్రత కల్పించే విషయంపై ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించామన్నారు.

**కింగ్ కోఠి ఆస్పత్రిలో..**

వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా కింగ్ కోఠి ఆసుపత్రిలోనూ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డుకు వెళ్లి పరామర్శించారు. ఆసుపత్రులలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంసిహెచ్ వార్డును పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు.

# ప్రతి జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫోర్స్‌లు ఏర్పాటు

## ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను వారాంతంలోగా అందించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడిలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల వలన జరిగిన నష్టం అంచనా వేయడంపై సిఎస్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు హెచ్‌ఓడిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవి గుప్తా, వికాస్‌రాజ్, అరవింద్‌కుమార్, ముఖ్యకార్యదర్శులు దానకిషోర్, నవీన్‌మిట్టల్, కార్యదర్శులు రాహుల్‌బొజ్జ, రఘునందర్‌రావు, లోకేష్‌కుమార్, రోనాల్‌రోస్, ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ఇప్పటికే అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని అన్నారు.

జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్రస్థాయిలో పంపి, తగు జిఏపిఎస్ కో ఆర్డినేట్‌లతో సహా సమర్పించాలన్నారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలను వెంటనే సమర్పించాలన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

# నేటి నుంచి దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్

## 9 వరకు దరఖాస్తుల స్వీకరణ11న సీట్ల కేటాయింపు, 13లోపు కాలేజీల్లో చేరాలిఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ(దోస్త్)-2024లో భాగంగా ఇప్పటికే మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసి స్పెషల్ ఫేజ్ కూడా అవకాశం కల్పించారు. అయితే మొన్నటి వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో నేటి(సెప్టెంబర్ 4) నుంచి దోస్త్‌లో స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 4 నుంచి 9 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్ట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 9న స్పెషల్ కేస్ వారి సర్టిఫికెట్ వెరిఫికే షన్‌ను నిర్వహిస్తారు. అనంతరం ఈ నెల 11న సీట్లను కేటాయించనున్నారు. సీటు పొంది విద్యార్థులు ఈ నెల 13 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తయిన వారు ఈ నెల 14లోపుగా ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిపికెట్లతో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్‌లో దరఖాస్తు చేసుకొని సీటు రాని విద్యార్థులందరూ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవాలని లింబాద్రి సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# అందెశ్రీ అధ్యక్షతన కాళోజీ అవార్డు ఎంపిక కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** ప్రతిష్టాత్మక 'కాళోజీ నారాయణరావు అవార్డు'కు అర్హులైన సాహితీవేత్తను ఎంపిక చేసేందుకు ప్రముఖ కవి అందెశ్రీ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ మొదటి సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. అందెశ్రీ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఏనుగు నర్సింహారెడ్డి,సంగనభట్ట నర్సయ్య,పొట్టపల్లి శ్రీనివాస్,మెంబర్ కన్వీనర్ మామిడి హరికృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు పేరుమీద ఏటా సాహితీ అవార్డు కింద గ్రహీతను సన్మానించి, జ్ఞాపికతో పాటు రూ.1,01,116 నగదునున అందజేస్తారు. ఈ అవార్డుకు దాదాపు 40 మంది సాహితీవేత్తలు దరఖాస్తు చేసుకున్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకి జిల్లాల్లో తీవ్రమైన ఆస్థి, ప్రాణ నష్టం జరిగిందని.. ఈ నేపథ్యంలో వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్టంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల 22 జిల్లాల్లో తీవ్ర ఆస్థి, ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇప్పటికి దాదాపు 21 మంది మరణించగా, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. సుమారు 173 మండలాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని గుర్తు చేశారు.ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో నష్టం తీవ్రంగా ఉందన్నారు.



సాలార్‌జంగ్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# సాలార్‌జంగ్ మ్యూజియాన్ని సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళవారం హైదరాబాద్ పాతబస్తీ నయాపూల్ మూసీనది ఒడ్డున ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించారు. సాలార్‌జంగ్ మ్యూజియం అధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు స్వాగతం పలికారు.సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్‌గా ఉన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొదటి సారి సాలార్‌జంగ్ మ్యూజియంను తిలకించటానికి వచ్చారు.సాలార్‌జంగ్ మ్యూజియంలోని జపానీస్ గ్యాలరీ,చైనీస్ గ్యాలరీ,యూరోఫియన్ ల్యాంప్ గ్యాలరీ,పింగాణీ గ్యాలరీ,యూరోఫియన్ మార్బుల్ గ్యాలరీ,సౌత్ ఇండియా ఆర్ట్ గ్యాలరీ, ఫ్రెంచ్ గ్యాలరీ, క్లాక్ గ్యాలరీ, గ్లాస్ గ్యాలరీ,పెయింటింగ్ గ్యాలరీలలోని అద్భుతమైన కళాఖండాలతో పాటు డబుల్ స్టెచ్,పాలరాతి ముసుగు సుందరి కళాఖండాలను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తిలకించారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఎంతో సుందరమైన కళాఖండాల విశిష్టతగురించి గవర్నర్‌కు మ్యూజియం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్లు డాక్టర్ కుసుం.డాక్టర్. బి.నాయక్,గైడ్ లెక్చర్ రమణి,ఏఓ నాగేశ్వరరావు,సిఐఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మురళీధరన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించటానికి వచ్చిన సందర్భంగా మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో మీర్‌చౌక్ పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 'ప్రజావాణి'కి అందిన దరఖాస్తులు 611

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 611 దరఖాస్తులు అందాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 149దరఖాస్తులు,బీసీ వెల్ఫేర్‌శాఖకు సంబంధించి 123 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 94దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 57 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 54 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 134దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి,ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య పాల్గొన్నారు.

# ది గోట్ ప్రీ రిలీజ్ ఈవెంట్

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్‌సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్‌ఈ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈపాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సే షనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.



ది జిఓఎటి' సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వెంకట్ ప్రభు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ది గోట్ మూవీ హోల్సమ్ ఎంటర్‌టైనర్. థియేటర్స్‌లో అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు.దళపతి విజయ్‌ని చాలా కొత్తగా ప్రజెంట్ చేశాం. సెప్టెంబర్ 5న థియేటర్స్‌లో సినిమా చూసి ఎలా వుందో చెప్పండి. విజయ్, ప్రశాంత్, ప్రభుదేవ, జయరాం ఇలా ఎంతో మంది బిగ్‌స్టార్స్ తో పని చేయడం ఇదే తొలిసారి. విజయ్ సినిమా, అలాగే ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ 25వ సినిమాని డైరెక్టర్ చేయడం ఆనందంగా వుంది. ఏడాదిలో ఈ సినిమా చేశాం. ఇదే సినిమా హాలీవుడ్‌లో చేస్తే చాలా టైం, బడ్జెట్ తీసుకుంటారు. ఇలా చేయడానికి రాజమౌళి స్ఫూర్తి. ఆయనకి పెద్ద ఫ్యాన్. మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్‌యూ. వారు ఈ సినిమాని రిలీజ్ చేయడం ఒక హానర్‌గా భావిస్తున్నాను. సెప్టెంబర్ 5న సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి. బాలయ్య సినీ పరిశ్రమలో యాభై ఏళ్ల పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా వుందిన ఆయనకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. జై. బాలయ్య. తెలుగు ఇండస్ట్రీ 'జివోఎటి' బాలయ్య' అన్నారు. నిర్మాత అర్చన కల్పాతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రవి, శశి, మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్ యూ. మైత్రీ మూవీ మేకర్స్ ది గోట్. నా ఆల్‌టైం ఫేవరేట్ మూవీ పుష్పని నిర్మించారు. ది గోట్ సినిమా కూడా గొప్ప విజయాన్ని సాధిస్తుంది. మ్యాగ్జిమం స్క్రీన్స్‌లో రిలీజ్ జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ కొలబరేట్ అవ్వడం ఆనందంగా వుంది. ఇది మా 25వ సినిమా. విజయ్ మా గోట్. డైరెక్టర్ వెంకట్‌ప్రభుకి థాంక్. యువన్ వండర్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. సినిమా పని చేసిన అందరికీ థాంక్‌యూ. సెప్టెంబర్ 5న అందరూ థియేటర్స్‌లో సినిమా ఎంజాయ్ చేయండి న్నారు. యాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చాలా ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఇది. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. నిర్మాతలు చాలా గ్రాండ్‌గా ఈ సినిమాని నిర్మించారు. ఇంత మంది స్టార్స్‌ని ఒక ఫ్రేంలో చూపించి మూవీ తీయడం అంతతేలిక కాదు. వెంకట్‌ప్రభు అద్భుతంగా ఈ సినిమాని తీశారు. చాలా గ్రేట్ విజన్‌తో సినిమాని రూపొందించారు. చాలా హ్యూజ్ ఫిలిం ఇది. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు. ఆడియన్స్‌కి ఒక ట్రీట్‌లా వుంది. ఆడియన్స్ తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు అని అన్నారు. హీరోయిన్ మీనాక్షి చైదరి మాట్లాడుతూ, నా కెరీర్ బిగినింగ్‌లోనే ఇంత బిగ్‌స్టార్స్ తో వర్క్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# 50 ఏళ్ల క్రితం నాన్న దిద్దిన తిలకం

50 ఏళ్ల నుంచి నా నటన ప్రస్థానం సాగుతూనే ఉంది- వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది..ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీకోసం .మ ఈ ఆనందం కోసం. నా ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులతో బాధాతప్త హృదయంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నారు. రెండు రాష్ట్రాలలో మళ్లీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.



# తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ విరాళం



తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కొన్ని ప్రాంతాల ప్రజలు వరదల కారణంగా చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన వర్షాల కారణంగా సంభవించిన ఈ వరదలతో ప్రజలు ఇబ్బందులను పడుతున్నారు. ఇలాంటి తరుణంలో తెలుగు రాష్ట్రాలకు సాయం అత్యవసరం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన పెద్ద మనసుని, మానవత్వాన్ని చాటుకునే ఎన్టీఆర్ మరోసారి తనగొప్ప మనసుని చాటుకున్నారు. వరద బాధితులకు అండగా తన వంతు సాయాన్ని అందించటానికి ఆయన ముందుకు వచ్చారు. వరదలతో ప్రజలు బాధపడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.50లక్షలు, తెలంగాణ రాష్ట్రానికి రూ.50 లక్షలు విరాళంగా అందించారు.

# 'మార్టిన్' నుంచి 'అదంతేలే'.. సాంగ్

ధృవ సర్జాటైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్. ఎ.పి. అర్జున్ దరకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై



ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ధృవ సర్జా నటన, భారీ యాక్షన్ సన్నివేశాలు, సినిమాటోగ్రఫీ, బ్యాగ్రౌండ్ స్కోర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అక్టోబర్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ లవ్ మెలోడీ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. 'అదంతేలే..' అంటూ సాగే సదరు పాటను రామజోగయ్య శాస్త్రి రాశాను. మణిశర్మ పాటలకు స్వరాలందిస్తున్నారు. శ్రీకృష్ణ, శ్రుతికా సముద్రాల పాటను పాడారు. ఇమ్రాన్ సర్దారియా కొరియోగ్రఫీ అందించారు. ప్రముఖ నటుడు, దర్శకులు అయిన యాక్షన్ కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథను అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మ మణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు.

# నిర్మాతలు 50 లక్షలు విరాళం





గత కొద్ది రోజులుగా అటు ఆంధ్ర, ఇట్లు తెలంగాణరాష్ట్రాలు



ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో సంయుక్తంగా రు.50లక్షలు విరాళం ప్రకటించారు. ప్రముఖ దర్శ కుడు త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్.రాధాకృష్ణ (చినబాబు), ఎస్.నాగ వంశీ, ఏపీకి రూ.25 లక్షలు, ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంతగానో కలిసి వేశాయి. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మా వంతు సాయంగా చేయూత అందిస్తున్నాము. -త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్. రాధాకృష్ణ (చినబాబు), ఎస్ నాగవంశీ.

# నవ్వించే మూవీ 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు.



సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చారు. ఈ కార్యమంలో దిల్‌రాజు మాట్లాడుతూ, 'జనక అయితే గనక' సెన్సార్ అయింది. యూ/ ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. ఆల్రెడీ టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సుహాస్ తన ప్రతీ సినిమాతో ఒక్కోమెట్టు ఎక్కుతూనే ఉన్నాడు. కొత్తకథలను చెప్పేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఓ మామూలు స్థాయి నుంచి వచ్చి ఇప్పుడు ఆయన ఎంచుకుంటున్న కథలు, స్క్రిప్ట్‌లు చాలా గొప్పగా ఉన్నాయి. సుహాస్ అంటే మినిమం గ్యారెంటీ అని యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు కూడా చెబుతున్నారు. దిల్‌రాజు ప్రొడక్షన్ అంటే ఫ్యామిలీతో చూడదగ్గ సినిమానే ఉంటుంది. కాకపోతే ఈ సినిమా కథ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. కాస్తపక్కకు జరిగి ఈ కథను చేసినా ఆ లైన్ దాటకుండా తీశాం. ఆడియెన్స్‌ను ఎడ్యుకేట్ చేసేలా ఉంటుంది. సినిమా గురించి నేను తక్కువ మాట్లాడతాను. సినిమానే ఎక్కువ మాట్లాడాలని కోరుకుంటున్నాను. విజయ్ బుల్గానిన్ మంచి పాటలు ఇచ్చారు. మలయాళీ అమ్మాయి అయినా తెలుగు నేర్చుకుని డబ్బింగ్ చెప్పారు. చిన్న చిత్రాలకు ప్రీమియర్లు బాగానే కలిసివస్తున్నాయి. ఈ పెయిడ్ ప్రీమియర్లు అనేది కూడా ఓ స్ట్రాటజీనే. మేం సెప్టెంబర్ 6న ప్రీమియర్లు వేస్తున్నాం. మంచి చిత్రాన్ని ఇస్తే ఆడియెన్స్ కచ్చితంగా ఆదరిస్తారు. మీడియా, ఆడియెన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా? అని వెయిట్ చేస్తున్నాను. ఈ సినిమా మాత్రం ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. ఓ మంచి సందేశాన్ని ఇచ్చారు అనే ఆలోచనతో థియేటర్ నుంచి బయటకు వస్తారు' అని అన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, 'ప్రశాంత్ నీల్ టీంలోకి నన్ను దిల్ రాజు పంపారు.

# కరీనా కపూర్ నయా లుక్



# '35- చిన్న కథ కాదు' యూనివర్సల్ కనెక్ట్ మూవీ

నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి,భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35'- చిన్న కథ కాదు' . సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రనా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. '35- చిన్న కథ కాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ యరబోలు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీరు మూవీస్‌లోకి ఎలా వచ్చారు?** నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసుకుంటూ వచ్చాను. 'మను' సినిమాతో నిర్మాతగా మారాను. ఆ సినిమా సెప్టెంబర్ 6నే విడుదలైయింది. నా టెన్త్ 35-చిన్న కథ కాదు' కూడా సెప్టెంబర్ 6నే విడుదల కావడం ఆనందంగా వుంది. ఆ ఐదు పూర్తి సంతృప్తిని ఇవ్వలేదు. ఏదైనా చేస్తే జనాలకు గుర్తుండిపోవాలి. క్లాసిక్‌గా నిలిచిపోవాలి. మహానటి, జర్నీ, సీతారామం లాంటి కథ కోసం వెదుకుతున్న సమయంలో నాకు వచ్చిన కథ'35-చిన్న కథ కాదు'.

**'35- చిన్న కథ కాదు'లో కమర్షియల్ ఎలిమెంట్ ఏమిటి?** మదర్ సెంటిమెంట్‌కి మించిన కమర్షియల్ ఎలిమెంట్ ఏది లేదు. ఇందులో అది అద్భుతంగా కుదిరింది. కథ, స్క్రీన్‌ప్లే పెర్ఫెక్ట్‌గా వుంటాయి. ఓ పెద్ద హీరో ఈ సినిమా చూసి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ థియేటర్‌కి పంపించే కథ కాంప్లిమెంట్ ఇచ్చారు. అది నేను నమ్ముతున్నారు. సినిమా విడుదల తర్వాత టాక్ స్ప్రెడ్ అవుతుంది. వైల్డ్ ఫైర్‌లా సినిమా అంతటా వ్యాపిస్తుంది. సినిమాని అందరూ వోన్ చేసుకుంటారు. ఇది థియేటర్ కోసం చేసిన సినిమా.

**నాగార్జున ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి?** నాగార్జున ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి టీజర్,ట్రైలర్ చాలా నచ్చాయి. బిగ్‌బాస్ వలన సినిమా మరింత రీచ్ వెళ్లింది. నాగార్జున వీలుని బట్టి ఫిల్మ్ చూపిస్తాం. ఇండస్ట్రీలో కొందరు ఫిల్మ్ చూశారు. సినిమా గురించి చాలా గొప్పగా చెబుతున్నారు.



నిర్మాత సృజన్ యరబోలు

**ట్రైలర్ చూస్తే స్కూల్ లైఫ్, నోస్టాల్జియా మూమెంట్స్ వున్నాయి? మీ రియల్ లైఫ్‌కి రిలేట్ అయ్యారా?** నేను మా అమ్మగారితో చాలా రిలేట్ అయ్యాను. నివేదాని చూస్తే మా అమ్మనే గుర్తుకు వస్తుంది. సినిమాలో చాలా రిలేషనిప్స్, లేయర్స్ వుంటాయి. సినిమా చూస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ దేనికో ఒక ఎలిమెంట్‌కి కనెక్ట్ అవుతారు.

**చాలా ఎక్కువ మంది పిల్లలని కాస్ట్ చేశారని తెలుస్తుంది?** ఈ విషయంలో రానాకి థాంక్స్ చెప్పాలి. నందు రానా దగ్గర వున్నప్పుడు ఆడియన్స్ జరిగాయి. 1500 మంది వచ్చారు. అందులో 60 మందిని ట్రైన్ చేశాం. ఇదంతా తిరుతిలో జరిగింది.

**ఈ సినిమాకి తిరుపతి బ్యాక్ డ్రాప్ ఎందుకు?** ఈ కథకు డివోషినల్ డెస్టినేషన్ కావాలి. తిరుపతి ఇందులో ఒక క్యారెక్టర్. అది సినిమా చూసినప్పుడు తెలుస్తుంది. తిరుపతి తిరుమల నేపథ్యంలో చాలా డైలాగ్స్ వస్తాయి.

**హీరోగా విశ్వదేవ్‌ని తీసుకోవడానికి కారణం?** ఇది హీరో సెంట్రిక్ ఫిల్మ్ కాదు. క్యారెక్టర్ బేస్ట్ ఫిలిం. జనాలు థియేటర్స్‌కి వచ్చేటప్పుడు హీరో విషయంలో కొన్ని కొత్త అంచనాలు వుంటాయి. స్క్రీన్ టైం లేదని, మరొకటి డిస్కషన్ పాయింట్ ఉండకూడదు. కథ, స్క్రీన్‌ప్లే అనేది డిస్కషన్ పాయింట్ కావాలి.

**నివేద రోల్ గురించి?** నివేదా చాలా ఎఫెర్ట్ పెట్టింది. సినిమా చూసిన తర్వాత ఆమెనే ఈ క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీలౌతారు. తిరుపతి డైలెక్ట్‌ని చాలా కష్టపడి నేర్చుకొని సింక్ సౌండ్‌లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది.

**దర్శి క్యారెక్టర్ గురించి?** దర్శికి ఈ కథ తెలుసు. ఈ సినిమాలో ఆయన పార్ట్ కావాలని అనుకున్నారు. ఇందులో ఆయన క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. అలాగే గౌతమీతో పాటు అన్నీ పాత్రలు ఆకట్టుకుంటాయి.

ఫస్ట్ డిస్ట్రిబ్యూటర్‌ని. ఓవర్సీస్‌లో దాదాపు 70సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేశాను. 2015లో స్టార్ట్ చేశాను. మొదటి కంటే. అక్కడ


# 'పోలీస్ వారి హెచ్చరిక' ఫస్ట్‌లుక్

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలిక తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం ఫస్ట్‌లుక్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ 'టైటిల్ ఎంత ఆకర్షణీయంగా వుందో ఫస్ట్‌లుక్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉందని, ఎవరినైనా తాళ్లతోనో, సంకెళ్లతోనో కట్టి బంధిస్తారని, కానీ ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఒక పోలీస్‌ను తుపాకులతో కట్టి బంధించడం నిజంగా కొత్తగా వుందని, ఎప్పుడూ కొత్త కథలలతో, కొత్త ఆలోచనలతో అడుగులేసే దర్శకుడు బాబ్జీ ఈ సినిమా మంచి సక్సెస్ సాధిస్తాడని నాకు గట్టి నమ్మకం ఉందని' ఉద్ఘాటించారు. సినీ పరిశ్రమలో నేను అన్నయ్య అని పిలిచేది హీరో శ్రీకాంత్‌ని మాత్రమేనని, మంచి మనసున్న శ్రీకాంత్ చేతుల మీదుగా ఫస్ట్‌లుక్ విడుదల గావించుకున్న మా 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రాన్ని మంచి మనసున్న ప్రేక్షక మహాశయులు గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం మాకుందని దర్శకుడు బాబ్జీ అన్నారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ 'ఎప్పటికైనా హీరో శ్రీకాంత్‌తో ఒక ఫొటో దిగాలనుకున్నాను, అటువంటిది ఈ రోజు నా సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌నే ఆయన ఆవిష్కరించడం నేను చేసుకున్న అదృష్టం. గతంలో కూడా హీరో శ్రీకాంత్ మా సినిమా నుండి క్యారెక్టర్లు చేస్తూ ఎంతగానోసహాయపడ్డారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్, నటి జయవాహిని, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ యస్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. తారాగణం: సన్నీ అఖిల్, గిడ్డేష్, అజయ్‌ఘోష్, రవికాలే, షియాజీ షిండే, శుభలేక సుధాకర్, కాశీవిశ్వనాథ్, జబర్దస్త్ వినోద్, జబర్దస్త్‌పవన్, హిమజ, జయ, వాహిని, మేఘనాఖుషి, శంకరాభరణం తులసి తదితరులు. సాంకేతికనిపుణులు: సంగీతం: గజ్వేల్ వేణు,కెమెరా: కిషన్‌సాగర్, కె.నళినీ కాంత్, ఎడిటింగ్: శివ శర్వాణి, ప్రాజెక్ట్‌కో ఆర్డినేటర్: యస్.హనుమంత రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్.పి. సుబ్బారాయుడు, నిర్మాత: బెల్లి జనార్ధన్, రచన, దర్శకత్వం: బాబ్జీ, పిఆర్ఓ: మధువిఆర్, డిజిటల్ : డిజిటల్ దుకాణం.



# అరేబియన్ల అందం వెనుక..

నల్లగా నిగనిగలాడే ఒత్తైన కురులు, పాల మీగడలాంటి మృదువైన చర్మం, కలువ రేకుల్లాంటి సోగ కళ్లు.. వెరసి అరేబియన్ భామల అందాన్ని వర్ణించడానికి మాటలు చాలవంటే అతిశయోక్తి కాదు. మరి, ఇంతటి అందం వారికి కెలా సొంతమైందనేగా మీ సందేహం? అదంతా సహజసిద్ధమైన పదార్థాల పుణ్యమే అంటున్నారీ భామలు, ఇంతకీ, ఆ రహస్యాలేంటో మనమూ తెలుసుకుందాం..



**అవకాడో...** సలాడ్లలో, సాస్ డిప్‌గా అవకాడోను వాడటం మనకు అలవాటే! అయితే ఈ కాయ అరేబియన్ల ప్రాచీన సౌందర్య రహస్యమట..! అవకాడో గుజ్జులో తేనె, నిమ్మరసం, కాస్త కొబ్బరినూనె కలిపి ప్యాక్‌లా వేసుకుంటే చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. అవకాడో నూనెతో మసాజ్ చేసుకున్నా ఫలితం ఉంటుంది.

**ఆర గన్ నూనె...** అరేబియన్ల సౌందర్య పోషణలో ఆర్గన్ ఆయిల్‌ది చాలా ముఖ్యమైన



స్థానం. తల వెంట్రుకల కాలిగోళ్ల వరకూ ప్రతి సౌందర్య చికిత్సలో భాగంగా వారు దీన్ని వాడటానికి ఇష్టపడతారు. జుట్టు, చర్మం, గోళ్లు ఆరోగ్యంగా ఉండటానికి తరచూ ఆరగన్ ఆయిల్‌తో మర్దన చేసుకుంటారు అరేబియన్ భామలు. కనుబొమ్మలు, రెప్పలకు ఉండే వెంట్రుకలు ఒత్తుగా పెరగటానికి కూడా వారు ఈ నూనెను వాడతారు. తేనె... చర్మం పొడిబారకుండా ఉండటానికి తేనె ఉపయోగపడుతుంది. తేనె చర్మాన్ని బిగుతుగా, కాంతివంతంగా మారుస్తుంది. అరేబియన్ భామలు కీరదోస రకంలో తేనెను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటారట! దీనివల్ల చర్మం కాంతులీనుతుందంటున్నారీ ముద్దుగుమ్మలు.

**గుడ్డు.. వెరీ గుడ్డు!...** గుడ్డులోని తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. అలాగే గుడ్డుతో హెయిర్ ప్యాక్ వేసుకోవడం వల్ల జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అరేబియన్ మహిళలు తమ ఒత్తైన కురుల కోసం గుడ్డుతో పాటు కొబ్బరినూనె, నువ్వుల నూనె కలిపి జుట్టుకి ప్యాక్‌లా వేసు కుంటారు. దీనివల్ల కుదుళ్లు దృఢ మవడంతో పాటు ఎంట్రుకలు వేగంగా పెరుగుతాయి. □



# సమాజంలో ఆలోచనా ధోరణిని మారుస్తూ..

ఆడవాళ్లు సుకుమారులు. క్లచ్ నొక్కి, గేర్లు మార్చుతూ తోలే బండ్లు నడపడం వాళ్ల వల్ల కాదనుకుంటారు. అందుకే బ్రేకులేస్తూ ఈజీగా నడిపే స్కూటీలను వాళ్ల కోసం డిజైన్ చేశారేనుకంటారు. అందుకే బ్రేకులేస్తూ ఈజీగా నడిపే స్కూటీలను వాళ్ల కోసం డిజైన్ చేశారునుకుంటారు. సమాజంలో ఉన్న ఈ ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చే ప్రయత్నం చేస్తోంది ముంబయికి చెందిన శుభాంగి మంజ్రేకర్. టీనేజ్ నుంచే బైక్ రైడింగ్‌పై మక్కువ పెంచుకున్న ఆమెకు ఈ కళ అంత సులభంగా ఏమీ అబ్బలేదు. 'మగాళ్ల బైక్‌లు నడుపు తావా?' అంటూ మొదట్లో వద్దన్నారు, వారించారు.

గేరు మార్చడం రాకపోతే.. ఈ బండి తోలడం నీవల్ల కాదని అవహేళన చేశారు. అయినా పట్టుదలతో మోటార్ బైక్స్ నడపడం నేర్చుకున్న ఆమె.. ఇతర మహిళల్నీ బైక్ రైడింగ్‌లో నిష్ణాతుల్ని చేసేందుకు ఓ రైడింగ్ స్కూల్‌నే ప్రారంభించింది. ప్రాథమిక శిక్షణ మొదలు కొండ కోనల్లోనూ సునాయాసంగా బైక్ నడిపేలా మహిళల్ని సుశిక్షితుల్ని చేస్తోన్న శుభాంగి స్ఫూర్తి గాథ ఇది ! మన పక్క నుంచి ఎవరైనా మహిళ మోటార్ బైక్ నడుపుతూ వెళ్తే వింతగా చూస్తాం.. అంత టెక్కు అవసరమా? అనుకునే వారూ లేకపోలేదు. మక్కువతో మోటార్ బైక్స్ నేర్చుకునే క్రమంలో శుభాంగికి కూడా ఇలాంటి విమర్శలే ఎదురయ్యాయి. కానీ బైక్ రైడింగ్‌పై పట్టు సాధించి వాటిని సన్నితంగా తిప్పికొట్టిందామె.

**గేర్లు మార్చడం కష్టమనిపించింది!...** నాకు చిన్నతనం నుంచే మోటార్ బైక్స్ నడపాలన్న కోరిక ఉండేది. అయితే టీనేజ్‌లో ఉన్నప్పుడు ఓసారి ఉదయం పూట మా ఇంటికి దగ్గర్లోని పార్క్‌కి వాకింగ్‌కి వెళ్లా. అక్కడ ఓ మహిళ వింటేజ్ బైక్ నడపడం చూశా. తన బైక్ రైడింగ్ స్కిల్స్‌ని అలా చూస్తుండి పోయా. దాంతో నాకు తెలియకుండానే ఇలాంటి బైక్ నడపాలన్న ఆసక్తి ఏర్ప డింది. అయితే ఇంట్లో నేర్పే వాళ్లెవరూ లేకపోవడంతో కొన్నాళ్లు ఆ కోరిక అలా ఉండిపోయింది. ఆ తర్వాత అవకాశం దొరకడంతో ఇంట్లో వాళ్లను బైక్ నేర్పమని అడిగా 'స్కూటీ నడుపు.. అది నీ సరిపోతుంది. అంతేకానీ మగాళ్లు నడిపే బండ్లు నీకెందుకు? అన్నారు. అయినా నేను నిరుత్సాహపడలేదు. నా స్నేహితురాలి కుటుంబ సభ్యు సహాయంతో మోటార్ బైక్ నడపడంలో ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. బైక్ నడిపే క్రమంలో బ్యాలన్స్ చేయడం, టర్న్ తీసుకోవడం పర్‌ఫెక్ట్‌గా వచ్చాయి. కానీ క్లచ్ నొక్కి గేర్లు మార్చడం కష్టంగా అనిపించేది. రోజుల తరబడి సాధన చేసినా ఇది నాకు రాలేదు. ఇలా చేసే క్రమంలో ఒక్కోసారి ఇంజన్ దానంతట అదే ఆగిపోయేది. దొరికిందే అవకాశమన్నట్లు అప్పుడూ నా బైక్ రైడింగ్ ప్రయత్నాలు ఆపాలని చూశారు కొందరు. ఇది నీ వల్ల కాదు.. ఈ ప్రయత్నాలన్నీ మానకొని స్కూటీ నడుపుకో! అన్న వారూ ఎంతో మంది! అయినా నా ప్రయత్నాలు ఆపలేదు. మొత్తానికి నా భర్త సహకారంతో గేర్లు మార్చడం పర్‌ఫెక్ట్‌గా నేర్చుకున్నా. అంటూ తన తొలి బైక్ రైడింగ్ అనుభవాల్ని పంచుకుంది శుభాంగి.



**ఎలాంటి రోడ్లపైనైనా..** తానరు ఎదగడమే కాదు.. తన చుట్టూ ఉన్న వాళ్లు కూడా ఎదిగేలా ప్రోత్సహించాలనే తత్త్వం శుభంగిది! ఈ క్రమంలోనే తోటి మహిళలకూ బైక్ రైడింగ్ నైపుణ్యాల్ని నేర్పి.. ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా తమ పనులు తాము చేసుకునేలా ప్రోత్సహించాలనుకుందామె. ఈ ఆలోచనతోనేకొన్నేళ్ల క్రితం ఫస్ట్‌గేర్ పేరుతో ఓ మోటార్ సైకిల్ డ్రైవింగ్ స్కూల్‌ని ప్రారంభించింది శుభాంగి. ఔత్సాహిక మహిళలకు మహిళా నిపుణులతో బైక్ రైడింగ్ నైపుణ్యాలు నేర్పించే సంస్థ ఇది. ఇలా దేశంలో మహిళలే మహిళలకు శిక్షణ నిచ్చే తొలి సంస్థమాదే! మా వద్ద ఉన్న అనుభవజ్ఞులైన మహిళా బైకర్లు గేర్లు మార్చడం మొదలు.



హైవేపై బండ్లు నడపడం, కొండలు–లోయలు–గతుకుల రోడ్లపై బైక్ రైడింగ్, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నప్పుడు, ఘాట్ రోడ్లలో ఇలా బైక్ నడపడానికి సంబంధించిన అన్ని నైపుణ్యాలు నేర్పిస్తారు. గేర్ల బండ్లే కాదు. స్కూటీలు నడపడంలోనూ శిక్షణ ఇస్తారు. రోడ్డు భద్రత, టాఫిక్ నియమాలు, ఇతర అంశాల పైనా అవగాహన కల్పిస్తారు. అంతేకాదు.. బైక్ రైడింగ్‌పై ఆసిక్తి ఉన్న వారి నైపుణ్యాల్ని బట్టి వ్యక్తిగత, బృంద ట్రెనింగ్ సెషన్స్ కూడా నిర్వహిస్తాం.. ఇలా బైక్ రైడాంగ్‌లో వాళ్లని పూర్తి స్థాయిలో నిష్ణాతుల్ని చేయడమే మా ధ్యేయం! అంటున్నారీ బైక్ లవర్. ఇలా వాళ్లకు నైపుణ్యాలు అందించడమే కాదు.. వాళ్ల బైక్ రైడింగ్ స్టోరీస్‌ని కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేసేలా తమ వద్ద శిక్షణ పొందుతోన్న మహిళల్ని ప్రోత్సహిస్తున్నారు శుభాగి. తద్వారా మరింతమంది మహిళలకు బైక్ రైడింగ్‌పై ఆసక్తి పెంచుతున్నారామె.

**తపన కావాలి!.....** తన బైక్ రైడింగ్ స్కూల్‌ని మహిళల కోసం మొదలు పెట్టినా.. ప్రస్తుతం కొంతమంది పురుషులకూ ఈ మెలకువలు నేర్పుతున్నారు శుభాంగి. అంతేకాదు.. రాత్రిపూట ప్రయాణాలు చేసే మహిళలు సురక్షితంగా బైక్ నడిపేలా పలు సలహాలూ ఇస్తున్నారామె. ప్రస్తుతం జరుగుతోన్న కొన్ని సంఘటనలు చూస్తుంటే మహిళలు రాత్రిపూట రోడ్డు పైకి రావడానికే భయపడుతున్నారు. అలాగని మన పనుల్ని వాయిదా వేసుకోలేం. కాబట్టి ఆయా పరిస్థితుల్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి. మహిళలు బైక్‌పై అలా వస్తుంటే వీధి చివరన ఆటపట్టించే ఆకతాయిలు ఉండచ్చు. అలాంటి వాళ్ల నుంచి స్వీయ రక్షణ కోసం ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలి. అలాగే ఎప్పుడూ ఓ పెప్పర్ స్ప్రే బాటిల్‌ని వెంట ఉంచుకోవాలి. అంతేకాదు.. అత్యవసర పరిస్థితుల్లో బైక్ విడిభాగాలు రిపేర్ చేసుకోవడం కూడా తెలిసుండాలి. అందుకే మా వద్ద శిక్షణ తీసుకునే మహిళలకు వీటి పైనా అవగాహన కల్పిస్తున్నాం.. బైక్ రిపేర్‌కు సంబంధించిన ప్రాథమిక మెలకువల్నీ నేర్పిసునతన్నాం. ఇలా పూర్తి సుశిక్షితుల్ని చేశాకే వారిని బయటికి పంపిస్తున్నాం. అయితే కొంతమంది మహిళలు ఇంటి పనులు, ఆఫీస్ బాధ్యతల్లో పడిపోయి బైక్ రైడింగ్ కోసం కేటాయించడానికి తగిన సమయమే ఉండట్లేదని చెబుతుంటారు. □

# పండ్లు సరైన పద్ధతిలో శుభ్రత



వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేయాలి.. ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా..

. ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి.

స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోతుంది.

ఎ ఇవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే. □

**చెలి చిట్కా**

గులాబ్ జామ్ చేసిన
ప్పుడు చక్కెర ఎక్కువగా మిగిలితే అందులో వేయించిన గోధమరవ్వ వేసి వుడికించి హల్వా చేసుకో వచ్చు. □

# ఆఫీసులో ఐకమత్యం ఉందా !



ఐకమత్యమే మహా బలం.. చిన్నపన్నుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్పుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా? కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసారలున మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించని పోటీ. నేన, మెప్పు పొందాలనే తత్త్వం.. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా మనే ముఖం అనుకుంటేనే విజయం. అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కల్గి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారవుతాయి. ఆఫీసులోనూ అంతే! కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకరికి నమ్మకం తప్పనిసరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పైఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళ తోడుండేవారీ ఉండరు. ఇల్లంతదా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసే చోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □

# హాయిగా నవ్వేస్తే పోలా?


నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ. ఇదే విషయానినన జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యా లయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది.



హృదయ నాళాల పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుం దట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా? □

# చిగుళ్లు ఆరోగ్యంగా..

ముఖ అందంపై దృష్టిపెట్టినా కొందరు నోటి శుభ్రతను అశ్రద్ధ చేస్తారు. ఇది చిగుళ్ల నొప్పులు, దంతాల సమస్యలకు దారితీయొచ్చు. అప్పుడప్పుడూ ఈ సహజ పరిష్కారాలనూ ప్రయత్నిస్తే ఫలితం ఉంటుంది.



ఉసిరి: ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ నుంచి బయటపడటానికి సాయపడతాయి. దీన్ని పచ్చిగా తిన్నా, ఎండువి నమిలినా సరే.. చిగుళ్ల ఆరోగ్యం బాగుంటుంది. నోటి దుర్వాసన అదుపులో ఉంటుంది.

**వేప :** దీన్ని సర్వరోగ నివారిణిగా చెబుతారు. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు క్యావిటీలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. రోజూ వేప ఆకులను ముద్దగా నూరి రుద్దినా, వేప చిగుళ్లను నమిలినా సరే.. దంత సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**బేకింగ్ సోడా..** దీనికి ఆల్కలైన్ గుణాలెక్కువ. ఇది నోట్లోని యాసిడ్లను తటస్థం చేస్తుంది. బేకింగ్ సోడా యాంటీ మైక్రోబియల్ ఏజెంట్. దీనికి సూక్ష్మక్రిములను దూరం చేసి గారపట్టిన పళ్లను తెల్లగా మార్చే శక్తి ఉంది. అయితే, రోజూ దీన్ని వాడకూడదు. వారానికోసారి బ్రష్‌పై వేసి రుద్దితే సరి.

**స్ట్రాబెర్రీ:** ఈ పండ్లలోని మాలిక్ యాసిడ్.. దంతాలను మిలమిలా మెరిపిస్తుంది. డీ హైడ్రేషన్ వల్ల ఎదురయ్యే నోటి దుర్వాసన అదుపులో ఉంటుంది. విటమిన్ సి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. □

# ఒత్తిడి అందంపై ప్రభావం..

దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళనలు మన అందంపై రెండు రకాలుగా ప్రతికూల ప్రభావం చూపుతాయంటూన్నారు సౌందర్య నిపుణులు. మొదటిది.. టెన్షన్ పడినప్పుడు మన శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. తద్వారాజరిగే శారీరక మార్పుల వల్ల చర్మంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇక రెండోది.. ఒత్తిడికి గురైనప్పుడు ఏది పడితే అదితినడం వల్ల జీవనశైలిలో సైతం మార్పులొస్తాయి. ఇదీ ఒక రకంగా సౌందర్యంపై ప్రభావం చూపుతుంది.



అయితే మీరు ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు మీ ముఖ సౌందర్యం విషయంలో ఈ మార్పులు గమనించచ్చుంటున్నారు

✦ ఒత్తిడి కారణంగా సౌందర్యంపై ఇంతలా ప్రభావం పడుతుంది కాబట్టే ఇలాంటి మానసిక సమస్యలకు సాధ్యమై నంత దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని చిన్న చిన్న చిట్కాల్ని పాటించాల్సి ఉంటుంది.

✦ బిజీగా ఉంటే పని ఒత్తిడి,ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా అయోమయంగా ఉంటుంది. ఇలాంటప్పుడు మీకు ఏ పనైతే ఇష్టంగా చేయాలనిపిస్తుందో ఆ పనిలో బిజీగా మారిపోమంటున్నారు నిపుణులు. తద్వారా మనసుకు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఏదో తెలియని సంతృప్తి మన మనసులో నిండిపోతుంది.

✦ మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా కూడా ఒత్తిడినిఅదుపు చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో డార్క్ చాక్లెట్, గుడ్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే చేపలు, చామొమైల్‌టీ.. వంటివి చక్కగా పనిచేస్తాయట! వీటిలో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లే అందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు.

✦ ఒత్తిడిని కలుగజేసే కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపులో ఉంచడంలో వ్యాయామం, యోగా, ధ్యానం.. వంటివి చక్కగా దోహదం చేస్తాయంటు న్నారు నిపుణులు. అందుకే రోజూ ఉదయం లేదా సాయంత్రం ఓ అరగంట పాటు మీకు నిచ్చన వ్యాయామాలు చేస్తే ఒత్తిడికి దూరం ఉండచ్చుంటున్నారు.



✦ ఒత్తిడిగా అనిపించినప్పుడు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ మీ మనసుకు నిచ్చిన వారితో కాసేపు సమయం గడిపి చూడండి. మంచి ఉపశమనం లభిస్తుంది.

ఒకవేళ ఈ చిట్కాలన్నీ పాటించినా ఒత్తిడి, ఆందోళనల నుంచి బయటపడట్లేదనిపిస్తే మాత్రం వెంటనే మానసిక నిపుణుల్ని సంప్రదించడం ఉత్తమం.తద్వారా మొదట్లోనే సమస్య నుంచి బయటపడచ్చు. తద్వారా ఇతర మానసిక, శారతరక సమస్యల్లోకి కూరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు. □

# పోషకాలు పోని మైనం కాగితాలు



వంటంతా అయిపోయిన తర్వాత వాటిని వేరే పాత్రల్లోకి మార్చి.. వేడి చల్లారకుండా ఉండేందుకు పైన మూతలు పెడతాం. ఫ్రిజ్‌లో దాచాలంటే కవర్లలో చుడతాం. ఈ మధ్యకాలంలో సిల్వర్‌ఫాయిల్ కాగితాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పదార్థాలకు గాలి ఆడక రుచినీ, పోషకాలనీ కోల్పోతాయి. బదులుగా ఫ్రిజ్‌లో కాయగూరలని కూరగిన్నెలని ఉంచడానికి మైనం కాగితాలు బీక్స్ వాక్స్ పేపర్స్ అందుబాటు లోకి వచ్చాయి. ఈ కాగితాల వల్ల పదార్థాలు తాజాదనం కోల్పోకుండా ఉంటాయి.



ఈ కాగితాలని శుభ్రం చేసి మళ్లీమళ్లీ వాడుకోవచ్చు. సిల్వర్ ఫాయిల్‌లా కాకుండా ఇవి త్వరగా నేలలో కలిసిపోయి పర్యావరణ చిక్కులు లేకుండా చేస్తాయి. □

# కైకేయికి సుమంత్రుడి హితబోధ



శ్రీరాముడి వనవాసం, భరతుడి పట్టాభిషేకం–అనే వరాలను కోరింది కైకేయి. అవి తప్ప మరేదైనా కోరమని దశరథుడు ప్రాధేయపడినా పట్టు వీడలేదామె. అప్పుడు దశరథుని రథసారథి సుమంత్రుడు కలగజేసుకుని– అమ్మా! దశరథుడు మీకు పతీశ్వరుడే కాదు, మా అందరికీ ఆయన ప్రభువు. ఆయనను లక్ష్యపెట్టక.. అలాంటి వరాలను దక్కించుకువాలన్న మొండి పట్టుదల సబబు కాదమ్మా. ఇక్ష్వాకు వంశ సంప్రదాయం ప్రకారం రాజపుత్రుల్లో మొదటివారికే పట్టాభిషేకం జరగాలి. కానీ మీరు ఆ ఆచారాన్ని పట్టించుకోవడంలేదు. రాముణ్ణి అడవులకు పంపడం సరికాదు తల్లీ! మీకింలాంటి పంతం, పట్టుదల మీ మాతృమూర్తి నుంచే వచ్చిందని నా అనుభవం చెబుతోంది. ఒక గంధర్వ యోగి మీ తండ్రికి ఇచ్చిన వర ప్రభావం వల్ల కేకయ మహారాజు ఏ ప్రాణుల అరుపులు విన్నా.. వాటికి అర్థం ఏమిటో తెలుసుకోగలడు. ఒకసారి ఆయన శయన మందిరంలో ఉండగా..పక్షుల కువకువల్లోని భావం గ్రహించి నవ్వుకున్నా రాయన. అది చూసిన మీ మాతృమూర్తి తననే గేలిచేస్తున్నాడను కుని, కారణం అడగ్గా.. ఇదొక రహస్యం. ఎవరికీ చెప్పకూడదు. చెబితే మరణిస్తానన్న షరతు ఉంది అంటూ బదులిచ్చారు. ఆమె మరింత అసహనంతో తమరైమై తేనేం.. అదేంటో తెలియాల్సిందే అంది. దాంతో కేకయ మహారాజు తనకు వరమిచ్చిన గంధర్వ యోగిని సలహా అడిగాడు. చెబితే చనిపోతావని బదులివ్వడంతో, ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు. తర్వాత కూడా ఆయన హాయిగా జీవించాడు., కానీ మీ మాతృమూర్తికి మాత్రం అంత్యకాలం సమీపించింది. మీరు కూడా అలాంటి తప్పే చేస్తున్నారు. పుత్రులకు తండ్రుల లక్షనాలు, కుమార్తెలకి తల్లుల లక్షణాలు అబ్బుతాయన్నది లోకోక్తి. మీ విషయంలో అదే జరిగినట్లుంది. దయచేసి అలా కోరకండి, విజ్ఞతతో వ్యవహరించండి. మహారాజు చెప్పిన మాటను పాటించి..రాజ్యానికి, ప్రజలకు మేలు చేయండి అంటూ హితబోధ చేశాడు. కానీ కైకేయి వినలేదు. తన పంతమే నెగ్గించుకుంది. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్య మునగ చపాతీ

ఆరోగ్యానికి మంచిదని మునక్కాడలు లేదా మునగాకుతో చారు చేస్తే.. పిల్లలు ససేమిరా తినరు. ఆ ఆకును పిండిలో కలిపి..చపాతి చేశారనుకోండి. వంక పెట్టకుండా తినేస్తారు. మునగ చపాతి ఎలా చేయాలంటే.. మునక్కాడలను ముక్కలు కోసం, ఉడికించి, పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. గుజ్జును ఉంచి, పిప్పిని తీసేయాలి. ఇందులో కప్పు గోధుమపిండి, అరకప్పు వేయించిన మునగాకు, రెండు చెంచాల కొత్తిమీర, చెంచా నూనె వేసి బాగా కలపాలి. దానికి కారం, ఉప్పు, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, వేయించిన నువ్వులు జతచేయాలి. గుజ్జులో ఉన్న తడి



సరిపోలేదంటే.. కొన్ని నీళ్ల చిలకరిస్తూ కలిపి పక్కన ఉంచాలి. అరగంట నాననిచ్చి చపాతీలు ఒత్తుకుని పెనం మీద నూనె లేదా నెయ్యితో కాల్చుకోవాలి. అంతే.. నోరూరించే మునగ చపాతీలు రెడీ. మునగలో ఐరన్, పొటాషియం, జింక్.. ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు అనేకం ఉన్నాయి. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రుచి మాత్రమే కాదు..కాకుండా ఇంత మేలు చేస్తుంది కనుక. మీరూ ప్రయత్నించండి. □



## లీగ్ ఆఫ్ లెజెండ్స్‌లో..
# వేలంలో అత్యంత ఖరీదైన ప్లేయర్స్

**ఢిల్లీ:** లెజెండ్స్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మూడో సీజన్ ఈ నెల 20 నుండి ప్రారంభం కాబోతోంది. అక్టోబరు 16వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నీలో మొత్తం 6 జట్టు తపడనున్నాయి. ఈ ఆరు జట్ల మధ్య మొత్తం 25 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లకు జమ్మూ, శ్రీనగర్, జోధ్‌పూర్, సూరత్‌లోని స్టేడియాలు ఆతిధ్యం ఇవ్వనున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం తాజాగా వేలం నిర్వహించారు. ఆరు ఫ్రాంచైజీల మధ్య జరిగిన ఈ వేలం పోటీలో 5గురు ఆటగాళ్లు 50 లక్షల రూపాయలకు పైగా పలికారు. ఈ లెంజ్స్ లీగ్ వేలంలో శ్రీలంక లెఫ్టార్మ్ పేసర్ ఇసురు ఉదానా అత్యధిక మొత్తాన్ని పొందాడు. 61.97 లక్షల రూపాయలు అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ దక్కించుకుంది. 2020 ఐపీఎల్‌లో ఆడిన ఉదానా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నుండి కేవలం 50 లక్షలు రూపాయలు మాత్రమే అందుకున్నాడు. ఇక వెస్టిండీస్ ఓపెనర్ చాడ్విక్ వాల్టన్ ఈ సారి అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 60.30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ డేనియల్ క్రిస్టియన్ ప్రపంచంలోని అనేక లీగ్‌లలో ఆడిన అనుభవం ఉంది. ఇప్పుడు లెజెండ్స్ లీగ్‌ను ఆశ్రయించిన డేనియల్‌ను మణిపాల్ టైగర్స్ 55.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ రాస్ టేలర్‌ను కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపాయి. చివరకు కోణార్క్ సూర్యస్ ఒడిశా జట్టు 50.34 లక్షల రూపాయలకు దక్కించుకుంది. టీమిండియా పేసరన35 ఏళ్ల ధవల్ కులకర్ణిని 50 లక్షల రూపాయలకు ఇండియా క్యాఇటల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది.

## ఐపిఎల్‌లో పాక్ ప్లేయర్స్
# ఒకే మ్యాచ్‌తో ముగ్గురు ఫినిష్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించే ఆటగాళ్లకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో (ఐపీఎల్) ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అటువంటి వారు ఎక్కువ కాలం ఐపీఎల్ లో కొనసాగుతారు. ఇదే సమయంలో ఐపీఎల్ చాలా మంది క్రికెటర్లకు గుర్తింపు తీసుకొచ్చిన వేదికగా కూడా మారింది. 2008లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమైనప్పటి నుండి చాలా మంది క్రికెటర్లు దీని ద్వారా పరిచయం అయ్యారు. వారిలో కొందరు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్‌లుగా కొనసాగుతున్నారు. అలాగే ఐపీఎల్‌లో చాలాఅవకాశాలు వచ్చినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన ఆటగాళ్లూ ఉన్నారు. అయితే ఈ రెండు కేటగిరీలు కాకుండా ఐపీఎల్‌లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన క్రికెటర్లు కూడా ఉన్నారు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగినప్పటికీ, ఐపీఎల్‌లో మళ్లీ కనిపించ లేదు. అటువంటి వారిలో దాయాది దేశం పాకిస్థాన్‌తో పాటు, దక్షిణాఫ్రికాకు చేందిన స్టార్ ఆటగాళ్లు మాత్రం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎక్కువ కాలం మ్యాచ్‌ల్లో ఆడలేకపోయారు. ఒకే ఒక్క మ్యాచ్‌తో ఐపీఎల్‌కు దూరమయ్యారు. అటువంటి వారిలో పాకిస్థాన్ క్రికెటర్ ఒకరు. క్రికెట్ ప్రపంచంలో షోయబ్ అక్తర్‌ని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు. ఈ ఫాస్ట్ బౌలర్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచ్‌లోనే గుర్తుండిపోయే ప్రదర్శన ఇచ్చాడు. ఢిల్లీ డేర్ డెవిల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్తర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. వీరేంద్ర సెహ్వాగ్, ఏబీ డివిలియర్స్ వంటి స్టార్ ఆటగాళ్లను పెవిలియన్ చేర్చాడు. దీని తర్వాత అక్తర్ మరో ఐపీఎల్ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. 2008 ముంబయి పేలుళ్ల తర్వాత పాకిస్థాన్ ప్లేయర్లు ఐపీఎల్‌లో పాల్గొనకుండా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిషేధం విధించింది. మరో పాకిస్థాన్ సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్‌గా యూనిస్ ఖాన్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో యూనిస్‌ను వేలంలో రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. యూనిస్ రాయల్స్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. ఇక దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఆండ్రే నెల్ దూకుడైన బౌలింగ్, తీవ్రమైన స్లెడ్జింగ్‌కు ప్రసిద్ధిచెందాడు. ఈ స్టార్ ప్లేయర్‌ను ఐపీఎల్ తొలి సీజన్‌లో ముంబై ఇండియన్స్ సొంతం చేసుకుంది. అయితే యూనిస్ లాగానే నెల్ కూడా ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో 3 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి కేవలం ఒకే వికెట్ పడగొట్టాడు.

# భారత్‌కు మరో కాంస్యం

## ఖాతాలో 15కి చేరిన పతకాలు
## బ్యాడ్మింటన్‌లో కాంస్యం సాధించిన నిత్య



**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల జోరు కొనసాగుతోంది. మంగళవారం భారత్ ఖాతాలో మరో కాంస్య పతకం జమ అయింది. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ఇండోనేషియా మాజీ ప్రపంచ ఛాంపియన్ రినా లార్లీనాను 2-0తో ఓడించి భారత్ క్రీడాకారిణి సుమతి శివన్ నిత్యాస్రే తన తొలి పారాలింపిక్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2022లో టోక్యోలో జరిగిన మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌లో స్వర్ణపతకం సాధించిన టాప్ సీడ్ లార్లీనాను ఈ పారాలింపిక్స్‌లో 21-14, 21-6 తేడాతో కేవలం 23 నిముషాల్లోనే 19 ఏళ్ల నిత్యా శ్రీ కాంత్య పతక పోరులో ఓడించింది.
అంతకు ముందు రోజు మిక్స్‌డ్ డబుల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఇండోనేషియాతో ఓడిపోయిన నిత్యాశ్రీ తొలి గేమ్‌లో రీనాకు పెద్దగా అవకాశాలు ఇవ్వ లేదు. కాగా పారాలింపిక్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ఇది 5వ పతకం కాగా, ఇప్పటి వరకూ వచ్చిన మొత్తం పతకాల సంఖ్య 15కు చేరింది. వీటిలో 3 స్వర్ణాలు, 5 రజతాలు, 7 కాంస్య పతకాలతో మొత్తం పతకాల పట్టికలో భారత్ ప్రస్తుతం 15వ స్థానంలో ఉంది. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో భారత్‌కు ఖాతా తెరిచింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతోను, అనంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కంచు మోగించింది. దీంతో పాటు, 200 మీటర్ల టీ 35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజతం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతం సాధించారు. ఇక సోమవారం ఒక్క రోజునే భారత్ ఖాతాలో 7 పతకాలు చేరాయి. పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో ఎఫ్‌ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు. దీంతో ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ ఈ పతకం సాధించాడు. ఇక తులసీమతి మురుగేశన్ మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో రజతంతో సత్తా చాటింది. గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో తులసి 17-21, 10-21 తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సియా చేతిలో ఓడి సిల్వర్‌ను దక్కించుకుంది. మరోవైపు ఇదే ఈవెంట్ ఫైనల్ కంటే ముందు మనీశా రామ్‌దాస్ కాంస్యం ముద్దాడింది. ఇదే సమయంలో ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ ఓపెన్‌లో పారా ఆర్చర్ జోడీ శీతల్‌దేవి, రాకేశ్‌కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. తాజాగా నేడు నిత్యాశ్రీ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది.




# క్వీన్ స్వీప్‌తో బంగ్లా టెస్ట్ సిరీస్ కైవసం
## సొంత గడ్డపై పాక్ ఘోర పరాభవం

**ఢిల్లీ:** సొంత గడ్డపై పాకిస్థాన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెంటు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 0-2 తేడాతో కోల్పోయింది. మంగళవారం రావల్పిండిలో ముగిసిన రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ చేతిలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 274 పరుగులకు ఆలౌటైంది. సైమ్ అయూబ్ 58 పరుగులు, షాన్ మసూద్ 57 పరుగులు, అఘా సల్మాన్ 54 పరుగులు చేసి అర్ధ సెంచరీలతో రాణించారు. బంగ్లా బౌలర్లలో మెహిది హసన్ మిరజ్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 26 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, లిటన్ దాస్ వీరోచితంగా పోరాడి సెంచరీ చేశాడు. ఇదే సమయంలో దాస్‌కు మెహిది హసన్ మిరజ్ 78 పరుగులతో సహకారాన్ని అందించాడు. ఫలితంగా బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 262 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో ఖుర్రమ్ షెహజాద్ 6 వికెట్లు పడగొట్టాడు. తదనంతరం బంగ్లా పేసర్లు హసన్ మహమూద్ (5/43), నహిద్ రాణా (4/44), తస్కిన్ అహ్మద్ (1/40) ధాటికి పాకిస్థాన్ సెండ్ ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 20 పరుగులు, షాన్ మసూద్ 20 పరుగులు, బాబర్ అజామ్ 11 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 43 పరుగులు, అఘా సల్మాన్ 47 పరుగులుతో రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. పాక్ నిర్దేశించిన 185 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో జకీర్ హసన్ 40 పరగులు, షద్మన్ ఇస్లాం 24 పరుగులు, షాంటో 38 పరుగులు, మొమినుల్ హక్ 34 పరుగులు చేసి ఔట్ కాగా, ముష్ఫికర్ రహీం 22 పరుగులు, షకీబ్ అల్ హసన్ 21 పరుగులతో అజేయంగా నిలిచారు. పాక్ బౌలర్లలో మీర్ హమ్జా, ఖుర్రమ్ షెహజాద్, అబ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు.



# భారత్ టెన్నిస్ టీమ్‌కు ఎదురు దెబ్బ
## డేవిస్ కప్ టోర్నీకి నంబర్ వన్ దూరం

**ఢిల్లీ:** స్వీడన్‌లో ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే డేవిస్ కప్ టీమ్‌కు భారత్ నెంబర్ వన్ దూరమయ్యాడు. డేవిస్ కప్ టెన్నిస్ మ్యాచ్‌లో భారత్ టీమ్‌లో కీలక పాత్ర కలిగిన సుమిత్ నగాల్ ఈ టోర్నీకి గైర్హాజరు కానున్నాడు. వెన్నుముక గాయంతో సతమతమవుతున్న అతను ఈ ఏడాది వరుసగా రెండోసారి డేవిస్ కప్ టోర్నీకి దూరంగా ఉండాలని తాజాగా నిర్ణయం తీసుకున్నాడు. పాకిస్థాన్‌లో ఫిబ్రవరిలో జరిగిన ఈవెంట్ లోనూ అతను బరిలోకి దిగలేదు. దీంతో రిజర్వ్‌ప్లేయర్‌గా ఉన్న ఆర్యన్‌షాను ప్రధానజట్టు లోకి తీసుకున్నారు. అదే విధ:గా మానస్ దామ్మేను స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపిక చేశారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తేదీ ఖరారు

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనుకు సంబంధించి ఫైనల్ మ్యాచ్ (టైటిల్) తేదీ, వేదిక ఖరారయ్యాయి. ఈ మేరకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వీటి వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫైనల్ మ్యాచ్ 2025 జూన్ 11-15 మధ్యలో జరుగుతుందని ప్రకటించింది. ఫైనల్ మ్యాచ్ లండన్‌లోని లార్డ్స్ వేదికగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇక ఈ మ్యాచ్‌కు డిజర్వ్ డేను జూన్ 16వ తేదీగా నిర్ణయించింది. లార్డ్స్‌లో మొట్టమొదటిసారిగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగనుంది. తొలి ఎడిషన్ అయిన 2021లో సౌథాంప్టన్, రెండో ఎడిషన్ 2023లో ఓవర్ మైదానంలోనూ ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు తెలియచేసింది. ఇప్పటి వరకూ జరిగిన రెండు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఎడిషన్లలో టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోగా, తొలి ఎడిషన్‌లో న్యూజిలాండ్ చేతిలోను, రెండో ఎడిషన్‌లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ప్రస్తుతం భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది.

# వాణిజ్యం

# జిడిపి వృద్ధిరేటు 7శాతం పెంపు
## వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** ప్రపంచ బ్యాంకు భారత వృద్ధి రేటు అంచనాలను సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధి 7శాతంగా నమోదు కావచ్చని మంగళవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతంలో దీనిని 6.6శాతంగా అంచనా వేయగా, ఇటీవల ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆర్థిక రంగం పుంజుకోవం, తగ్గుతున్న ద్రవ్యోల్బణం, పట్టన నిరుద్యోగం క్రమంగా మెరుగుపడడం, వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో సానుకూలంగా ఉండడంతో ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధి పట్ల తన అంచనాలను సవరించింది. మెరుగైన శ్రామిక మార్కెట్, పటిష్టమైన సేవా వాణిజ్యం నేపథ్యంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోయిందని ఎఫ్‌వై23, 24లో 8.2శాతంగా వృద్ధి చెందిందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. పబ్లిక్ రంగ విభాగాల్లో పెట్టుబడులు పెరగడం, గృహ రియల్ ఎస్టేట్ పెట్టుబడుల వల్ల వృద్ధి పెరిగింది. సేవల పరంగా 9.9శాతం వృద్ధి చెందిన ఉత్పాదక రంగం జిడిపికి మద్దతునిచ్చింది. మరో సానుకూల అంశం ఏమిటంటే ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల్లో చేరడం, ఎఫ్‌వై25 ప్రారంభంలో మహిళా పట్టణ నిరుద్యోగం 8.5శాతానికి పడిపోయింది. మరోవైపు మొత్తం పట్టణ యువత నిరుద్యోగం 17శాతంగా ఉంది. రుణ జిడిపి నిష్పత్తి ఎఫ్‌వై24లో 83.9శాతం నుంచి ఎఫ్‌వై27 నాటికి 82 శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు అంచనావేసింది. ముఖ్యంగా కరెంట్ ఖాతా లోటు జిడిపిలో దాదాపు 1.6శాతంగా ఉంటుందని అంచనా. కరోనా మహమ్మారికి ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే ప్రపంచ వృద్ధి తగ్గినప్పటికీ, బహుళ భౌగోళిక-రాజకీయ సవాళ్ల మధ్య భారత్ బలంగా నిలబడింది. ఇటీవల ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు అంచనాల కంటే తక్కువగా 6.7 శాతం నమోదవ్వగా, పూర్తి యేడాది కాలానికి భారత వృద్ధిరేటు అంచనాలను జెపి మోర్గాన్, గోల్డ్‌మన్ శాక్స్ వంటి సంస్థలు 6.5శాతంగా ఉండొచ్చని పేర్కొనగా, ప్రపంచబ్యాంకు మాత్రమే 7శాతం నమోదు కావొచ్చని అంచనా వేయడం విశేషం.




# జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఐపిఓకు బ్రేక్




**ముంబై, సెప్టెంబర్ 3:** మార్కెట్లోకి ప్రస్తుతం చిన్న చిన్న పిల్ల ఐపిఒలతో పాటు పెద్ద సంస్థల ఐపిఒలు సైతం వస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ తీసుకొస్తున్న రూ.4వేల కోట్ల మెగా ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ బ్రేకులు వేయడం బెట్టింగ్ వేయాలనుకుంటున్న ఇన్వెస్టర్లను నిరాశకు గురిచేసింది. తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ దాని రాబోయే సిమెంట్ కంపెనీని ఐపిఒగా ఫ్లోట్ చేయాలని నిర్ణయించిన సంగతి విదితమే. అయితే తాజాగా సెబి దీనిని హోల్డ్ కేటగిరీలో చేర్చడం కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బను కలిగించింది. ఈ మెగా ఐపిఒలో కంపెనీ రూ.2వేల కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో అమ్మకానికి ఉంచగా మిగిలిన రూ.2వేల కోట్లు కొత్త ఈక్విటీ షేర్ల జాబితా ఉంది. ఏ పరిశీలనల జారీకి సంబంధించిన పత్రం నిలిపివేయబడిందనే విషయాన్ని సెబి పేర్కొంది. సందర్భానుసారంగా 30 రోజులు, 45 రోజులు, 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు పరిశీలనల జారీని నిలిపివేయడానికి సెబి బాధ్యత వహిస్తుంది. కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో వాటాలు విక్రయిస్తున్న వారిని పరిశీలిస్తే, ఎపిఎసియా ఆపర్చునిటీస్ హోల్డింగ్స్ రూ.937.5 కోట్లు, సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్ రూ.937.5 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.125 కోట్లు విలువైన పెట్టుబడులను ఆఫ్ లోడ్ చేస్తున్నాయి. అలాగే సెబి ఆఫర్‌ను క్లియర్‌చేసిన తర్వాత ప్రైస్ బ్యాండ్, ఐపిఒ కొత్త తేదీలు, యాంకర్ ఇన్వెస్ట్‌మెంట్ తేదీ వంటి వివరాలను కంపెనీ ప్రకటించనుంది. కంపెనీ తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని రాజస్థాన్‌లోని నాగౌర్‌లో రూ.800 కోట్లతో కొత్త ఇంటిగ్రేటెడ్ సిమెంట్ యూనిట్‌ని స్థాపించడానికి కొంత భాగం ఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని చూస్తోంది. ఇదే క్రమంలో రూ.720కోట్లను రుణ చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వాడనున్నారు. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలో తన షేర్లను జాబితా చేయనుంది.


# విప్రోకు ఇన్ఫోసిస్ షాక్..

**ముంబై, సెప్టెంబర్ 3:** ఉద్యోగార్థులతో ఐటి కంపెనీలు ఆడుకుంటున్నట్లు ఇటీవల పెద్దమొత్తంలో విమర్శలు వచ్చాయి. యేళ్ల కిందట ఆఫర్ లెటర్లు ఇచ్చి ఫ్రెషర్లను ఇప్పటికీ ఆన్‌బోర్డ్ చేయకుండా దాటవేస్తూ వస్తున్నాయి. విప్రో తన మాటమీద నిల బడకుండా వారికి గట్టి షాక్ ఇచ్చింది. దీంతో పెద్దఎత్తున ఆశావహులు నిరుత్సాహ పుతూ ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రెండో అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ ఫ్రెసర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఎట్టకేటకు వెయ్యి మంది ఇంజి నీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆఫర్ లెటర్‌లను రిలీజ్ చేసింది. ఈ మేరకు నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనేట్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఫ్రెషర్‌లకు ఇచ్చిన మాటను కంపెనీ గౌరవిస్తుందని సంస్థ సిఇఒ సామిల్ పరేఖ్ వారం క్రితం హామీ ఇవ్వగా, ఇప్పుడు అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2022లో రోల్ ఆఫర్ చేయబడిన సిస్టమ్ ఇంజినీర్‌ల కోసం ఐటిమేజర్ ఈ అప్‌డేట్ ఇచ్చింది. వీరు 2024లో రెండు ప్రీ-ట్రైనింగ్ సెషన్‌లను తీసుకోవాలని కోరింది. ఎట్టకేలకు అక్టోబర్ 7న జాయినింగ్ డేట్ అంటూ ఇ-మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్‌లను జారీచేసింది. మైసూర్ క్యాంపస్‌లో రిపోర్టు చేయాలని పేర్కొంది. ప్రొబేషన్ పీరియడ్ పూర్తి కాకముందే కంపెనీని వీడాల్సి వస్తే నష్ట పరిహారం కింద లక్షల చెల్లించాలని స్పష్టం చేసింది. 2వేల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లను సిస్టమ్ ఇంజినీర్లు (ఎస్ఇ), డిజిటల్ ఎస్ఇ పాత్రల ఆన్‌బోర్డింగ్‌ను ఇన్ఫోసిస్ ఆలస్యం చేస్తుండడంపై ఎన్‌ఐటిఇఎస్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ఐటి, ఐటిఇఎస్ యూనియన్ ఇటీవల కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది. కాగా వీరిప్పుడు 3.2 నుంచి 3.7 లక్షల వార్షిక ప్యాకేజ్ అందుకోనున్నారు.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ప్రపంచ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఇటీవల కాలంలో వరుస లాభాలతో దూసుకెళ్లిన సూచీలు ఇప్పటికే జీవనకాల గరిష్టాలకు చేరుకున్న సంగతి విదితమే. ఫెడ్ వడ్డీరేట్ల నిర్ణయంపై ప్రభావం చూపే అమెరికా తయారీ, జాబ్ డేటా త్వరలో వెలువడనున్నాయి. ఈ గణాంకాల ఆధారంగానే ఫెడ్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. సెన్సెక్స్ 82,400.76 -82,675.06 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 4.40 పాయింట్లు నష్టపోయి 82,555.44 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.15 పాయింట్లు పెరిగి 25,279.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.21 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్స్ 2530 డాలర్ల వద్ద ట్రేడయింది.



# ఐపిఓకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** బజాజ్ గ్రూప్ నుంచి మరో ఐపిఒ వస్తోంది. ఆ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 11న ముగియనుంది. మొత్తం రూ.6.560 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.66.70గా కంపెనీ నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు సెప్టెంబర్ 6న బిడ్డింగ్ విండో ఓపెన్ కానుంది. ఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్లు విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయనుంది. మరో రూ.3వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయిస్తోంది. ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్ల కనీసం 214 ఈక్విటీ షేర్లతో కూడిన లాట్‌కు బిడ్ వేయాల్సి ఉంటుంది. ఆపై ఎన్ని లాట్లయిన కొనుగోలు చేయొచ్చు. నేషనల్ హౌసింగ్ బ్యాంకు వద్ద 2015 సెప్టెంబర్ నుంచి నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్‌ఫైనాన్స్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రిజిస్టరై ఉంది. కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. ఈ కంపెనీని ఆర్‌బిఐ గతంలో అప్పర్ లేయర్ ఎన్‌బిఎఫ్‌సిగా గుర్తించింది. అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 సెప్టెంబర్ నాటికి స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అవ్వాలన్న ఆర్‌బిఐ నిబంధనలు అనుసరించి ఈ ఐపిఒ వస్తోంది. కంపెనీ ఆర్థిక విషయానికి వస్తే 2023-24 పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1258 కోట్లతో పోలిస్తే 38శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్‌ఫైనాన్స్ హౌసింగ్‌కంపెనీ స్టాక్ మార్కెట్లో ఇటీవల కాలంలో లిస్టయ్యాయి. బజాజ్ హౌసింగ్ మూడోది కానుంది.




# పెరుగుతున్న కుటుంబాల ఆర్థిక పొదుపు: ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ఆదాయంతో కుటుంబాలు తమ ఆర్థిక ఆస్తులను పెంచుకోవాలని భావిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దెబబ్రత పాత్ర మంగళవారం తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఫైనాన్స్‌సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, దేశంలో నికర కుటుంబ పొదుపులు ఊపందుకున్నాయి. ఈ ధోరణి రెండేళ్లలో రికార్డుస్థాయిలో కనిష్ట స్థాయి నుంచి పునరుద్ధరణకు దారితీస్తోంది. 2011నుంచి 2017మధ్యకాలంలో కుటుంబ పొదుపులు సగటున 10.6శాతం నుంచి 2017-23లో మహమ్మారి సంవత్సరాలను మినహాయించి 11.5శాతానికి పెరిగాయని చెప్పారు. దేశీయ పొదుపులు ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి అవసరాలకు నిధులు సమకూరుస్తాయి. బాహ్య ఫైనాన్సింగ్ ద్వారా ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తాయని డిప్యూటీ గవర్నర్ పేర్కొ న్నారు. ఆర్థిక వ్యవస్థఉత్పాదక సామర్థ్యం పెరగడం, విదేశీ మూలధనాన్ని గ్రహించే సామర్థ్యం పెరగడం వల్ల, బాహ్య ఫైనాన్సింగ్ గణనీయమైన మార్పులకు లోనవుతుందన్నారు. కుటుంబాలు ముందుజాగ్రత్త చర్యగా తమ ఆర్థిక ఆస్తులను ఎక్కువగా హౌసింగ్ వంటి భౌతిక ఆస్తులకు మళ్లిస్తున్నారు. భౌతిక పొదుపులు 2010-11లో జిడిపిలో 16 శాతం గరిష్ట స్థాయికి చేరుకుందని పాత్రా పేర్కొన్నారు. అదే కరోనా మహమ్మారిఅనంతర సంవత్సరాల్లో భౌతిక పొదుపులు జిడిపిలో 12శాతానికిపైగా పెరిగాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.